ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, ఆగస్టు 18, 2025 | సంపుటి - 21 | సంచిక 334 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ఆహ్వానం



హైదరాబాద్, నినాదం:

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి కాశీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం కలిసి ఆగస్ట్ 21 న ఓయూ లో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానం పలికారు.



# ఖాకీ ఖద్దరు దోస్తానా..?

## సీబీఐ ఐనా తేల్చేనా..?

**• నడి రోడ్డుపై నాడు దారుణకాండ..! • లాయర్ దంపతుల హత్యలో దోషులెవరు...?**

- పోలీసు బాసులు కూడా అంటకాగారా..?
- మహేష్ బాబు దూకుడు నిజమేనా..?
- డెత్ స్టేట్మెంట్ జాడ ఏది..?
- గట్టు జంట హత్యల కేసులో కీలకమేమిటి..?
- సిబిఐ ఎంట్రీతో ప్రజల్లో చర్చలు.



*తెలంగాణ ప్రజలంతా ఉలిక్కిపడి కలత చెందిన సందర్భమది... రాష్ట్రంలోని న్యాయవాదులంతా నివ్వెర పోయిన దుర్ఘటన అది. రాజకీయ వర్గాలు, పోలీసు అధికారులు, దొంగ వ్యాపారులు,రౌడీలు కలిసి చేసి నట్టుగా ఆరోపణలు ఎదుర్కొన్న తీవ్ర నేర సంఘటన అది. తెలంగాణ అంతటా అందరి కళ్ళల్లో భయం కలిగించిన హత్యలవి. వందలాది మంది చూస్తుండగా నడిరోడ్డుపై న్యాయవాద భార్యాభర్తలను అత్యంత పాశవికంగా నరికి చంపిన దుర్మార్గమది. అదే గట్టు వామనరావు నాగమణి దంపతుల హత్య కేసు. మంథని హెడ్ క్వాటర్స్ లో జరిగిన ఈ దుశ్చర్య ఇప్పటికీ సంచలనాలు కలిగిస్తూనే ఉంది. గత ప్రభుత్వ పెద్దలు.., పోలీసు శాఖాధికారుల 'సమిష్టి ప్లాన్' లో భాగంగా ఈ హత్యలు జరిగినట్లు ఇప్పటికీ ఆరోపణలున్న నేపథ్యంలో..., గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు చేసుకున్న విజ్ఞప్తి మేరకు సుప్రీంకోర్టు ఈ కేసును సిబిఐకి అప్పగించింది. దీంతో మళ్లీ ఈ సంఘటనపై ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి.*

(నినాదం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)

నాలుగున్నరేళ్ల క్రితం మంథని నియోజకవర్గంలో జరిగిన గట్టు వామనరావు,నాగమణి అనే న్యాయవాద దంపతుల హత్యల పై తెలంగాణ అంతటా మళ్లీ చర్చ మొదలయింది. కమాన్ పూర్ మండలం, పెద్దపల్లి - మంథని రహదారిపై పట్టపగలే వందలాది మంది జనం.., ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులు.., రోడ్లపై అటు ఇటు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు .. ఇలా అందరూ చూస్తుండగా కారును అడ్డగించి కత్తులతో పొడిచి, ఇష్టమచ్చినట్టు నరికి వామనరావును ఆయన భార్య నాగమణిని దుండగులు చంపేశారు. కత్తులతో దాడి చేస్తున్నప్పుడు అంత మంది జనం హంతకులను అడ్డుకోలేక పోయారు. అయితే ఒకరిద్దరూ తీసిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. ఓ దశలో లాయర్లు చనిపోయారని భావించి నిందితులు వెళ్లిపోగా, కొన ఊపిరితో ఉన్న వామన రావుతో ఒకరిద్దరు ప్రజలు మాట్లాడిస్తూ వీడియో తీశారు. ఆయన తనపై దాడి చేసింది ఎవరో చెప్పేశారు. కారకులు కూడా



మృతుడు వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు

ఎవరో చెప్పేశారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం, పోలీసులు ఎందుకో మరి ఏమీ చేయలేకపోయారు. వామనరావు వెంట ఉన్న పాపానికి నాగమణిని కూడా అత్యంత దుర్మార్గంగా చంపేశారు. ఈ దృశ్యాలు అందర్నీ భయభ్రాంతులకు గురిచేశాయి.ఈ దుశ్చర్యతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిపాలనలో కీలక పాత్ర పోషించిన పలువురి తో పాటు కమిషనరేట్ స్థాయిలోని పోలీసు అధికారులకు కూడా ఈ రక్తం మరకల ఆరోపణలు అంటుకున్నాయి.

### నడిరోడ్డుపై నరికివేత..

తమకు ప్రాణహాని ఉందంటూ వామనరావు దంపతులు పోలీస్ స్టేషన్ లో అటు కోర్టులో కూడా ఫిర్యాదు చేసి ఉంచారు. అయినప్పటికీ కూడా దుండగులు పథకం ప్రకారం వారు ప్రయాణిస్తున్న కారును అడ్డగించి మరి నరికి చంపేశారు. 2021 వ సంవత్సరం ఫిబ్రవరి 17న ఈ సంఘటన జరిగింది.రాష్ట్రమంతటా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటనతో న్యాయవాదులంతా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. హైకోర్టులో విధులు బహిష్కరించారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామంటూ ప్రభుత్వం చెప్పినప్పటికీ, ప్రభుత్వ పెద్దలు సైతం ఇందులో ఉన్నారన్న ఆరోపణలు రావడంతో ప్రజలకు కూడా అనుమానాలు మొదలయ్యాయి. ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేసు పై చేతులెత్తేసినట్టే కనిపించింది. హైకోర్టులో దాదాపు వెయ్యి మంది నుండి సాక్ష్యం సేకరించిన తర్వాత కొంత మందిని అరెస్ట్ చేశారు. అయితే అసలు సూత్రధారులు మాత్రం వేరే వాళ్ళు ఉన్నారంటూ వామన్ రావు తండ్రి కిషన్ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. పలు విచారణల తర్వాత హత్య కేసు తీవ్రతను గుర్తించిన సుప్రీంకోర్టు సిబిఐ కి అప్పగించింది.

### విచారణలో ఏం జరిగింది?

పట్టపగలు ఇంత పెద్ద దారుణ హత్యలు జరిగితే అసలు విచారణ ఎందుకు ఆలస్యం అయిందని ప్రజలంతా చర్చించుకుంటున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు, సంఘటనలు సైతం చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకునే ఇంత పెద్ద పోలీసు వ్యవస్థ అసలు ఎందుకు మిన్నకుండి పోయిందనేది ఎవరికి అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. చురుకైన అధికారులుగా పేరున్న ఆఫీసర్లు రామగుండం కమిషనరేట్ పరిధిలో చాలామంది ఉన్నారు. ఎందుకు వీరు కేసును సరైన విధంగా దర్యాప్తు చేయలేకపోయారనేది ఎవరికి అంత చిక్కడం లేదు. అయితే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే హత్యలను చేయించిందని రాజకీయ పార్టీలు సైతం ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలే ఈ హత్యలు చేయించారని, వామన్ రావు సమాజ హితం కోసం పెడుతున్న కేసులు వారికి కంటగింపుగా మారాయని, గోదావరి తీర ప్రాంతాలలో జరుగుతున్న చీకటి వ్యాపారాలు వామన్రావు తేటతెల్లం చేస్తున్నాడని అప్పట్లో వార్తలు వచ్చాయి.

తరువాయి 2లో..

### ఆ దూకుడు హీరో ఎవరు?

**కాగా ఈ హత్యలు జరిగినప్పటి నుండి కూడా ఆ కమిషనరేట్ పరిధిలోని ఓ సీఐ పేరు ప్రధానంగా వినిపిస్తున్నది.**

అటు చెన్నూరు నియోజకవర్గంతో పాటు రామగుండం,పెద్దపల్లి నియోజకవర్గాల్లో సైతం పనిచేసిన సదరు సిఐ ఈ హత్యల వ్యవహారంలో కీలక సూత్రధారి అంటూ అప్పుడు ఆరోపణలు వచ్చాయి. పేరుకే సిఐ కానీ కమిషనరేట్ స్థాయిలో అధికారులను సైతం ప్రభావితం చేయగలడన్న పేరు ఆయనకుంది. ఓ దశలో డీసీపీలు సైతం తమకు కావలసిన స్థానం కోసం ఈయనను ఆశ్రయించారనే ఆరోపణలు వచ్చాయి. లా అండ్ ఆర్డర్ తో పాటు అన్ని వ్యవహారాల్లో కూడా దూకుడుగా ఉండే ఆ సీఐ ప్రస్తుతం డిఎస్పీగా పదోన్నతి పొంది లూప్ లైన్లో ఉన్నట్లు సమాచారం. కాగా పాతబస్తీనే గడగడలాడించాడని పేరున్న ఒక ఆఫీసర్ అప్పుడు రామగుండం బాస్ గా ఉన్నారు. ప్రెస్ మీట్ లు పెట్టి మరి హంతకులను వదిలిపెట్టం అని భీష్మ ప్రతిజ్ఞలు చేసి ఎందుకో ఆయన కూడా సైలెంట్ గా ఉండిపోయారు. అంతకు ముందు పని చేసిన ప్రాంతాల్లో కంటే రామగుండంలో పని చేసినప్పుడు బిఆర్ఎస్ నాయకుడిగా వ్యవహరించాడని, పోలీస్ ఆఫీసర్ గా కనబడలేదని చాలా ఆరోపణలు వచ్చాయి. బిఆర్ఎస్ పెద్దలకు ఇంటి మనిషిగా గుర్తింపు పొందిన యువనేత ఈ వ్యవహారం వెనుక ఉన్నట్లుగా ఇప్పటికీ ఆరోపణలు ఉన్నాయి. అటు గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధి ఈయనకు బంధువు అని కూడా తెలుస్తుంది. అయితే కేసు సిబిఐ కి చేరడంతో ప్రస్తుతం సిఐతోపాటు అప్పుడున్న ఎస్సై,సిఐ, డిసిపిస్థాయి అధికారులు సైతం ఒకింత ఆందోళనకు గురవుతున్నట్లు ఆ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. హైదరాబాద్ స్థాయిలో అప్పటి అధికారులు అంతా కలిసి మాట్లాడుకుంటున్నట్లు కూడా ఆ వర్గాల్లో చర్చ నడుస్తున్నది.



## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు

### ప్రకటించిన దక్షిణ కొరియా.. ధన్యవాదాలు తెలిపిన జైశంకర్



న్యూఢిల్లీ, నినాదం:

పహల్గామ్ ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు.

## ఏడు రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలి

- రాహుల్‌కు సీఈసీ అల్టిమేటం..
- మా తలుపులు తెరిచే ఉంటాయి
- వివక్షకు తావులేదు..అన్నీ పార్టీలూ సమానమే : సీఈసీ
- బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం.





న్యూఢిల్లీ, నినాదం:

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం సూటిగా స్పందించింది. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని ఆయనకు అల్టిమేటం ఇచ్చింది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణల్లో నిజం లేనట్టేనని పేర్కొంది. న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు నిరాధారమని అన్నారు. 'మీ ఆరోపణలపై అఫిడవిట్ సమర్పించాలి. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి. మూడో ఆప్షన్ లేదు. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ మాకు అందకుంటే దాని అర్థం ఆ ఆరోపణల్లో నిజం లేనట్టే' అని ఆయన అన్నారు.

## బీహార్ ఎన్నికలు.. కొత్త కుట్ర

### ఎంపీ రాహుల్ గాంధీ



## బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు

### - తీన్మార్ మల్లన్న

నిజామాబాద్, (నినాదం):

బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

## ఈ నెల 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ

- గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి వారి సేవలు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**రాష్ట్రంలో లైసెన్స్ డ్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.**

హైదరాబాద్, నినాదం:

అభ్యర్థులు ఆయా జిల్లాల్లో 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్ డ్ సర్వేయర్ల నియామకం పై ఆదివారం నాడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.



## మొగలుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు

- గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన బిడ్డ సర్వాయి పాపన్న
- సర్వాయి పాపన్న సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- పాపన్నగౌడ్ కు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ఆగస్టు 17(నినాదం)

గొల్లకొండ కోటపై జెండాను ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. తన పోరాటాలతో మొగల్ చక్రవర్తుల వెన్నులో వణికి పుట్టించిన వీరుడని అభివర్ణించారు. సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి కరీంనగర్ శివారులో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తరువాయి 2లో..







## అభివృద్ధిని చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు

### ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, నినాదం:** నేషనల్ క్యాపిటల్ రీజియన్ లో దాదాపు రూ.11వేల కోట్ల విలువైన రెండు కీలకమైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. వీటిలో ఢిల్లీ సెక్షన్‌లోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్



## ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

ఓయూలో 80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు హాస్టల్స్ ను ప్రారంభించి, గిరిజన సంక్షేమం శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సీఎం చేతులమీదుగా జరుగనున్నది. ఇప్పటికే ఓయూలో ఉన్న 25 హాస్టళ్లలో 7223 మంది విద్యార్థులకు వసతి ఉండగా సీఎం చేతుల మీదుగా ప్రారంభించే హాస్టల్స్ అదనపు వసతిని సమకూర్చనున్నాయి. ఇదే కార్యక్రమంలో దాదాపు 10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులకు కూడా సీఎం ప్రారంభించనున్నారు. అదే రోజు ఓయూలో ఉన్న టాగూర్ ఆడిటోరియంలో వెయ్యి మంది ప్రొఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి " తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు ప్రభుత్వ ప్రణాళిక" అనే విషయం మీద సీఎం ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారు. ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి గారేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో "సీఎం రీసెర్చ్ ఫెలో షిప్ " తో పాటు విదేశీ పర్యటనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నామని వీసీ తెలిపారు.

## 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ

మొదటిపేజీ తరువాయి

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను గాంధీ జయంతి రోజునాటికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి మే 26 నుంచి జూలై 26 వరకు 50 పనిదినాల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని , గత నెల 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించామని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్దులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణను కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ పూర్తయిన వెంటనే వీరికి లైసెన్స్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. వీరి సేవలను పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా సర్వే మాన్యువల్ ను రూపొందించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

## మొగలుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు



మొదటిపేజీ తరువాయి

అనంతరం సర్వాయి పాపన్న సేవలను కొనియాడుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు, వెన్నుచూపని వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన మొనగాడు, బహుజనుల ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈరోజు ఆయనను స్మరించుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది. సర్వాయి పాపన్న బడుగు, బలహీన, పేదల పాలిట ఆపద్బాంధవుడు. సమసమాజ స్థాపన సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు. మొగల్ చక్రవర్తులకే ముచ్చెమటలు పట్టించి గోల్కొండ ఖిల్లాపై జెండాను ఎగరేసిన కొదమ సింహం. "అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ ఖిల్లాపై జెండా ఎగరేయడమే నా జీవిత ఆశయం" అని తల్లికి మాటిచ్చి అనుకున్నది సాధించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయి పాపన్నకు ఆనాడు సిద్ధాంతాలు తెలియవు. ప్రపంచ విప్లవాల అధ్యయనం అసలే లేదు. ఉన్నత రాజరిక వంశ పారంపర్యం లేదు. అతి సామాన్య కల్లుగీత కుటుంబం పాపన్నది. కానీ ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్ లు, భూస్వాముల దోపిడిని, దౌర్జన్యాలకు విసిగిపోయి ఎదిరించడానికి అతను చేసిన సాహసం ఎనలేనిది. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. ఛత్రపతి శివాజీ మహరాజ్, సర్దార్ సర్వాయి పాపన్న దాదాపు సమకాలీనులే. ఇద్దరూ సామాన్య కుటుంబంలో పుట్టినోళ్లే. మొఘల్ చక్రవర్తులను ఎదిరించి రాజ్యాలను స్వాధీనం చేసుకున్న వాళ్లే. కానీ ఛత్రపతి శివాజీకి దేశ చరిత్రలో దక్కిన స్థానం సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కకపోవడం బాధాకరం. అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పర్శరాములు గౌడ్, జిల్లా అధ్యక్షులు బుర్ర పర్శరాములు గౌడ్, గణగోని సత్తన్న గౌడ్, పడాల రమేశ్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్, పతంగి అనిల్ గౌడ్, మంజూ సంపత్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్, బత్తిని కన్నయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, బత్తిని రాజేశ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చాలా ప్రమాదకారి.. గద్దె దింపాలి: ఖర్గే

సాసారాం:

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారంనాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) ప్రశంసించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదని అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. 'మీ వాళ్లెవరూ జైలుకు (స్వాతంత్ర్య పోరాటంలో) వెళ్లలేదు. ఉద్యోగాలు కావాలంటూ మీవాళ్లు బ్రిటిష్ వారికి దరఖాస్తులు చేసుకున్నారు. మేము వాళ్లతోనే ఉంటామని కూడా తెగేసి చెప్పారు.

# ఖాకీ ఖద్దరు దోస్తానా..?

మొదటిపేజీ తరువాయి

ఇందుకు వామన్ రావు కోర్టులో వేసిన కేసులు చూస్తే కూడా అర్థమవుతుంది. ఇది ఆ ప్రాంత ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఇబ్బందిగా మారిందని అందు వల్లనే వామను రావును చంపేయాలనుకున్నారని, ఈ క్రమంలో అదే కారులో ఉన్న నాగమణి తమను గుర్తు పడితే ఇబ్బంది అంటూ ఆమెను కూడా చంపినట్లుగా వార్తలు వచ్చాయి. చెన్నూరు నియోజకవర్గం లోని ఓ మునిసిపాలిటీ తోపాటు మంథని లోని రామగిరి ప్రాంతానికి చెందిన ఓ ప్రాంతం లో ఈ హత్యకు స్కెచ్ వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంతోకాలంగా సెల్ ఫోన్ కాల్ డాటా ఆధారంగా కూడా కేసుల విచారణ జరుగుతున్నది. మరి ఈ కేసులో ఏ విధమైన దర్యాప్తు జరిగింది.., అసలు ఏమైంది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఏదేమైనా ఇంత పెద్ద పాశవిక నేర సంఘటనలో పోలీసులు ఎందుకు మిన్నకుండిపోయారనేదే ఇప్పుడు తేలాల్సిన అంశం.సిబిఐ అధికారులు ఈ విషయాలన్నీ తేల్చేపనిలో పడ్డారు.

### మరణ వాంగ్మూలం జాడేది..?

ఏ సంఘటనలో అయినా మరణ వాంగ్మూలం అనేది అత్యంత కీలకమని, ఆ సంఘటనకు అదే ప్రాణాధారమని చట్టం చెబుతున్నది. న్యాయవ్యవస్థ కూడా అత్యంత గట్టి సాక్ష్యంగా పరిగణనలోకి తీసుకుంటుంది. కానీ వామనరావును కత్తులతో పొడిచి చంపినప్పుడు ప్రాణం పోయేముందు ఆయన నడిరోడ్డుపై కూడా హంతకుల పేర్లు చెప్పాడని, ఆసుపత్రిలో సైతం ఆ ప్రాంత నాయకుల పేర్లు కీలకంగా ప్రస్తావించాడని వార్తలు వచ్చాయి. అయితే పోలీసులు మాత్రం చార్జిషీట్లలో అసలైన పేర్లను వదిలేసారని తర్వాత కిషన్ రావు ఆరోపించారు. హైకోర్టు సైతం పోలీసులు పేర్కొన్న చార్జిషీట్లలో కిషన్ రావు ఆరోపిస్తున్న పేర్లు లేవు కాబట్టి తామేమీ చేయలేమని చెప్పడంతో కిషన్ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడైనా అసలైన నిజాలు బయటికి వస్తాయా.. సూత్రధారులు ఎవరో తెలిసిపోతుందా.. కిషన్ రావు చెప్పినట్టు పుట్టలోనే పాముందా తేలాల్సిన అవసరం ఉంది.



నిజాలను తేల్చాల్సిన అవసరం కూడా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. అయితే సుప్రీంకోర్టు ఖాకీ, ఖద్దరు దోస్తానాను బయటపెట్టి నిజాల నిగ్గు తేలుస్తుందా.. లేక ఇది ఓ రాజకీయ క్రీనీడగా చీకట్లో కలిసి పోతుందా వేచి చూడాలి.

## బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు:

బీఆర్ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు. తమకు 42 శాతం కాదు 60 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ఏడు రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలి

మొదటిపేజీ తరువాయి

డబుల్ ఓటింగ్, ఓట్ చోరీ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్భీతిగా, ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. డబుల్ ఓటింగ్‌పై కొందరి ఆరోపణలను ప్రస్తావిస్తూ, సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు సరికాదని, ఇలాంటి ఆరోపణలకు దేశంలోని ఓటర్లు కానీ, ఎన్నికల కమిషన్ కానీ భయపడే ప్రసక్తే లేదన్నారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఆదివారం నాడు ప్రారంభించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈసీపై విమర్శలు గుప్పించారు. తనను మాత్రమే ఈసీ అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేస్తోందని, బీజేపీ నేతలు కొద్దిరోజుల క్రితం ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు వాళ్లను అఫిడవిట్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

### మరో 15 రోజులే ఉన్నాయి.. మా తలుపులు తెరిచే ఉంటాయి: సీఈసీ

బిహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు సబంధించిన వివిధ అంశాలపై




ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణమని సీఈసీ చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను ఎన్నికల కమిషన్ షేర్ చేయకపోవడంపై రాహుల్ గాంధీ సారథ్యంలోని పలు విపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవకతవకలు చోటుచేసుకోవడమే దానికి కారణమని తప్పుపట్టాయి. దీనిపై సీఈసీ మాట్లాడుతూ, మెషీన్-రిడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందని, ఇందువల్ల ఓటర్ల ప్రైవసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వార్డ్ చేస్తుండటం చూస్తున్నామని, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని సీఈసీ ప్రశ్నించారు.

### బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై..

పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఈసీ తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని అని ఒక ప్రశ్నకు సమాధానంగా జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

వివక్షకు తావులేదు..అన్నీ పార్టీలూ సమానమే: ఈసీ ఎన్నికల కమిషన్ ఎలాంటి వివక్షకు తావీయదని, తమకు అన్ని పార్టీలు సమానమేనని ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్ తటస్థంగా ఉంటూ రాజ్యాంగ బాధ్యతలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ విపక్షాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఎన్నికల కమిషన్ ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఈసీతో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతే ఏ పార్టీ అయినా పుడుతుందని, అలాంటప్పుడు రాజకీయ పార్టీలపై ఎన్నికల కమిషనర్ ఎలా వివక్ష చూపిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు ఏ పార్టీ పట్ల విముఖత ఉండదని, అన్ని పార్టీలు సమానమేనని చెప్పారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాజ్యాంగ బాధ్యతల నుంచి ఎన్నికల కమిషన్ వెనక్కు మళ్లే ప్రసక్తే లేదన్నారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు రిజిస్టర్ చేసుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందని సీఈసీ అన్నారు. తమకు అన్ని పార్టీలు సమానమేనని, పార్టీల సిద్ధాంతాలు, అఫిలియేషన్‌తో తమకెలాంటి సంబంధం ఉండదని, చట్టప్రకారం అందర్నీ సమనంగా చూస్తామని వివరించారు.

### తప్పుడు ఆరోపణలకు భయపడం

బిహార్ ఎస్ఐఆర్‌పై జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, డబుల్ ఓటింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు చేసేటప్పుడు ప్రూఫ్ ఉండాలని, ప్రూఫ్‌లు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. 'కొందరు డబుల్ ఓటింగ్ అంటూ ఆరోపణలు చేస్తున్నారు. ప్రూఫ్ అడిగితే జవాబు ఇవ్వడం లేదు. ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఎన్నికల కమిషన్ కానీ, ఓటర్లు కానీ భయపడరు. దేశ ఓటర్లను లక్ష్యంగా పెట్టుకుని ఎన్నికల కమిషన్ భుజంపై తుపాకి పెట్టే రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. పేదలు, ధనికులు, వృద్ధులు, యువకులు, మహిళలు, మతం, సామాజిక-ఆర్థిక హోదా అనే వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ అండగా నిలుస్తోంది. ఇకముందు కూడా నిలుస్తుంది. ఎన్నికల కమిషన్ నిర్భీతిగా వ్యవహరిస్తుంది' అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో భారత పౌరులు మాత్రమే ఓటు వేసేందుకు అర్హులని సీఈసీ చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో విదేశీ జాతీయులు ఎవరైనా దరఖాస్తులు సమర్పిస్తే వాళ్లు తమ జాతీయతను తగిన డాక్యుమెంట్లతో సహా రుజువు చేసుకోవాలని, వెరిఫికేషన్ తరువాత నాన్ సిటిజన్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్‌ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు.

## అభివృద్ధిని చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు

రోడ్-2 ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ, హర్యానా ముఖ్యమంత్రులు రేఖ గుప్తా, నయాబ్ సింగ్ సైనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ముండ్కాలో రోడ్ షో నిర్వహించారు. ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కనెక్టివిటీ లభించనున్నది. కొత్త ఎక్స్‌ప్రెస్‌వే నుంచి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందనున్నది. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ఎన్‌సీఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ చుట్టూ బీజేపీ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఇది మనకే ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయని చూపిస్తుందని.. కొందరు దీన్ని తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వారంతా ప్రజలకు దూరంగా ఉన్నారన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని.. ఈ కార్యక్రమం జరుగుతున్న ప్రదేశం రోహిణి అని, జన్మాష్టమి ఆనందం అని, యాదృచ్ఛికంగా ద్వారకాధీశ భూమి నుంచి వచ్చానని మోదీ పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. నేడు దేశ రాజధాని ఢిల్లీ దేశంలో జరుగుతున్న అభివృద్ధి విప్లవాన్ని చూస్తోంది. కొద్దిసేపటి క్రితం ఢిల్లీ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో అనుసంధానంతో ఢిల్లీ, గురుగ్రామ్, ఎన్‌సీఆర్ ప్రజల సౌకర్యాన్ని పెంచుతుందని.. ప్రతి ఒక్కరి సమయం ఆదా అవుతుందన్నారు. మన వ్యాపారులు, వ్యాపారవేత్తలు, రైతులు ప్రత్యేక ప్రయోజనాలను పొందబోతుందన్నారు. ప్రపంచం భారతదేశాన్ని చూసినప్పుడు.. మూల్యాంకనం చేసిన సమయంలో మొదటి దృష్టి మన రాజధాని ఢిల్లీపై పడుతుందన్నారు. మనం ఢిల్లీని అభివృద్ధి నమూనాగా మార్చాలని పిలుపునిచ్చారు. ఢిల్లీని గొప్ప నగరంగా మార్చడానికి మనం చేపట్టిన పని నిరంతరం కొనసాగుతోందన్నారు. నేటికీ మనమందరం దీనికి సాక్షులమని.. అది ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ అయినా ఈ రెండు రోడ్లు అద్భుతంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే తర్వాత.. ఇప్పుడు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ఢిల్లీకి చాలా సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌కు మరో ప్రత్యేకత ఉందని.. ఇది ఢిల్లీని చెత్త నుంచి విముక్తి చేయడంలో సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌ను తయారు చేయడంలో లక్షల టన్నుల చెత్తను ఉపయోగించారని.. వ్యర్థ పదార్థాలను రోడ్డు తయారీలో ఉపయోగించారన్నారు. రేఖ గుప్తా నాయకత్వంలోని ఢిల్లీ బీజేపీ ప్రభుత్వం యమునను శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండడంపై సంతోషంగా ఉన్నానని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమయంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారని.. ఢిల్లీలో చాలా తక్కువ సమయంలో 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయన్నారు. భవిష్యత్తులో ఈ ఎలక్ట్రిక్ బస్సులు సుమారు 2వేల సంఖ్యను దాటుతాయని.. గ్రీన్ ఢిల్లీ – క్లీన్ ఢిల్లీ మంత్రాన్ని మరింత బలపరుస్తుందన్నారు. దేశంలోనే మొదటి ఎనిమిది లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే అయిన ఈ ప్రాజెక్టు ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. 10.1 కిలోమీటర్ల మార్గాన్ని రూ.5,360 కోట్లతో నిర్మించారు. ఈ మార్గం యశోభూమి, ఢిల్లీ మెట్రో బ్లూ, ఆరెంజ్ లైన్లకు, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్‌కు అనుసంధాస్తింది. గతేడాది మార్చిలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని 19 కిలోమీటర్ల హర్యానా విభాగాన్ని ప్రధాని ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ విభాగం సైతం అందుబాటులోకి వచ్చింది. దాంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు కేవలం 20 నిమిషాల్లో చేసే అవకాశం ఉంటుంది. ఇక రూ.5,580 కోట్ల వ్యయంతో నిర్మించిన UER-II ప్రాజెక్టు ఢిల్లీకి మూడో రింగ్ రోడ్‌గా పని చేయనున్నది. ఢిల్లీ, సోనిపట్, బహదూర్‌గఢ్ వంటి నగరాలను కలుపుతోంది. అలీపూర్ నుంచి డిచాన్ కలాన్ వరకు నిర్మించారు. నిర్మాణానికి ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన రెండు మిలియన్ టన్నుల వ్యర్థాలను ఉపయోగించడం విశేషం.


## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు

న్యూఢిల్లీ, నినాదం:

పహల్గామ్ ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు. ఏదైనా ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. భారత ప్రభుత్వం, భారత ప్రజలతో ఉంటామన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22 పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులు 26 మంది దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే. మే 7న భారత్ సిందూర్‌ను ఆపరేషన్ చేపట్టగా.. వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని.. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారతదేశం ఖచ్చితమైన దాడులు చేసింది. పాకిస్తాన్ దుస్సహసానికి భారతదేశం దీటుగా స్పందించింది. దాడులను తిప్పికొడుతూ వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. అంతకు ముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చో హ్యూన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సియోల్‌ను సందర్శించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో చాలా మంచి సమావేశాలు జరిగాయని ఆయన గుర్తు చేసుకున్నారు. జైశంకర్ మాట్లాడుతూ 'ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే మా పార్లమెంటరీ ప్రతినిధి బృందం సియోల్‌కు వెళ్ళినప్పుడు, వారు చాలా మంచి సమావేశాలు జరిగాయని నేను భావిస్తున్నాను. మీరే వారిని కలవడానికి ప్రయత్నించారు. దీన్ని తాము అభినందిస్తున్నాం' అని తెలిపారు. శనివారం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో జరిగిన సమావేశం బాగుందని చో హ్యూన్ అన్నారు. 2015 నుంచి 2017 వరకు ఢిల్లీలో రాయబారిగా తన పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో గణనీయమైన మార్పులు జరిగాయని అన్నారు. గత 10 సంవత్సరాలలో మంచి మార్పులు జరిగాయని.. ఢిల్లీకి తిరిగి రావడం చాలా గొప్పగా అనిపిస్తుందని చో హ్యూన్ అన్నారు. పదేళ్ల కిందట ఈ నగరానికి వచ్చినప్పుడు, భారతదేశ సంస్కృతి షాక్ అయ్యానని.. భారతదేశంలో కొరియా రాయబారిగా పనిచేయడం నాకు చాలా గర్వంగా ఉందన్నారు. 2015-18 వరకు విదేశాంగ కార్యదర్శిగా పనిచేసిన ఎస్ జైశంకర్‌ను కలిశానని గుర్తు చేసుకున్నారు

## బీహార్ ఎన్నికలు.. కొత్త కుట్ర

పాట్నా, ఆగస్ట్ 17, నినాదం:



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని సాసారాంలో ఓట్ అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బిహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు. అయితే ఓటు చోరీపై తాను ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత.. అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించ లేదన్నారు. బిహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు. ఇక ప్రతి ఎన్నికల్లో బీజేపీనే ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు పలు ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని పలు ఒపినియన్ పోల్స్ స్పష్టం చేశాయని గుర్తు చేశారు. 2024, సార్వత్రిక ఎన్నికల్లోనే కాదు.. అంతకు ముందు జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండియా కూటమిదే అధికారమని తేల్చి చెప్పాయని పేర్కొన్నారు. కానీ ఆ ఎన్నికలన్నింటిలో బీజేపీ భాగస్వామ్య పక్షాలే గెలిచాయని వివరించారు. దాదాపు కోటి ఓట్లను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం ద్వారా ఈ గెలుపు సాధ్యమైందని ఎంపీ రాహుల్ గాంధీ వివరించారు. అయితే బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఆందోళన చేస్తాయని తెలిపారు. మరికొన్ని నెలల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. వాటి లక్ష్యంగా ఓటు హక్కు తొలగించేందుకు ఎన్నికల సంఘం తన వంతు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ అధికార్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్‌తోపాటు ఇండియా కూటమికి చెందిన నేతలు పలువురు పాల్గొన్నారు. ఆగస్ట్ 17వ తేదీన సాసారాంలో ప్రారంభమైన ఈ యాత్ర.. సెప్టెంబర్ 1వ తేదీతో పట్నాలో ముగియనుంది.

# ప్రతిసారి ఇదే తంతు...

**వరద వస్తే నీట మునుగుతున్న పంట**

**ఆవేదన చెందుతున్న పాలవరం రైతు**

**పట్టించుకోని అధికారులు**



**కోదాడ,ఆగస్టు 17 (నినాదం):** ఆరుగాలం కష్టపడి రైతు పంటను పండిస్తాడు.పండించిన పంటను కంటికి రెప్పలా కాపాడుకునే ప్రయత్నం చేస్తారు.నాట్లు వేసిన దగ్గర నుండి అప్పుడే పుట్టిన బిడ్డల పంటని కంటికి రెప్పలా కాపాడుకుంటాడు రైతు.కానీ అనుకొని వరదలు ముంచెత్తుతున్న నేపథ్యంలో రైతులు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి.ఈ పరిస్థితి అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామం రైతు మట్టపల్లి సత్యనారాయణకు ప్రతి ఏడాది వరద ముప్పు ఎదురవుతుంది.ఆదివారం రైతు మటపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వానకాలం వస్తే గ్రామ శివారులోని చెరువు నుంచి వచ్చే కాలువ మరియు డ్రైనేజ్ సరిగా లేకపోవడంతో పడ్డ వర్షపు నీరు రహదారి గుండా పంట పొలాలకు వచ్చి పూర్తిగా పంటను నీట ముంచుతున్నాయన్నారు.గ్రామంలోని చెత్తాచెదారం మొత్తం వరి పంట పొలంలోకి రావడంతో ప్రతి సంవత్సరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడులకు డబ్బులు తీసుకువచ్చి పంటను పండించుకుంటుంటే వరద నీటితో మునిగి చివరికి పంట చేతికి రాకుండా పోతుందని,ఇదే విషయమై పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.ఒక సామాన్య రైతు ప్రతి సంవత్సరం ఇలా వరదకు తన పంట పూర్తిస్థాయిలో కోల్పోతుంటే ఎలా తట్టుకోగలుగుతాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీరు నా యొక్క పంట పొలం వైపుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

# ఘనంగా శ్రావణమాస బోనాలు



**మిర్యాలగూడ ఆగస్టు 17 (నినాదం):** చల్లని తల్లి శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శ్రావణమాసం ఆఖరి ఆదివారం బోనాలు భక్తుల అఖండ విశ్వాసం మధ్య బ్రహ్మాండంగా, అద్భుతంగా నిర్వహించబడినవి. అమ్మవారి అలౌకిక కరుణతో ఈ వేడుకలు విజయవంతంగా సాగాయి.ఈ మహోత్సవానికి తమ వంతు సహకారం అందించి దాతృత్వం వైపు మల్లిన దాతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అమ్మవారి కృపకే పాత్రులైన వారు అనగానే, దాతృత్వం చూపిన భక్తులందరూ గుర్తుండిపోతారు. అమ్మవారి గుడి నిర్మాణానికి ఇంకా సుమారు 30 లక్షలు అవసరం ఉంది. కాబట్టి, మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవలసిందిగా మనవి చేస్తున్నాము.భక్తులందరూ అమ్మవారి దివ్య కృపకు పాత్రులై, శ్రేయోభిలాషులు కావాలని అమ్మవారిని ప్రార్థిస్తూ...దాతలు ముందుకు రావాలి, ఆలయం నిర్మాణం వేగవంతం కావాలి అన్నదే మా ఆకాంక్ష. చల్లని తల్లి శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ బంటు సైదులు బిజెపి, మెరుగు రోశయ్య బంటు శ్రీనివాస్ ,లింగంపల్లి శ్రీనివాసు, కోల శ్రీనివాసు, నక్క శేఖర్, అవతారం మురళి, కోల రాంబాబు, కొంక వెంకన్న, బంటు రమేష్, కోల రామస్వామి, అవతారపు ఈ దయ, దుండిగాల విజయ, ఆధారప పద్మ, కొంక శ్రీనివాసు కోల వెంకన్న, బంటు కృష్ణ పతాని సైదులు పర్సనబోయిన లక్ష్మణ్ లింగంపల్లి శరత్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు అధ్యక్షులు

## అవినీతికి పాల్పడుతున్న హెచ్‌సీఏ సెక్రెటరీ



**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం):** జిల్లాలో హెచ్‌సిఏ సెక్రెటరీ అవినీతికి పాల్పడుతూ నియంతలాగా వివరిస్తున్నట్లు టిసిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురవ రెడ్డి , ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ , జిల్లా టి సి ఏ సెక్రటరీ వీరేష్ గౌడ్ , సీనియర్ క్రికెటర్లు నసీర్ , కొండ శ్రీను , వెంకట ప్రసాద్ , నరేష్ మోహన్ నాయుడు , జోజి , వీర్ల రవి కొండ యాదవ్ , రాజశేఖర్ , మహిళా క్రికెటర్లు రాధిక , అంజలి , పద్మ తదితరులు ఆదివారం స్థానిక కే ఎల్ సి లో జరిగిన పత్రిక సమావేశంలో టి సి ఏ ప్రతినిధులు అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇంతవరకు హెచ్ సి ఏ సెక్రటరీ 35 సంవత్సరాలుగా నియంత లాగా ఖమ్మం క్రికెట్ కు హెచ్ సి ఏ నుండి రావాల్సిన నిధులను ఒక్క రూపాయి కూడా జిల్లా లో క్రికెట్ అభివృద్ధికి ఖర్చు చేయకుండా తన సొంతానికి వాడుకొని హెచ్ సి ఏ పేరు తో బాధ బాబుల కి నెట్స్ ను అమ్ముకుని వారికి పెత్తనం ఇచ్చి ఖమ్మం క్రికెట్ ను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు . హెచ్ సి ఏ లో 200 కోట్లు అవినీతి జరిగిందని ఆధారాలతో తమ వద్ద ఉన్నాయి సిఐడి మర్పిస్తామని అన్నారు .ఖమ్మం నగరం లో పటేల్ స్టేడియం లో ఉన్న నెట్స్ లో క్రికెట్ మీద అక్రమ సంపాదన తో బ్రతుకుతున్న వ్యక్తులు క్రికెట్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని సీనియర్ క్రికెటర్ వీడిఐ రాజీవ్ రాజ్ అభిప్రాయపడ్డారు .

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ బి భగవాన్ రెడ్డి



**దమ్మపేట, ఆగస్టు 17(నినాదం):** భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ బి భగవాన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అత్యధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మండల ప్రజలకు తెలియజేశారు. ఈ క్రమంలో కాలువలు, చెరువుల వద్దకు చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. వరద నీరు అధికంగా ప్రవహిస్తే ఆయా గ్రామాల ప్రజలు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**ఖమ్మం, ఆగస్టు 17 (నినాదం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలను ఆశీర్వదించారు. ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి శ్రీనివాసరావు -జయలక్ష్మీ దంపతుల కుమార్తె నిఖిత పెళ్లి ఆంధ్రప్రదేశ్ గుంటూరు నగర వాస్తవ్యులు నంబూరి శివ నాగేశ్వరరావు-సునీత దంపతుల జ్యేష్ఠ కుమారుడు శ్రీకర్ తో ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్‌లోని శ్రీహర్ష కన్వెన్షన్ హాలులో ఆది వారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి తన ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు శ్రీనివాస రావు-జయలక్ష్మీ, శివ నాగేశ్వరరావు-సునీత,సంకా గంగాధర్-లక్ష్మీ, వేములపల్లి వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ, వేములపల్లి నరేష్ -ప్రమోదిని, వేములపల్లి నగేష్-శిరీష,వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షురాలిగా మేక లలితాయాదవ్



**జవహర్‌నగర్, ఆగస్టు 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షురాలిగా మేక లలితాయాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు జాగృతి వ్యవస్థపకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆదివారం లలితాయాదవ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లలితాయాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పోరాటం చేస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వంపై ఉద్యమిస్తామని అన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు జాగృతి పటిష్టత కు కృషి చేస్తామని పేర్కొన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కల్వకుంట్ల కవితను కలిసిన మేక లలితాయాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రజల పాలిట కాళేశ్వరం గుదిబండగా మార్చింది

**బిఆర్ఎస్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్**

**బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**




**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం):** బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ చొప్పదండి నియోజకవర్గంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంపు హౌస్ సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలను ఖండిస్తూ, ఆదివారం రోజున డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల పాలిట కాళేశ్వరం గుదిబండగా మార్చింది టిఆర్ఎస్ కాదా ఆ విషయం మాజీ ఎంపీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్‌కు తెలియదా అని పులి ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం గాయత్రి పంప్ హౌస్‌ను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి వినోద్ కుమార్ సందర్శించి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేశారు, కంటికి కనిపించే గాయత్రి పంప్‌హౌస్ నీరు మాత్రమే చూపించిన వినోద్ కుమార్ కు దానివల్ల తెలంగాణ ప్రజలపై ఎంత భారం పడుతుందో తెలియదా అని ప్రశ్నిస్తూ, కాగ్ నివేదిక ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 81వేల 9వందల 11కోట్ల రూపాయలతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అది పూర్తి అయ్యేసరికి ఒక లక్ష 47 వేల కోట్ల రూపాయల ఖర్చయిందని వినోద్ కుమార్ కి తెలియదా, కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మోటర్లు ఆన్ చేస్తే ఒకరోజు మొత్తం తెలంగాణ ప్రజలు వినియోగించే విద్యుత్ వినియోగంతో సమానం అనే విషయం మర్చిపోయారా సంవత్సరానికి 10,000, 600 కోట్ల రూపాయలు కేవలం విద్యుత్ వినియోగానికి ఖర్చవుతుంటే వినోద్ కుమార్ మేం ఏదో పెద్ద ఘనకార్యం చేశామని చెప్పుకుంటున్నారు. ఒక రైతు ఎకరానికి కాళేశ్వరం నీరు అందాలంటే 46వేల 632 రూపాయల ఖర్చు అవుతుంది అంటే తెలంగాణ రైతుల మీద ఎంత భారం పడుతుందో ఆయన అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు అని దుయ్య బట్టారు, డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా ఒక యూనిట్ ఖర్చుకి మూడు రూపాయలు అవుతుందని చెప్పి మీరు ప్రజలను మభ్య పెట్టారు కానీ వాస్తవానికి ఇప్పుడు చూస్తే ఆరు రూపాయల 42 పైసలు ఖర్చు అవుతున్న మాట నిజం కదా వినోద్ కుమార్ చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు 6000 కోట్ల రూపాయలతో ఖర్చు చేస్తే నేషనల్ జియాలజికల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ అక్కడ భూకంపం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించినా కూడా కేవలం కమిషన్ల కోసం మాత్రమే హడావుడిగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరంని నిర్మించడం వల్లనే ఈరోజు కాళేశ్వరం పిల్లర్లు పగిలిపోయాయి.. అది చూసి రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేదికగా వాళ్ల లోపాలని ఎత్తి చూపిస్తే భరించలేని టిఆర్ఎస్ నాయకులు గగోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.తమ అవినీతి వైఫల్యాలను కప్పి పుచ్చుకుంటూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను, విమర్శలను తెలంగాణ ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని బిఆర్ఎస్ కథ కంచికి చేరిందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామిడి రాజిరెడ్డి, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, నెల్లి నరేష్, సయ్యద్ జమాలుద్దీన్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** అల్వాల్ పరిధిలోనిమచ్చ బొల్లారం డివిజన్లోని బొల్లారం రుక్మిణి ఎన్క్లేవ్ సమీపంలో శ్రీ నల్ల పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం బండ్ల బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**లక్ష రూపాయల విరాళం అందజేత**



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 17 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రావణ మాసం బండ్ల బోనాల ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని, లక్ష రూపాయల విరాళం అందించిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, గ్రామ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను పరిశీలించిన చాడా వెంకట్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారం లో జరుగుతున్న సందర్భంగా నేడు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేయబోయే తెలంగాణ సాయుధ పోరాట వీరుల పోరాటాలను ప్రతిబింబింపచేసే ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి,సిపిఐ చేసిన త్యాగలు వెలకట్టలేనివన్నారు.గత చరిత్ర నేటి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నది అన్నారు. బీజేపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని అడ్డుకోవాలంటే ఇలాంటివి అవసరమని వీటి ద్వారా ప్రజలకు నిజం తెలుసుతుందని వాపోయారు. రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను చర్చించి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకొని పార్టీని మరింత బలోపేతం చేసుకోవడానికి రాష్ట్ర మహాసభలు ఉపయోగపడుతాయని అన్నారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం కోసం అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు యూసఫ్,ప్రధాన కార్యదర్శి స్వామి,గౌరవ అధ్యక్షులు ఏసురత్నం,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్, మండల కార్యదర్శి స్వామి,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,సిపిఐ నాయకులు శ్రీకాంత్, వెంకటేష్, ప్రవీణ్,దుర్గయ్య,సహదేవ రెడ్డి, బాబు,వెంకటేష్,రాజు,జంబూ తదితరులు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN: U65923KL2010PLC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు [illegible] MAHOFIN [illegible] SARFAESI [illegible] సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు సదరు రుణగ్రహీతలకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఏ తేది | నోటీస్ పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | గంటా రామనర్సమ్మ, గంటా దినేష్, గంటా అలీజు, గంటా రవి/ NHL01110015465/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-508222, సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డి గూడెం తాలూకా, రామన్నగూడెం గ్రామం వద్ద 180.00 చదరపు గజాలు, 200.00 చ.అ. విస్తీర్ణముగల (ఏసిసి షీట్ రూఫ్) ఇ.నం. 15-75 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గంట అయోధ్య ఇల్లు, పడమర: గంట నాగరాజు ఇల్లు, దక్షిణం: కుంభం జానయ్య ఇల్లు, ఉత్తరం: 12' వెడల్పు రోడ్డు. | 15-07-2025 | 19-07-2025 & Rs.313796/- |
| 2 | రాంపోగు మెర్లినా, రాంపోగు నవీన్/ MHL01110036703/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-503185, నిజామాబాద్ జిల్లా, బోధన్ వద్ద 166.66 చదరపు గజాల విస్తీర్ణము గల డోర్ నెం. 1-1-1210/1 ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. దేవదాస్ ఇల్లు, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అబ్బాస్ ఖాన్ ఇల్లు. | 15-07-2025 | 19-07-2025 & Rs.528537/- |
| 3 | నర్మనేని గంగాధర్, నర్మనేని నందిని, అవ్వరి నాగేశ్వరరావు/ NLAP0111030563/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-507165, ఖమ్మం జిల్లా, వైర మండలం, ఖానాపురం గ్రామంలో 575.75 చదరపు గజాల విస్తీర్ణము గల ఇ.నం. 1-99, అస్ట్-90 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి సిసి రోడ్డు, పడమర : ఖాజా సత్యవతి ఇల్లు, దక్షిణం: జిపి సిసి రోడ్డు, ఉత్తరం: వి. రాం మోహన్ రావు ఇల్లు. | 15-07-2025 | 19-07-2025 & Rs.974548/- |
| 4 | మాదాసి గంగ, మాదాసి రాజేష్/ MHL01090026277/ కరీం నగర్ | తెలంగాణ-505184, పెద్దపల్లి జిల్లా, మంథని ప్రాపర్ మరియు మండలం, ఎరుకలగూడెం స్ట్రీట్ లొకాలిటీ వద్ద 90.75 చదరపు గజాల విస్తీర్ణము గల డోర్ నెం. 3-96 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సర్వోజీ యొక్క ఇ.నం. 3-96/ఎ, పడమర: మసాసు రాములు ఖాళీ స్థలం, దక్షిణం: జిపి రోడ్డు, ఉత్తరం: కుక్కడపు రాజయ్య ఖాళీ స్థలం. | 15-07-2025 | 18-07-2025 & Rs.424473/- |
| 5 | కూన లక్ష్మి, కూన శ్రీధర్, లక్ర్పతి రవీందర్/ NHL00000006029/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-503003, నిజామాబాద్ జిల్లా, మాక్లూర్ మండలం, బోర్గాన్ (కె) గ్రామం వద్ద గల మొత్తం 92.83 చదరపు గజాలు లేదా 77.61 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలంపై 317.08 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో గల జి.పి.నం. 1-57 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జంగం రాజయ్య ఖాళీ ప్రదేశం మరియు లేన్, పడమర: జంగం సిద్ధయ్య ఇల్లు, దక్షిణం: అలమయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, శివాలయం మరియు పాషా ఇల్లు. | 19-07-2025 | 22-07-2025 & Rs.358482/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.

SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 18.08.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## గూడు చెదిరిపాయే..! ఇందిరమ్మ ఇల్లు రాకపోయే..

**కటిక పేదరికంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు రాలేదని దంపతుల ఆవేదన**

**ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఖాతా కరుణాకర్**





**హుస్నాబాద్, ఆగస్టు 17 (నినాదం):** కటిక పేదరికంలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో దంపతులు ఆవేదన చెందుతున్నారు. కోహెడ మండలం పరివేద గ్రామానికి చెందిన ఖాతా అనిత కరుణాకర్ అనే దంపతులకు గ్రామంలో ఒక చిన్న పూరిగుడిశా ఉందని అది పూర్తిగా కూలిపోవడంతో పరదాలు కప్పుకొని కొన్ని రోజులు ఉన్నామని ఇప్పుడు అదే గ్రామంలో ఇంటికి అద్దెకు తీసుకొని ఉంటున్నామని ఆర్థిక పరిస్థితి బాగోలేక ముగ్గురు పిల్లల సంతానం కలిగి ఉండడంతో జీవనోపాధి గ్రామంలో లేకపోవడంతో కరీంనగర్ పట్టణంలో ఆటో నడుపుకుంటూ జీవనాన్ని వెల్లదీస్తున్నానని ఖాత కరుణాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి జాబితాలో మా పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు వారికి దగ్గర ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించుకున్నారని కటిక పేదరికంలో ఉన్నా గాని దళిత సామాజిక వర్గానికి చెందిన వాడిని అయినా గాని అన్ని అర్హతలు ఉన్న మాకు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి దళిత సామాజిక వర్గానికి చెందిన దంపతులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి ప్రాధాయపడుతున్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత



**చింతపల్లి ఆగస్టు 17( నినాదం):** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని కుర్మపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కాళికామహాదేవి అమ్మవారి 150వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా విరాట్ నగర్ గేటు వద్ద ముఖద్వారం నిర్మాణం కోసం ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణ కుంభముతో ఘనంగా స్వాగతం పలికారు. జగజ్జనని కాళికా మహాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు హరిలాల్ నాయక్, అంగిరేకుల గోవర్ధన్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, రవిశంకర్ రెడ్డి, ఈరటి మల్లేశం, రాజు, కొండల్, ఆలయ కమిటీ సభ్యులు ఆందోజు వీరాచారి, నల్లగిన్నెల మల్లికార్జున చారి, దార్ల ప్రభాకరాచారి, తోట వెంకటేశ్వర్లు, కొల్లోజి వెంకటాచారి, దార్ల జంగయ్య చారి, ఆదిమూల మహేష్ కుమార్ చారి, కట్ట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ఆర్‌ఎస్‌ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్**



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి పిలుపు నిచ్చారు.త్వరలో నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం చిగురు మామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్ ఖండ స్వయం సేవకుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. తిమ్మాపూర్ ఖండ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో చిగురుమామిడి, తిమ్మాపూర్,గన్నేరువరం మండలాలకు చెందిన స్వయం సేవకులతో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబంధించిన వారు, వివిధ పార్టీ లలో ప్రాధినిత్యం వహించే హైందవ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్త గా హాజరైన కుమ్మరి కుంట సుధాకర్ జి మాట్లాడుతూ 1925 అక్టోబర్ 2 నాగ్ పూర్ లో ప్రారంభించ బడిన సంఘం ఈ ఏడాది అక్టోబర్ తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని పేర్కొన్నారు. కేవలం నలుగురు వ్యక్తులతో ఏర్పాటు చేయబడిన సంఘం నేడు లక్షలాది మంది స్వయం సేవకులతో విరాజిల్లు తున్నదని తెలిపారు.ఒకలక్ష్యం తో 100 ఏళ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని పేర్కొన్నారు.డా కేశవరామ్ హెగ్డేవర్ లాంటి వ్యక్తులతో స్థాపించిన సంఘం ఈ రోజు భారత దేశంలో ఒక శక్తిగా అవతరించిందని అన్నారు. దేశానికి మనమేమిస్తున్నామనే బృహత్తర ఆలోచననే సంఘం సమాజానికి సూచిస్తున్నదని తెలిపారు. రాబోయే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయిలోని ఉప మండలాల గ్రామాల్లో శాఖ కార్యక్రమాలను నిరంతరంగంగా నిర్వహించడం, ప్రతీ ఇంటికి వెళ్లి సంఘం లక్ష్యాలను వివరించడం, దసరా ఉత్సవాలలో హైందవ సమాజాన్ని పాత్రులను చేయడం, పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటి లక్ష్యాలను విజయవంతం చేసే దిశగా ప్రతీ స్వయం సేవక్ కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశం లో ప్రాంత సామాజిక సమరత సహ కార్యదర్శి పుల్లూరి రామారావు , ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, జిల్లా శారీరక్ ప్రముక్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి , నర్సింగ్ జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**

**ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేరు నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం రాత్రి నగరంలోని కాల్వొఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు.

వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడీఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి గో బ్యాక్ !

**20న హైదరాబాదులో అన్ని వర్గాల ప్రజలతో రాష్ట్ర సదస్సు**

**మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు వంగూరు జయశంకర్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 17(నినాదం):** మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం.తెలంగాణలో మొదలైందని. ఈ ఉద్యమానికి ఎందరో తెలంగాణ సాధించిన మేధావులు నాయకత్వం వహిస్తున్నారని.మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు వంగూరు జయశంకర్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మార్వాడీల పెత్తనం మితిమీరి పోతుందని ఇటీవల హైదరాబాద్ లో అకారణంగా దళితుడి పై దాడి చేశారని మండి పడ్డారు. తెలంగాణ వాదులు మార్వాడి సంస్కృతి గో బ్యాక్ అనే ఉద్యమం మొదలైందని దానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మార్వాడి షాపుల్లో వస్తువులు కొనొద్దని అన్నారు. తెలంగాణలో ఎంతోమంది వ్యాపారాన్ని నమ్ముకున్న కుటుంబాలు మార్వాడి వ్యక్తుల వలన వ్యాపారంతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20న హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో. లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు అందరు హాజరుకావాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం):** ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల 1981-84 బీఏ (ఈ పిపి) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మాన్షన్ గ్రాండ్ హోటల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అందరి ఫోటోలు, చిరునామా లు తో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు..70 యేండ్లు దాటిన చంద్రయ్య, రామారావు లను సన్మానించారు. ప్రతి ఏటా కలుసు కోవాలని, సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని జమిల్ పఠాన్, శ్రీహరి, కె.నర్సయ్య, హరినాధ్, సుదర్శన్, రౌతు రవి,ఎస్కె బాబు సమన్వయం చేసికుంటూ జయప్రదంగా నిర్వహించారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలను ఆశీర్వదించారు.ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి శ్రీనివాసరావు - జయలక్ష్మీ దంపతుల కుమార్తె నిఖిత పెళ్లి ఆంధ్రప్రదేశ్ గుంటూరు నగర వాస్తవ్యులు నంబూరి శివ నాగేశ్వరరావు-సునీత దంపతుల జ్యేష్ఠ కుమారుడు శ్రీకర్ తో ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్ లోని శ్రీహర్ష కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి తన ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరుల తల్లితండ్రులు శ్రీనివాసరావు-జయలక్ష్మీ, శివ నాగేశ్వరరావు-సునీత,సంకా గంగాధర్-లక్ష్మీ, వేములపల్లి వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ, వేములపల్లి నరేష్ -ప్రమోదిని, వేములపల్లి నగేష్-శిరీష,వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం బీసీ రిజర్వేషన్లు సాధిస్తే పదవికి రాజీనామా చేస్తా..

**2028లో బీసీలదే రాజ్యాధికారం**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** సీఎం రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు సాధిస్తే రాజీనామా చేస్తా అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రైవేట్ హోటల్ లో ఆదివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో విలేఖరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి అన్నారు. నిజామాబాద్ 9 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఒక ఎస్సీ రిజర్వు స్థానం పోగా 8 స్థానాలు ఓసి లకు ఇచ్చిందని, ఇక బీజేపీ, ?బీఆర్ఎస్ లు కూడా అదే చేసాయన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 25 లక్షల మంది లో 14 లక్షల మంది బీసీ లు ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం లేదన్నారు. ఒకే ఒక్క పెరిక కులస్తుడు కామారెడ్డి గంప గోవర్ధన్ సీటు కేసీఆర్ లాక్కున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటుంది, కానీ జనాబా దామాషా ప్రకారం మరో 15 కూడా కావాలన్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్ విషయంలో తప్పించుకుంటుందని, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఉన్ననాయకత్వం అంతా అగ్రవర్ణాలేనని, పోచారం పార్టీలు మారిన అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తేనని, అగ్రవర్ణ పార్టీలతో బీసీలకు న్యాయం జరగదన్నారు. అగ్రవర్ణ పార్టీలకు మనకు విడాకులు జరగబోతున్నాయని, ఇకపై రెడ్ల ఓట్లు మాకొద్దు . . బీసీలా ఓట్లు మాత్రమే కావాలి అని పిలుపునిచ్చారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో బీసీ జేఏసీ రంగంలోకి దిగబోతుందని బీసీ నుంచే రాజకీయ పార్టీ వస్తుందని తీన్మార్ మల్లన్న జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నన్ను సస్పెండ్ చేసిందని అన్నారు. కవిత, కేసీఆర్ ను బీసీల వ్యతిరేకులు కాబట్టే ఓడగొట్టారన్నారు. కవిత తో నాకు విభేధాలు లేవని ఆమె బిసి కాదని, బిసి నినాదం ఆమెకేం సంబంధం అన్నారు. మా వెనకాల ఉన్నది బీసీ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లు ఐక్యత చాటాలని, నామినేషన్లు వేయడానికి కూడా అగ్రవర్ణాలు భయపడాలని పేర్కొన్నారు. అగ్రవర్ణాలను రాజకీయ సమాధి చేయడమే లక్ష్యమని, బీసీలం ఒక్కటయి ఒక్కటిగానే పోరాడదామని 2028 లో మా ఓట్లు మా సీట్లు నినాదం బీసీలదే రాజ్యాధికారమన్నారు. బీసీలకు మించిన రాజకీయ శక్తి లేదని, నా వెనకుంది బీసీ ప్రజలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.

## ఖమ్మం హెచ్‌సీఏ సెక్రటరీ అవినీతి కుంబకోణం

**టిసిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురవ రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):** స్థానిక కే ఎల్‌సిలో జరిగిన విలేకరుల సమావేశంలో టి సి ఏ ప్రతినిధులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇంతవరకు హెచ్ సి ఏ సెక్రటరీ 35 సంవత్సరాలుగా నియంత లాగా ఖమ్మం క్రికెట్ కు హెచ్ సి ఏ నుండి రావాల్సిన నిధులను ఒక్క రూపాయి కూడా జిల్లా లో క్రికెట్ అభివృద్ధికి ఖర్చు చేయకుండా తన సొంతానికి వాడుకొని హెచ్ సి ఏ పేరు తో బాధ బాబుల కి నెట్స్ ను అమ్ముకుని వారికి పెత్తనం ఇచ్చి ఖమ్మం క్రికెట్ ను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు . హెచ్ సి ఏ లో 200 కోట్లు అవినీతి జరిగిందని ఆధారాలతో తమ వద్ద ఉన్నాయని వాటిని సిఐడికీ సమర్పిస్తామని అన్నారు. ఖమ్మం నగరం లో పటేల్ స్టేడియం లో ఉన్న నెట్స్ లో క్రికెట్ మీద అక్రమ సంపాదన తో బ్రతుకుతున్న వ్యక్తులు క్రికెట్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని సీనియర్ క్రికెటర్ వీడిఐ రాజీవ్ రాజ్ అన్నారు ఈ సమావేశం లో సీనియర్ క్రికెటర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ




**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం):** ఇందిరమ్మ లబ్ధిదారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ యుగంధర్ పట్టాలు ను పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మంలోని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో 58 వ డివిజన్ లోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ నగర మేయర్ పునకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ముక్తార్ నాగండ్ల దీపక్ చౌదరి శెట్టి రంగారావు మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు వారితో పాటు పాల్గొన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీలను అమలుచేయాలి

**రాష్ట్ర కమిటీ సభ్యులు**

**జిల్లా బాధ్యులు బుర్రి ప్రసాద్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా బాధ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. ఆదివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా బాధ్యులు బుర్రి ప్రసాద్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టేస్తానని హామీ ఇచ్చిందని, గుడిసెలు వేసుకొని ఉన్నవారికి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే గృహ లక్ష్మి పథకం ప్రతి మహిళకు ఇస్తానని హామీ ఇచ్చిందన్నారు. గృహ జ్యోతి కూడా అందరికీ అమల్లోకి రాలేదని అందరికీ వచ్చేటట్టు చూడాలని, రూ.500 కే సిలిండర్ ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపకపోతే పెద్ద ఎత్తున దేశంలో రాష్ట్రంలో పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, నగర కార్యదర్శి సుజాత, నగర కార్యవర్గ సభ్యులు రాములు, నరసయ్య, నగర కమిటీ సభ్యులు అనసూయ, నరేష్, దీపిక, అనిత, కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు.

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అదజేత



**ఖమ్మం, ఆగస్టు 17 (నినాదం):** వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ ఆర్థిక సాయం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పని చేస్తున్న లింగమ్మ భర్త కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ వారితో పాటు పాల్గొన్న నగర మేయర్ పునకొల్లు నీరజ, సాధు రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## అస్తమించిన పోరాటయోధుడు అయోధ్య

- ప్రజా సమస్యలపై పడి లేచే కెరటం
- సంస్కరణ సభలో సిపిఐ కాంగ్రెస్ నేతలు





**మణుగూరు, ఆగస్టు 17 (నినాదం):** ప్రజా సమస్యలపై నిర్విరామం పోరాటం చేసే ఎర్ర సైనికుడు ప్రజా పోరాట యోధుడు అయోధ్య చారి అని ఆయన ఆకస్మికంగా అస్తమిం చడం యావత్ పార్టీకే భారీ నష్టమని సిపిఐ పార్టీ అగ్ర నేతలు కూనంనేని సాంబశివరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు షబీర్ పాషా స్పష్టం చేశారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన ప్రజా యోధుడు ఎర్రదండు నాయకుడు అయోధ్య సంస్కరణ సభలో పలువురు నేతలు ప్రసంగించారు. ప్రజా సమస్యల కోసం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎంత కష్టమొచ్చినా పోలీసు దెబ్బలు జైలు జీవితం గడిపి పడి లేచే కెరటం లాగా పాలక పక్షానికి చుక్కలు చూపించిన నేత అయోధ్య చారి అనివారు పేర్కొన్నారు. మణుగూరు ప్రాంతంలో రామాంజరం గ్రామంలో జన్మించిన అయోధ్య చారి గత 50 సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీలో ఉంటూ అంచలంచలాగా ఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఈనెల ఆరో తారీఖున సూర్యాపేట వద్ద ఆకస్మికంగా మృతి చెందడం పార్టీకి తీవ్రమైన లోటు అని వారు స్పష్టం చేశారు. మణుగూరు ప్రాంతంలో సింగరేణి కార్మికులు భద్రాద్రి పవర్ ప్లాంట్ కార్మికులు హెవీ వాటర్ ప్లాంట్ భూ నిర్వాసితుల కోసం అనేక పోరాటాల నిర్వహించిన యోధుడు అయోధ్య చారిని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పోరాట యోధుడిగా ఉన్న అయోధ్య చారికిఅనేక సమస్యలు వచ్చినా ఎదురు ఉండి పోరాడే నేత అని అన్నారు. నక్సలైట్లు సమస్య ఉన్న బెదిరింపులు వచ్చిన కమ్యూనిస్టు పార్టీని సిద్ధాంతాలను నమ్ముకుని ప్రజల మధ్య జీవించిన నేతయోధ్యచారిని వారు పేర్కొన్నారు. అధికారం గొప్పది కాదని ఆశయం గొప్పదని ఆయన చేసిన మేలే చిరస్మరయంగా ఉంటుందని నమ్మేవాడిలో అయోధ్య చారి ఒకరని వారు పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దళిత నిరుపేద గిరిజనుల ఆరాధ్య దైవంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న వ్యక్తిగా అయోధ్య చారిసేవలు ఈ ప్రాంతంలో శిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అయోధ్య చారి వ్యక్తి కాదని ఒక శక్తిని వారు అభివర్ణించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన వ్యక్తి కమ్యూనిస్టు పార్టీలో ఏకైక యోధుడు అంటే అయోధ్య చారి అని వారు పేర్కొన్నారు.

**కన్నీటి పరవంతమైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...**

సిపి పార్టీ అయోధ్య చారి మరణం నా హృదయాన్ని కలిసి చేసిందని, ఆ విషాదం నేను ఎన్నటికీ మర్చిపోలేనని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు కన్నీటి పరవంతమయ్యారు. ఆదివారం కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన అయోధ్య సంస్కరణ సభలో ఆయన ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పార్టీలో భావాలను సిద్ధాంతాలను నాకు పురుడు పోసిన వ్యక్తిగా అయోధ్య చారి నీ ఎన్నటికీ మరవలేని వ్యక్తిని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన వ్యక్తి అయోధ్య చారి అని అన్నారు. నాకు రాజకీయ గురువుగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను బోధించడంలో మార్గదర్శకుడుగా అయోధ్య చారి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. నాకు రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన అయోధ్య చారి ఎమ్మెల్యే సీట్లో కూర్చోబెట్టిన ఏకైక వ్యక్తి అధ్యచారని ఆయన కన్నీరు పరవంతమవుతూ భావోద్వేకంతో ప్రసంగించారు. ఆయన మరణ వార్త విని నా మనసు చెల్లించి పోయిందనిమూడు రోజులు నిద్ర లేకుండా సుదీర్ఘ ఆలోచనలో పడ్డానని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ పోరాటం కోసం ఢిల్లీలో పోరాటం సాగిస్తున్న సందర్భంలో అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో మరణించారని వార్త నన్ను అతలాకుతలం చేసిందని ఆయన అన్నారు. ఆయన చివరి చూపు చూసేందుకు నాకు ఆ దేవుడు అదృష్టం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాల ఆదుకునే నాకు రాజకీయాల్లో నడిపించిన వ్యక్తి అయోధ్య చారి కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పాలకుల వద్ద ప్రశ్నించే గొంతు మూగబోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంతాలను ఆకలింపు చేసుకున్న వ్యక్తులలో అయోధ్య చారి ఒకరిని ఎంపీ స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తుల్లో ఉన్న సిద్ధాంత పరంగా నడిచే వ్యక్తి అయోధ్య చారిబయట పార్టీల సిద్ధాంతాలను ఎంత మాత్రం ఇష్టపడేవాడు కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీతో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి అందించిన సహాయము కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మర్చిపోదని అని సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మరణం వార్త తెలిసిన వెంటనే మేము చెలించిపోయావని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మనిషికి మరణం అనేది దేవుడు పుట్టగానే నిర్ణయిస్తాడని ఆ మనిషి చేసే సేవలు కీర్తి ప్రతిష్టలు అవి ఎన్నటికీ మరణించ వని అవి శాశ్వతంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ అయోధ్య చారి గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాల ఎరిగిన మహాయోధుడు అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల కొరకు పోరాటయోధుడిగా నిత్యం పాలకవర్గాలపై ఎర్రజెండాను జూలించే నేత అయోధ్య చారి అని ఆయన అన్నారు. కష్టం వచ్చినా నిష్ఠూరం వచ్చిన ఎన్ని ఇబ్బందులు వచ్చినా భారత కమ్యూనిస్టు పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తి అయోధ్య చారి నిజమైన నేత కల్మషం లేని నేత ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టాన్ని సవిచూసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు భాగం హేమంతరావు, పాకాల పాటి చందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు ఏలూరు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## శుభకార్యాలు, ప్రారంభోత్సవాల్లో మంత్రి పొంగులేటి బిజీబిజీగా..





**పట్టువస్త్రాలు కానుకగా.. ఆశీస్సులు ఆప్యాయతగా..**

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం):** జిల్లాలో ఆదివారం పండుగ వాతావరణం తలపించింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరుస శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఆదిత్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం, గంగమ్మతల్లి ఆలయంలో బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసిపోయారు. అనంతరం మల్లేపల్లిలోని బీఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో పురం ఉపేందర్ కుమారుని వివాహం, నేలకొండపల్లి ఏఎంసీ మార్కెట్ యార్డులో చిలకల రాములు కుమారుని వివాహం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లకు హాజరై ఆశీర్వచనాలు అందించారు. వెంకటగిరిక్రాస్ రోడ్‌లోని శ్రీహర్ష కన్వెన్షన్, నాయుడుపేట పీవీఆర్ గార్డెన్స్, రెడ్డిపల్లి ఏఆర్ గార్డెన్స్, సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లలో జరిగిన వివాహ వేడుకల్లో పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఖమ్మం నగరంలోని రామన్నపేట, ఉషాహరి కన్వెన్షన్, సిటీ సెంట్రల్ కన్వెన్షన్, ఎస్ఆర్ కన్వెన్షన్, పుట్టకోటతో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాల్లోనూ పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు మనమరాళ్ల ఓణీల అలంకరణ వేడుకలోనూ మమేకమయ్యారు. ప్రతీ చోటా పట్టు వస్త్రాలను కానుకగా అందజేస్తూ... ఆత్మీయత నిండిన ఆశీస్సులను మంత్రి పొంగులేటి వారికి అందించారు.

## పేదలకు అత్యవసర సమయంలో అండగా సీఎం సహాయనిధి

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జారె**






**దమ్మపేట, ఆగస్టు 17(నినాదం):** అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైనా 6,45,500 రూపాయల విలువైన చెక్కులను 20 మంది లబ్ధిదారులకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులు నిమ్మిత్తం అత్యవసర సర్జరీలకు ఎల్వోసీలు, ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పేద ప్రజల ప్రాణాలు కాపాడుతుందని తెలిపారు. పలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న అనేకమందికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించిందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి పథకాలు గరిష్ఠంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి : సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 17 (నినాదం) :** ఉచిత బస్సు పథకంపై గందరగోళం సృష్టించేందుకు వైసీపీతో పాటు ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని టీడీపీ నేతలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం, అమరావతిలో కూటమి ప్రభుత్వం అమ లు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజల స్పందనపై పార్టీ వర్గాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. అదే విధంగా స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహి ళలకు ఉచిత బస్సు పథకంపై అన్ని ప్రాంతాల్లోని ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తోందని సీఎం చంద్రబాబుకు పార్టీ విభాగాలు వివరించాయి. ఈ నేపథ్యంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్‌తో వైసీ పీ అంతర్మథనంలో పడిందని తెలిపాయి. దీంతో ఆ పార్టీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని సీఎంకు పార్టీ వర్గాలు సోదాహ రణగా వివరించాయి. ఈ నేప థ్యంలో పార్టీ నేతలకు సీఎం పై విధంగా స్పష్టమైన ఆదేశా లు ఇచ్చారు. అలాగే పథకాల అమ లులో ఎమ్మెల్యేలు, మంత్రులు విధిగా భాగస్వా ములు అయ్యేలా చూడాలని పార్టీ యంత్రాంగానికి ఆయన సూచి ంచారు. ప్రజలతో మమేకం కావడం ద్వారానే పథకాలకు ప్రభుత్వా నికి మంచి పేరు వస్తుందని వ్యాఖ్యానించారు.



అదే సమయంలో పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు కారణంగా తలెత్తిన వివాదాలు, ఘటనలపై సీఎం చంద్రబాబు ఈ సమావేశం వేదికగా పార్టీ వర్గా లతో చర్చించారు. ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యేలపై వచ్చిన వార్తా కథనాలపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అదే విధంగా అనం తపురం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్య లపై సైతం సీఎం తీవ్ర అసహ నం వ్యక్తం చేశారని సమాచారం. గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకే నష్టం చేసే చర్యలు ఎవరు చేసినా ఉపేక్షిం చేది లేదంటూ అనంత పురం ఘటనపై సీఎం చంద్ర బాబు స్పం దించారు. చిన్న విమర్శకు సైతం ఆస్కారం ఇచ్చే లా వ్యవ హారం కాకూడదంటూ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆయా ఘటనల్లో తప్పు లేకపోయినా.. తప్పుడు ప్రచారం జరుగుతున్నా.. వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యేలు, నేతలు వ్యక్తిగతంగా చేసే పనులు, చర్యలు, ఘటనలు వల్ల పార్టీకి చెడ్డ పేరు తెస్తాయని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఎమ్మెల్యేలు, నేతల తప్పుల వల్ల నష్టం కలిగే పరిస్థితిని పార్టీ ఎందుకు ఎదుర్కోవాలని నేతలను సీఎం చంద్రబాబు ఎదురు ప్రశ్నించారు. ఇక ఈ మూడు ఘటనలపై పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు నివేదిక కోరారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకంపై పార్టీ పిలుపు మేరకు చేపట్టిన ర్యాలీలు, కార్యక్ర మాలపై కూడా సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనంతరం వారికి ఆయన కీలక సూచనలు చేశారు.

# ఆ విషయంలో ఏపీ రెండో స్థానం..

## హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు



**అనకాపల్లి, ఆగస్టు 17 (నినాదం) :** గంజాయి నిర్మూలన కోసం 'ఈగల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్న ట్లు హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభు త్వంలో పోలీసు శాఖకు అన్ని అవసరమైన సౌక ర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కోసం 'ఈగల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొ న్నారు. సీఎస్ఆర్ నిధుల కింద 2.5 కోట్ల కేటా యించిన హెటిరో సంస్థ యాజమాన్యానికి ధన్య వాదాలు తెలిపారు. వచ్చే నెల రోజుల్లోనే పోలీసు విభాగానికి కొత్త వాహనాలు అందజేస్తామని వెల్ల డించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సీసీటీవీ కెమెరాల ఏర్పాటు జరుగుతోందని వివరించారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. పోలీస్ శాఖలో కూడా వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం 'శక్తి యాప్'ను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నామని పేర్కొ న్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో ఉందని, ఈ స్థానాన్ని మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తామని తెలిపారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ నూతన పోలీస్ స్టేషన్ ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యంగా, వేగ వంతమైన సేవలను అందించే లక్ష్యంతో నిర్మించ బోతున్నామని తెలిపారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం కల్పించేలా ప్రణాళికలు చేపడతామన్నారు..జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పారిశ్రామిక విశాఖాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రస్తుతం ఉన్న పాత పోలీస్ నివాస సముదాయం తొలగించి, అక్కడే ఆధునిక సదుపాయాల తో కూడిన మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందన్నారు.

# ఢిల్లీకి మంత్రి లోకేశ్..

## కేంద్రమంత్రులతో వరుస భేటీలు



**అమరావతి, ఆగస్టు 17 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు మంత్రి నారా లోకేశ్ ఆదివారం రాత్రి ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రు లతో ఆయన భేటీ కానున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏపీకి సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం గురించి కేంద్ర మంత్రులతో ప్రధాన చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర మంత్రులతో వరస భేటీలు నిర్వహించనున్నారు. ఇప్పటికే.. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబం ధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. సమావేశాల్లో భాగంగా రాష్ట్రానికి సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినం దుకు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలపనున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ సమావేశం కానున్నారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. చర్చల్లో భాగంగా లోకేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేయనున్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలకు బిగ్ అలర్ట్

**అమరావతి,ఆగస్టు 17 (నినాదం) :** పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకుని కేంద్రీకృతమైందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడిం చారు. ఆదివారం అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఎల్లుండి మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించారు. దీని ప్రభావంతో రెండు రోజులు కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాయలసీమలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. అలాగే తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. అదే విధంగా లోతట్టు ప్రాంత ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



భారీ వర్షాలు, ఈదురు గాలులు నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించారు. ఇక ఈ వాయ్నుగుండం ఈ నెల 19వ తేదీన దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని విశాఖపట్నంలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ క్రమంలో విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ , బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. ఇక కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# ప్రకాశం బ్యారేజ్‌కు భారీ వరద

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



**ప్రకాశం, ఆగస్టు17 (నినాదం) :** సాగర్ జలాశయం నుంచి కంటిన్యూగా వస్తున్న వరదతో విజయవాడలోని కృష్ణా బ్యారేజ్‌కి వరద తాకిడి పెరిగింది. దీనికి తోడు ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే విజయవాడ ఎగువన భారీ వర్షాలు పడుతుండటంతో బుడమేరు వారు భీకరంగా ప్రవహిస్తుంది. దీంతో కృష్ణ నదికి వరద పోటెత్తడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం 70 గేట్లు ఎత్తిన అధికారులు 2.84 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. దీంతో కృష్ణా బ్యారేజ్ ఎగువ, దిగువన ఉన్న ప్రాంతాలకు అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం 2.84 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో వస్తుండగా ఇది.. రేపటికి 3.97 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ నుంచి వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా లంక గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీసులను శాసించే బొటిక్ లేడీ..

## మళ్లీ రీఎంట్రీ ఇస్తుందా....?

**నెల్లూరు, ఆగస్టు 17 (నినాదం) :** ఓ పాల వ్యాపారి లేదా ఓ పువ్వుల వ్యాపారి ప్రభుత్వాన్ని, పోలీసులను శాసించడం మనం సినిమాల్లో చూస్తుంటాం.. అదే రియల్ లైఫ్‌లో జరిగితే.. అలాంటి కథే నెల్లూరులో వెలుగు చూ సింది. ఓ చిన్న బొటిక్ నిర్వ హించు కునే మహిళ పోలీసులను, జిల్లా రాజకీయాలను శాసిం చింది. గత వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, పోలీసుల అండదం డలతో జిల్లాలో పవర్ ఫుల్ మహిళగా ఎదిగింది. అప్పట్లో తను చేసిందే.. రైట్, చెప్పిందే వేదం అన్న తీరులో జిల్లాలో ఆమె కార్యకలాపాలు నడిపేది అంటే ఆమె ఎంత పవర్‌ఫుల్ లేడీనో మనం అర్థం చేసుకోవచ్చు.

**బొటిక్ లేడీ టు డెన్ లేడీగా..**

అయితే.. గతంలో ఓ పోలీసు ఉన్నతాధికారితో ఆమె సన్నిహిత సంబంధాలు పెంచుకుని ఆ ఐదేళ్లలో అత్యంత పవర్‌ఫుల్‌గా తయారయ్యారనే వార్తలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకులు, పోలీసుల అండతో.. తన కనుసైగలతో సెటిల్‌మెంట్లు, దందాలను నడిపించేవారు. డెన్లు ఏర్పాటు చేసుకుని రౌడీషీటర్లతో గ్యాంగ్‌లు కొనసాగించేవారు. అంతటితో ఆగకుండా గంజాయి స్మగ్లింగ్ చేయిస్తూ.. కోట్లు కూడబెట్టారు. ఆమె తనను తాను ఓ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శిగా బయట ప్రపంచానికి పరిచయం చేసుకుంటూ ఈ దందాలు చేసేవారు. అయితే ఇదంతా.. వైసీపీ హయాంలో జరిగిన కథ.. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. సదరు మహిళ అండర్ గ్రౌండ్ కి వెళ్లిపోయినట్లు ఉన్నారు.. ఆమె జాడే లేకుండా పోయింది. అయితే తాజాగా.. మరోసారి ఆ సదరు మహిళ బయటకు వచ్చినట్లు సమాచారం.

**రీఎంట్రీతో.. అలజడి..**

జిల్లాలో ఆమె తాజాగా మళ్లీ సెటిల్‌మెంట్లు, దందాలు మొదలు పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె అలజడితో ఆగిపోయిన సెటిల్‌మెంట్లు, దందాలు, గంజాయి రవాణాలు మళ్లీ ప్రారంబమైనట్లు సమాచారం. అయితే.. ఓ హత్య కేసులో దోషిగా యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ అనే ఖైదీకి నిబంధనలకు విరుద్ధంగా ఇటీవల పెరోల్ ఇప్పించటంలో ఆమె కీలకపాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఓ వైన్‌షాపు మేనేజర్‌ను హత్య చేసిన కేసులో తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష వేసింది. 2010 నుంచి నెల్లూరు జైల్లో అతను ఖైదీగా ఉన్నాడు. 2014 ఫిబ్రవరి 12న జైలు నుంచి తప్పించుకుని పారిపోయిన శ్రీకాంత్.. 2018 నవంబరులో మళ్లీ పోలీసులకు చిక్కి అప్పటి నుంచి జైల్లో ఉన్నాడు. పెరోల్ కోసం ఇటీవల శ్రీకాంత్ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే.. శ్రీకాంత్ బయటకొస్తే మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశముందని.. అతనికి పెరోల్ ఇవ్వొద్దంటూ నెల్లూరు, తిరుపతి జిల్లాల ఎస్పీలు జైల్ సూపరింటెండెంట్ అభ్యంతరం తెలిపారు. అయినా వాటిని బేఖాతరు చేస్తూ.. అతనికి 30 రోజుల పెరోల్ మంజూరు చేస్తూ కొద్ది రోజుల కిందట హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**ఆమెకు ప్రభుత్వం దాసోహం..**

కాగా, శ్రీకాంత్ జైలులో ఉన్నప్పుడు అతని గ్యాంగ్‌తో సదరు మహిళే దందాలు చేయించేది. శ్రీకాంత్ పెరోల్‌కు జిల్లాలో కొంతమంది నాయకులతోపాటు ఏపీ సచివాలయంలోనూ కొందరు ఉన్నతాధికారులను ప్రభావితం చేసి మరీ ఆమె ఈ పెరోల్ మంజూరు చేయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం వివాదాస్పదమవటంతో ప్రభుత్వం పెరోల్‌ను రద్దు చేసింది. అయితే ఆ మహిళ ఇప్పటికీ ఏ స్థాయిలో అధికారులను, ప్రభుత్వాన్ని తన గుప్పిట్లో పెట్టుకుందో చెప్పేందుకు ఈ ఘటన ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

**ఆసుపత్రిలోనే ఖైదీతో సరసాలు..**
**కాపలాగా మారిన పోలీసులు**

గతేడాది డిసెంబరులో అనారోగ్యం పాలయ్యారంటూ శ్రీకాంత్‌ను నెల్లూరు జిల్లా జైలు అధికారులు తిరుపతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసు వాహనం దిగి, ఆసుపత్రికి నడుచుకుంటూ వెళ్తుండగా ఓ ద్విచక్రవాహనం వచ్చి ఢీకొనటంతో శ్రీకాంత్ చేయి విరిగింది. దీంతో మళ్లీ నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. నిబంధనల ప్రకారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు అతణ్ని ఎవరూ కలవకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుంది. కానీ ఆ మహిళకు విధుల్లో ఉన్న పోలీసులు దాసోహమైపోయారు. ఆమె ఎప్పుడు కావాలంటే అప్పుడు శ్రీకాంత్ దగ్గరకు వెళ్లి కలిసేవారు. ఆసుపత్రిలోనే ఖైదీ శ్రీకాంత్ ఆమెతో సరసాలాడే వారంటే.. ఆమె నియంతృత్వం ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవాలి..


# జెండా ఎగరవేయకపోవడం జగన్ అహంకారానికి నిదర్శనం

## మంత్రి లోకేశ్

**అమరావతి, ఆగస్టు17 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ మరోసారి విమ ర్శలు గుప్పించారు. స్వా తంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగరవేయకపో వడం జగ న్ అహంకారానికి నిదర్శన మని ఆయన ఆరోపిం చారు. ఇది మన స్వాతంత్ర్య పోరాటాన్ని అవమా నించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకుగాను.. భారతీయులకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఇన్సెల్ట్ నేషన్ అనే ట్యాగ్ లైన్‌లతో మం త్రి లోకేశ్ ఎక్స్ వేదికగా విమ ర్శలు చేశారు. జగన్‌కు కుట్ర రాజకీయాలు తప్ప దేశభక్తి, రా ష్ట్రం పట్ల అభిమానం లేవని లోకేశ్ విమ ర్శించారు. ఐదేళ్లు సీఎం పదవిని అనుభవించి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జగన్ కనీసం స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనకపోవడం ఆయన అవి వేకమని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటుకుంటారని తెలిపారు. జగన్ ఎక్కడా పాల్గొనక పోవడానికి కారణం వైసీపీ నేతలే చెప్పాలని చురకలు పెట్టారు.

# ఏయూ మాజీ రిజిస్ట్రార్ల అరెస్ట్‌కు వారెంట్ జారీ

**విశాఖపట్నం, ఆగస్టు 17 (నినాదం) :** ఆంధ్ర యూనివర్సిటీకి చెంది న ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్‌లకు అరెస్ట్ వారెం ట్ జారీ అయింది. కోర్టు ఆదేశాలు ధిక్కరించినందుకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జి రామకృష్ణ ఈ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. సీనియర్ కౌన్సిల్ డీవీ సీతారామమూర్తి, న్యాయ వాది అశ్వినీకుమార్ వాదనలను పరిగణలోకి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన పూర్వ రిజిస్ట్రార్లు వెలగపూడి ఉమామహేశ్వరరావు, కే. నిరంజన్, వద్దాది కృష్ణమోహన్ కోర్టుకు గైర్హాజరు కావడంతో న్యాయమూర్తి ఈ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఆంధ్రయూనివర్సిటీ రంగస్థలా విభాగానికి చెందిన ముగ్గురు అధ్యాపకులు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రంగస్థల విభాగానికి చెందిన శాశ్వత అధ్యాపకులు అంతా 1999 లోనే రిటైరు అయ్యారు. ఈ నేపథ్యంలో నాటి ఏయూ వైస్ చాన్సలర్ రొక్కం రాధాకృష్ణతోపాటు రిజిస్ట్రార్ జె.ఎం.నాయుడు.. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదంతో ముగ్గురు అధ్యాపకులను రంగస్థల విభాగంలోకి తీసుకున్నారు. అలా అధ్యాపకుల్లాగా





మల్లెల రాజేంద్ర ప్రసాద్, మరపట్ల భాస్కరావు, మీగడ శిశిభూషణ్‌లు విధుల్లో చేరారు. అనంతరం వీరిని రెగ్యులరైజ్ చేయలేదు. పే స్కేల్ సైతం అమలు చేయలేదు. దీంతో 2011లో వీరు ముగ్గురు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన హైకోర్టు 2016లో వీరిని బడ్జెట్ వేకెన్సీలలో రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించింది. అందుకు గడువు సైతం విధించింది. దీంతో అప్పటి వైస్ చాన్సలర్ జి.ఎస్.ఎన్. రాజు వీరి అంశాన్ని త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు. కానీ నాటి వీసీ ఆదేశాలను అప్పటి రిజిస్ట్రార్లు పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా ఫుల్ బెంచ్ అపీల్‌కు వెళ్లారు. యూనివర్సిటీ వాదనలను ఫుల్ బెంచ్ పరిగణలోకి తీసుకోలేదు. ఆ తర్వాత రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన కె నిరంజన్ సైతం ఆ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు వాదనలు పట్టించుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిరంజన్‌తో పాటు ఆ తర్వాత ఆ బాధ్యతలు చేపట్టిన వారు.. సైతం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేశారు. కోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చినా.. వాటిని పట్టించుకోలేదు. ఉద్దేశ్య పూర్వకంగానే ఈ రిజిస్ట్రార్లు.. ఈ విధంగా వ్యవహరిస్తున్నారని కోర్టు భావించి.. ఆగస్ట్ 14న తమ ముందు హాజరు కావాలని ఆదేశించింది. అయినా వీరు.. ఆ ఆదేశాలు పట్టించుకోలేదు. దీంతో వారిని అరెస్ట్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## నెల్లూరులో కాల్పుల కలకలం..

# రెండు రౌండ్లు పోలీసుల కాల్పులు

**నెల్లూరు, ఆగస్టు 17 (నినాదం) :** జిల్లా కేంద్రంలో కాల్పుల కలకలం ఒక్కసారిగా ప్రజలను భయాం దోళనకు గురిచేసింది. నగరంలో పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. రాజమండ్రికి చెందిన బీకర ప్రకాష్ అనే వ్యక్తి కారులో గంజాయి తరలిస్తుండగా.. పోలీసులు సినిమా తరహాలో ఛేజింగ్ చేసి ప్రకాష్‌ను పట్టుకో వాడానికి ప్రయత్నం చేశారు. పోలీసుల నుంచి తప్పించునే ప్రయత్నంలో ప్రకాష్ వేగంగా.. పోలీసు వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో పోలీస్ కారులోని కానిస్టేబుల్ ఫిరోజ్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో ప్రాణ రక్షణ కోసం సీఐ సాంబశివరావు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం ప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ప్రకాష్‌ను అదుపులోకి తీసు కుని తన వద్ద నుంచి 22 కిలోల గంజాయి, కారు స్వాధీనం చేసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. ప్రకాష్‌పై ఈస్ట్ గోదావరి, ఏలూరు, నెల్లూరులో పలు గంజాయి కేసులు నమోదు అయినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, ఎస్పీ కృష్ణ కాంత్ మీడి యాకు వెల్లడించారు. పోలీసులు, ఈగల్ బృందాలు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ప్రకాష్ వాహనాన్ని చేజ్ చేశాయని ఐజీ రవికృష్ణ తెలిపారు. నేరస్థుడు వాహనం స్పీడ్‌గా వెనక్కి తీసెటప్పుడు కానిస్టేబుల్‌కి గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ఈగల్ టీమ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల కిలోల గంజాయిని పెట్టుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ గరుడ, ఈగల్ పేరుతో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థులకు గంజాయి దొరక్కుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఒరిస్సా నుంచి గంజాయి రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. శివారు ప్రాంతాల్లో డ్రోన్స్ ద్వారా ప్రత్యేక నిఘా పెట్టామని వెల్లడించారు. ప్రజలు గంజాయి సంబంధించిన సమాచారాన్ని 1972కి కాల్ చేసి చెప్పాలని.. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఐజీ చెప్పుకొచ్చారు. కారులో గంజాయి వెళ్తుందనే సమాచారంతోనే పోలీసులు వెంబడించారని ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ప్రకాష్ కారుకు రెండు వైపులా పోలీసు వాహనాలను ఆపారని పేర్కొన్నారు. తప్పించుకునే ప్రయత్నంలో ఒక కారుకు ఢీకొట్టాడని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసినట్లు వెల్లడించారు. గంజాయి సరఫరా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# వాయుగుండం.. టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు

**విశాఖపట్నం,ఆగస్టు 17 (నినాదం) :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆ అల్పపీడనం కాస్తా సోమ వారం వాయుగుండంగా బలపడి మరింతగా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్ర మత్త మైంది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం విశాఖపట్నంలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. అవసరమైతే ఎస్డీ ఆర్ ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను కోరా రు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. అలాగే లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. రహదారులపై చెట్లు పడితే.. వెంటనే వాటిని తొలగించా లన్నారు. అత్యవసరమైతే విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 లను సంప్రదించాలని ప్రజల కు సూచించారు. ఇక కృష్ణానదికి వరద పోటెత్తిం దన్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్, ఔట్ ఫ్లో 2. 85 లక్షల క్యూసెక్కులు ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరుకునే అవ కాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కృష్ణా నది పరీవాహక ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదిలో ప్రయాణిం చడం, చేపలు పట్టడం, ఈతకు వెళ్లడం లాంటివి చేయవద్దని ప్రజలకు హోమ్ మంత్రి సూచిం చారు. మరో వైపు గోదావరి నదికి సైతం వరద నీరు భారీగా చేరిందని చెప్పారు. ధవళేశ్వరం వద్ద 4.07 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నదులు, పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవ ద్దంటూ ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకో వాలని హోమ్ మంత్రి మంత్రి అనిత సూచించారు.

# అమెరికా నుంచి రాగానే అన్ని చెబుతా



**అమరావతి, ఆగస్టు 17 (నినాదం) :** పొందూరు కేజీబీవీ పాఠ శాలలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకే తనపై ప్రిన్సిపల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆముదాలవలస ఎమ్మెల్యే, టీడీపీ నేత కూన రవికుమార్ స్పష్టం చేశారు. పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్ చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. అయితే పొందూరు ఎమ్మెల్యే కూన రవికుమార్ తనను వేధిస్తున్నారంటూ పాఠశాల ప్రిన్సిపల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించారు. ఆ క్రమంలో ఆదివారం అమరావతిలోని టీడీపీ నేతలతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థినుల అడ్మిషన్లకు అక్రమంగా నగదు వసూలు చేయడం, వారికి ఉపయోగించాల్సిన నిత్యావసర వస్తువులను దారి మళ్లించడం వంటి అంశాలపై ఆమెను ప్రశ్నించానని చెప్పారు. ఆ క్రమంలోనే వైసీపీ నేతలతో కలిసి ప్రిన్సిపల్ తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. "తల్లికి వందనం" కార్యక్రమంపై ముగ్గురు ప్రిన్సిపల్స్‌తో ఒకే సారి తాను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కానీ కేవలం పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్‌తోనే వీడియో కాల్ చేసినట్లు అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ విద్యార్థినులతో ఇంట్లో పనులు చేయించుకోవడం.. మెగా టీచర్ – పేరెంట్ మీటింగ్ కోసం విద్యార్థినుల నుండి అక్రమంగా నగదు వసూలు చేస్తోందంటూ సదరు ప్రిన్సిపల్‌పై తల్లిదండ్రుల నుంచి తనకు ఫిర్యాదులు అందాయన్నారు. ఆ క్రమంలో ఆ ఫిర్యాదులు ఆధారంగా మాత్రమే ఆమెను తాను ప్రశ్నించానని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి గతంలో ఆమె సస్పెండ్ అయిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి చరిత్ర కలిగిన ఆ ప్రిన్సిపల్‌ను అడ్డు పెట్టుకొని తనపై బురద జల్లేందుకు కుట్ర చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై కూన రవికుమార్ నిప్పులు చెరిగారు. అమెరికా నుండి తిరిగి రాగానే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలోని ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ తరహా ఆరోపణలు, విమర్శలు రాకుండా ఉండేలా ఉండాలన్నారు. వీరి వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని పార్టీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయాన్ని

# ముట్టడించిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్

**అనంతపురం,ఆగస్టు 17 (నినాదం) :** అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయాన్ని సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ముట్టడించారు. అర్బన్ టీడీపీ కార్యాలయం ముందు బైఠాయించిన జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్.. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆఫీస్ వద్దకు వచ్చిన అభిమానులు.. దగ్గుపాటి బయటకు వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్‌ని దూషిస్తూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.. జూనియర్ ఎన్టీఆర్ అభిమానితో మాట్లాడిన ఆడియో కాల్ రికార్డ్ గురించి ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి చేజారుతుండటంతో అక్కడి చేరుకున్న పోలీసులు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దగ్గుపాటి లేరని కార్యాలయ సిబ్బంది సమాధానం ఇవ్వడంతో ఆఫీస్ ముందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు బైఠాయించారు. 'తన కట్టె కాలే వరకు టీడీపీతోనే ఉంటానని ఎన్టీఆర్ గతంలోనే చెప్పారు. టీడీపీకి ఎప్పుడు అవసరం వచ్చినా పని చేస్తానన్నారు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ఎందుకు అలా దూషించారో చెప్పాలి. మేము కూడా ఓట్లు వేస్తేనే మీరు ఎమ్మెల్యే అయ్యారు. నాలుగు గోడల మధ్య కాదు.. ఎన్టీఆర్ అభిమానుల ముందుకొచ్చి క్షమాపణ చెప్పాలి' అంటూ జూనియర్ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక..

# రేపు ఢిల్లీకి చంద్రబాబు

**అనంతపురం,ఆగస్టు 17 (నినాదం) :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీకి పయనం కాబోతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కాబోతున్నారు. ఆదివారం జరిగే పార్లమెంటరీ బోర్డు భేటీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బీజేపీ ఖరారు చేయబోతోంది. సోమవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీకి పయనం కాబోతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరుకాబోతున్నారు. ఆదివారం జరిగే పార్లమెంటరీ బోర్డు భేటీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బీజేపీ ఖరారు చేయబోతోంది. అనంతరం అధికారికంగా అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం కనబడుతోంది. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఈనెల 21న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, కీలక నేతలు హాజరు కాబోతున్నారు. ఆ కార్యక్రమానికి ముందుగా 20వ తేదీన ఎన్డీఏ నేతలు భేటీ కాబోతున్నారు. ఎన్డీఏ నేతల భేటీ, ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకాబోతున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులతో కూడా చర్చించనున్నారు.

# మొగల్ విస్తరణను అడ్డుకున్న వీరుడు పాపన్న

ఛత్రపతి శివాజీ సమకాలికుడు, మొగలాయి పాలకులను ఎదిరించిన ధీరుడు, సమర్థ నాయకుడు, పాలకుడు, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక, బహుజన హృదయ విజేత సర్దార్ సర్వాయి పాపన్న. శివాజీ, ముస్లింల పాలనా అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణలో ముస్లింల పాలనా అంతానికి పోరాడాడు. శివాజీకి పాపన్న ఏ మాత్రం తక్కువ కాదు. దక్షిణ భారత దేశంలో మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకున్న తొలి యోధుడు పాపన్నే. యావత్ భారత దేశాన్ని, దాదాపు ఆనాటి భారత రాజులు అందరినీ ఓడించిన ఔరంగ జేబు మాత్రం పాపన్న ముందు తల దించుకున్నాడు. మళ్లీ అదే మొగల్ చక్రవర్తి తర్వాత వచ్చిన బహదూర్ షా తో సన్మానం చేయించుకున్న పోరాట యోధుడు సర్దార్ పాపన్న. అత్యంత క్రూరులు, భయంకరమైన మొగల్ సుల్తాన్లనే కాదు, గోల్కొండ సేనాధిపతులను, గవర్నర్ లనే ఎదిరించి నిలబడి, వారి దౌర్జన్యాలను, అక్రమాలను ప్రశ్నించాడు. బహుజనుల ఐక్యతతో రాజ్యాధికారం సంపాదించ వచ్చునని నిరూపించాడు. పూలే కంటే ముందే సామాజిక న్యాయాన్ని ప్రపంచానికి అందించాడు. బలహీన కుటుంబంలో వర్గ పుట్టి 17 వ శతాబ్దిలోనే తెలంగాణ గడ్డపై పోరుబాట పట్టి, రాచరిక పునాదులను కదిలించిన ధీరోధాత్తుడు సర్వాయి పాపన్న. పాపన్న సామాన్య గీత కార్మికుడు. తన మిత్రుడి మీద కాలు లేపిన నిజాం సైనికుడిని తన వద్ద ఉన్న గీత కత్తితో తల నరికిన ధీరుడు పాపన్న. తర్వాత తన మీద దాడికి వచ్చిన 10 మంది సైనికుల్ని మట్టుపెట్టి వాళ్ళ గుర్రాలను తీసుకొని కొంతమంది మిత్రులతో, దౌర్జన్యం చేస్తున్న నిజాం సైనికులని నరకటం మొదలు పెట్టాడు. అలా 1687 –1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటి కొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ధూల్మిట్ట శాసనం ప్రకారం ఆగస్టు 18, 1650 నాడు పాపయ్య, గౌడ్ కులంలో సర్వాయి పాపన్న నేటి వరంగల్ జిల్లా, జనగాం మండలం ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి ధర్మన్నగౌడ్ ను చుట్టు పక్కల వారు గౌరవంతో (ధర్మన్న దొర అనేవారు. తండ్రి చిన్నతనం లోనే చనిపోగా, తల్లి సర్వమ్మ కోరిక అతన్ని



మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు, దూదేకుల పీర్ మహ్మద్, కొత్వాల్ మీర్ సాహెబ్ తో గెరిల్లా సైన్యాన్ని తయారు చేశాడు. అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేశాడు. సంపదను బహుజన పేదలకు పంచాడు. గడీల్లో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించాడు. బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించాడు. తల్లి సర్వమ్మ పెంపకంలో గారాబంగా పెరిగాడు. పాపన్న వంశం శైవ మతస్థులు కాగా, యుక్త వయసు వచ్చే నాటికి క్రమ క్రమంగా వ్యతిరేకించాడు. గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణ లోకి రాగా, తురుష్క సైనికులు వివిధ పన్నులు, శిస్తులను ప్రజలను హింసలకు, ఇబ్బందులకు గురిచేస్తూ, కులాల, మతాల పేర్లతో పీడించి వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటి చెట్లకు పన్ను వేశారు. తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్లేదారిలో, పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో, కల్లు తాగి డబ్బులు ఇవ్వకపోగా, పాపన్న స్నేహితుడు ఒకరు ధనరాసులు ఉన్నా, కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా అని సరసంగా అన్నాడు. తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసిన ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించే గీత కత్తి, మారు కత్తిలో ప్రాణ స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తిన సైనికున్ని మెడ నరికాడు, మిగతా సైనికులు తన మీదికి రాగా, బలవంతుడైన పాపన్న వారిని కూడా హత మార్చాడు. మెల్లగా తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు. పాపన్న, అతని స్నేహితులతో కలసి తిరుగు బాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగు బాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చు కున్నాడు. యుద్ధ విద్యలు నేర్చు కున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ఏరియాలో మారు మ్రోగింది. యువకులు పెద్ద సంఖ్యలో పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్ధ విద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3 వేల మందిని సొంతంగా సైనికులుగా సమకూర్చు కున్నాడు. బహదూర్ షా గోల్కొండ కోట ముట్టడి చేయడానికి అనేక వేల మంది బలగాలను పంపగా, మార్చి 1710 వరకు కొనసాగిన సుదీర్ఘమైన యుద్ధం జరుగుచున్న రోజుల్లోనే ఓ రాత్రి పాపన్న బావమరిది చేత పట్టుబడ్డాడు. కొద్ది రోజుల తరువాత హతమార్చ బడ్డాడు. తలను నరికి బహదూర్ షాకు బహుమానంగా పంపారు. మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడ దీశారు. పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఆయన అనేక ప్రజామోద యోగ్య పనులు చేశాడు. ఆయన రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవాడు. తాటికొండలో చెక్ డాం నిర్మించాడు. ఎల్లమ్మకు పరమ భక్తుడై, హుజురాబాద్ లో ఎల్లమ్మగుడి కట్టించాడు. పాపన్న గొప్పతనాన్ని తెలుసుకున్న బ్రిటిష్ వారు లండన్ మ్యూజియంలో ఆయన ఫోటోను పెట్టుకున్నారు. ఆదిలాబాదు జిల్లా, నిర్మల్లో 2012 జూలై 30 నాడు సర్వాయి పాపన్న విగ్రహం ప్రతిష్ఠించ బడింది. 2012 ఆగస్టు 18 నాడు కరీంనగర్ జిల్లా సర్వాయిపేట గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహం నాటి కరీంనగర్ లోకసభ సభ్యుడు పొన్నం ప్రభాకర్ చే ఆవిష్కరించ బడింది. ఇటీవలి కాలంలో పాపన్న గొప్పతనానికి క్రమంగా గుర్తింపు వస్తోంది. తెలంగాణ ప్రాంతంలో పరాయి పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా, అన్యాయానికి ధిక్కారంగా, ఆత్మగౌరవ నినాదంతో అధికారం చేపట్టిన తెరాస ప్రభుత్వ హయాంలో సర్దార్ పాపన్నకు సముచిత స్థానం, గౌరవం కల్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## ...మణిపూసలు...

తెలుగుభాష గొప్పదనం
తెలుసుకున్న మనిషి ఘనం
తెలుగు పలుకుట నేర్చుకో
తెలుగే మనకున్న ధనం!

అమ్మ చేతి కమ్మదనం
మాతృభాష గొప్పదనం
మరచిపోయినట్టివాంది
కాదు చూడు మంచిగుణం!

అమ్మంటే ఓంకారం
నాన్నంటే మమకారం
ఎవరేమి యనుకున్న
వద్దురా అహంకారం!

పెద్దలంటే భక్తి
తెలుపురా నీ శక్తి
గర్వము విడిచి బ్రతికితే
నీకు దొరుకును ముక్తి!

కలముచేత పట్టినాడు
కవితలెన్నో రాశాడు
జనుల ప్రగతికొరకు సుకవి
రచనలెన్నో చేశాడు!

కష్టం కష్టం కష్టం
జీవితముకేల నష్టం
కష్టం విలువ తెలుసుకో
కష్టపడక రాదు సుఖం!

స్త్రీలనిన అబలలు కాదు
స్త్రీలు లేక జగతి లేదు
స్త్రీలను అలుసుగ చూడకు
స్త్రీలె ఈ సృష్టికి పాదు!

చేయి చేయి కలిపేద్దాం
అధర్మాన్ని ఎదురిద్దాం
అందరి మంచినాశించి
చెడు మార్గం వదిలేద్దాం!

చదువు విలువను తెలుసుకో
నీ జ్ఞానాన్ని పెంచుకో
అనుకున్నది సాధించి
నీ జీవితం మార్చుకో!

చెట్లనెన్నో పెంచుదాం
పచ్చదనాన్ని పంచుదాం
కాలుష్యాన్ని తరిమేసి
సంతసంబుగ బ్రతుకుదాం!

అక్షరాలను నేర్చుదాం
అంధకారం తరుముదాం
తలరాతను మార్చు శక్తి
చదువుకుందని చాటుదాం!



**కె. ఆనంద్**
ఎం.ఎ. తెలుగు, ప్రథమ సంవత్సరం
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

# బొమ్మలతో జీవిత ప్రవాహమే... తిమ్మిరి బిళ్ళలు తొడపాశాలు

అప్పుడెప్పుడో 1981లో అలిశెట్టి ప్రభాకర్ "చురకలు" అన్నాడు. ఇప్పటికీ అవి చురుక్కుమంటూనే ఉంటాయి. మళ్లీ 2025 లో వీళ్లు "జువ్వలు" అంటున్నారు. జీవితం అనేది ఒక నదీ ప్రవాహం వంటిది. మనం ఏం చేసినా చేయకున్నా అది సాగుతూనే ఉంటుంది. కానీ ఆ నదీ ప్రవాహాన్ని జీవ భరితం చేయాలంటే అక్కడక్కడ మలుపులు మధ్య మధ్యలో బండరాళ్లు ఎత్తుపల్లాలు, జలపాతాలు అవసరం. అలాగే జీవిత ప్రవాహాన్ని జీవ భరితం చేయాలంటే ప్రతిస్పందించడం ముఖ్యం. కొండ మీద కోతిలా కూర్చుంటే ఒరిగేది ఏమీ లేదు. ఆకలికి, నిద్రకి, సెక్స్ కి ఎలా అయితే స్పందిస్తామో అంతే సహజంగా సమాజంలోని సమస్యల గురించి కూడా కొంత స్పందించగలగాలి. అప్పుడే జీవిత ప్రవాహం జీవ భరితమవుతుంది. "ఇటు నేను" జువ్వలో "పూల గురించి మీరు రాయండి ఎండుటాకుల గురించి నేను రాస్తాను" ఎండుటాకుల మీద నున్నుని పూల వాసన చూసే మనుషులున్నంత వరకు పూల పరిణామం లో ఎండుటాకుల పాత్రకు గుర్తింపే ఉండదు. దానికై పూనుకునే ఆలోచన ఈ జువ్వలోని ధిక్కారస్వరం. "రెండో జువ్వ" 50 ఏళ్ల వయసులో 2011లో అప్పుడెప్పుడో శ్రీకృష్ణదేవ రాయలు మహాత్మునిగా పేర్కొన్న "గోసంగి" (తెగ) గోసను దీర్ఘ కావ్యంగా మలచిన ఎండ్లూరి గుర్తొచ్చారు. ఈ మాలోడు, మాదిగోడు, తురుకోడు లాంటి పేర్లు ఎంతలా ఏ ప్రయోజనం ఆశించి జనాల్లో ఉన్నాయో గాని ఇప్పటికీ ప్యాంటు కొద్దిగా పైకి ఉంటే "ఏందది తురుకోన్లెక్క" అంటూ ఉంటారు పల్లెల్లో ఎందుకో నాకు అర్థం కాదు."ఆరో జువ్వ" తాడిపత్రి వెళ్లి పెన్నా నదిని చూసొచ్చాను, జీవం కోసం కొట్టుమిట్టాడుతున్న నదికి పోలిక తీసుకున్న విధానం నాకు నచ్చింది. "ఏడో జువ్వ"కు నా సమాధానం "సెటిల్ అవ్వడం" కార్డు తీసాక కూడా "నెరిసిన జుట్టుకు రంగేయడం ఎలా?" కార్డు కోసం వెతుకుతుందే తప్ప ఆ చిలక ఎగరదేమో? "పద్దెనిమిదో జువ్వ" కన్వీనియన్స్ కంఫం కన్నింగ్ మైండ్ అంటాను నేను. అవసరం తప్పనిసరి అయితే ప్రతిదీ పవిత్రమే అంటూ గీతలన్నీ చర్మాలకే అనే "మెట్ల" మాట బాగుంది. "ఇరవై ఒకటో జువ్వ" "ప్రపంచం కోరుకునే మర్యాద చేతులు కట్టుకోవడం" అనే వ్యంగ్యాస్త్రం నేను చూసిన చాలామంది పెద్దలకే వర్తిస్తుంది. "ఇరవై రెండో జువ్వ" గెలిచి మంచి పనే చేశావు. నీ జువ్వల చేత ఎక్కడికి కదలలేని బండరాళ్లకు జీవ సౌందర్యాన్ని వినిపించే జువ్వల జలపాతంగా పరిణమించు. "ఇరవై తొమ్మిదో జువ్వ" సంవత్సరం నర క్రితం ఈ బిళ్ళ ఒకటి ఉందని తెలిసింది.




ప్రకృతిని ఆపేసి సంపాదించేంత గొప్పదా ఆ పూజాఫలం.శరత్ వాక్యం (.) చివర పెట్టినా దాన్ని (?) ఇలానే చదవగలిగాను. "ముప్పై ఐదో జువ్వ""చుట్టూరా క్రూర మృగాలు మధ్యలో బిక్కచిక్కిన లేడి పిల్ల" అన్న ప్రభాకర్ గారి చురక గుర్తొచ్చింది. వాళ్ళు పెంచాలా? వీళ్లు పెరగాలా? "అరవైయో జువ్వ" "కరికులం" లేని లక్షణాలతో ఉన్నత స్థానాల్లో ఉండడం వీరి నుండే నేర్చుకుందేమో! మరి ఆ సమాజం. "అరవై ఏడో జువ్వ" పెద్దయ్యాకే తెలిసింది ఆయన బాల్యంలోనే కాదు నా బాల్యంలో కూడా ఆయనే అణగారిన వాడిగా అణిచివేయబడ్డాడని. జువ్వలన్నీ వెలిగి కళ్ళల్లో ప్రతిఫలించాయి. గుండెను చేరాయి. కొన్ని నవ్వునూ ఇచ్చాయి. కానీ ఒక్కటే అసంతృప్తి అసంతృప్తి కాదు వేరే మాటేది దొరకలేదు. పేజీల్లో చాలా భాగం ఖాళీగా ఉండడం నాకు నచ్చలేదు. బొమ్మలు:.స్కూల్లో చిన్నప్పుడు చెప్పేవారు కదా ఈ బొమ్మ చూసి ఏం జరుగుతుందో చెప్పండి అని అలా అనిపించింది ఈ బొమ్మలు చూస్తుంటే. రాస్తే ప్రతి బొమ్మకి మరో జువ్వ తయారవుతుంది. అలా ఉన్నాయి ఈ బొమ్మలు. పుస్తకం మొదటి పేజీలో అన్నట్లు పిల్లలకు చందమామ అనే మాట పూర్తిస్థాయి సార్థకత నందింది. "రెండవ బొమ్మ" మాలోడు, మాదిగోడు ఎవడైనా సరే అవసరం మనదైతే అంటినా అంటూ లేదు. "ఏడవ బొమ్మ" చిలక పలుకులు= ఇక్కడికి రాకండి ఇందులో మూడే ముక్కలు ఉన్నాయి."పదైదో బొమ్మ" జీవితపు తోపుడు బండి వెళ్ళిపోతుంది ఓ నవ్వు నవ్వేద్దాం. "ఇరవైయవ బొమ్మ" రండి! నేడే చూడండి మనిషి అంతం వరకు ఆగక సాగే మల్టీ స్టారర్."ఇరవై ఒకటో బొమ్మ" మనిషిని నడిపేవి రక్త మాంసాలు, గుండెచప్పుడు కాదు సంప్రదాయపు కట్టుబాట్లు అద్దెకు తెచ్చుకున్న వినయం. "నలభై రెండో బొమ్మ" బలి ఇవ్వకపోతే కోడిదేవర కన్నెర్రజేస్తది. "నలభై నాలుగో బొమ్మ" దీనికో కాలమంటూ లేదు పూత లేదు కాపు మాత్రం తగ్గేదే లేదు. పండిన చెట్టుకే రాళ్ల దెబ్బలు అనే మాట అబద్ధం.ఇలా బొమ్మలన్నింటికీ రాస్తూ పోతే "ఒక పబ్లికేషన్స్" కి మళ్ళీ ఒక పని పెరుగుద్ది. అందుకే ఆపేస్తున్న ఏదేమైనా "రచన ఓ పెద్ద రాజకీయ చర్య" అనే వెనక పెట్టుకున్న మీ ముందుమాటకు నా సలాం. ఆలోచనాస్త్రాలు వదిలిన శరత్, మెట్లలకు వాటిని బొమ్మలచే పదును పెట్టిన చరణ్ కు నా అభినందనలు.

**రంజిత్...**
**ఎం. ఏ రెండవ సంవత్సరం,**
**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం.**

### అంతరిక్షంలో జాతీయ జెండా

# ఎగురవేయాలి యువభారతం !

భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు, భౌతిక శాస్త్రవేత్త, అంతరిక్ష పరిశోధకులు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జన్మదినం 12 ఆగష్టు నుంచి 18 ఆగష్టు వరకు దేశవ్యాప్తంగా "భారత అంతరిక్ష వారోత్సవాలు" లేదా "ఇండియా స్పేస్ వీక్" సంబరాలను నిర్వహించడం ప్రతి ఏట ఆనవాయితీగా మారింది. 2025 భారత అంతరిక్ష వారేత్సవాలకు ఇతివృత్తంగా "అంతరిక్ష విజ్ఞానం – ఆవిష్కరణలు 2025" అను అంశాన్ని తీసుకొని పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతరిక్ష శాస్త్రం, ఆవిష్కరణలు, ఉపగ్రహాల విజయవంతమైన ప్రయోగాలు, వివిధ గ్రహాలకు భారతీయ వ్యోమగాములను లేదా "వ్యోమొనాట్స్"ను పంపించడం, ప్రజాహిత పరిశోధనలు కొనసాగించడం, యువతలో అంతరిక్ష ప్రయోగాల్లో అవగాహన కల్పిస్తూ వారిని అంతరిక్ష రంగంలోకి ఆకర్షించడం, అంతరిక్ష టెక్నాలజీ వైపు యువతను ఆకర్షించడం, దేశ అంతరిక్ష ప్రతిభను ప్రపంచ దేశాల ముందు సగర్వంగా నిలపడం, పలు రకాల అంతరిక్ష సంబంధ అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలను వారం రోజుల పాటు నిర్వహస్తున్నారు.

**భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రయోగాల ఘన చరిత్ర:**

1963లో తొలి భారత అంతరిక్ష ప్రయోగంగా రాకెట్ లాంచ్‌ను తుంబా అంతరిక్ష కేంద్రం, కేరళ నుంచి తొలి రాకెట్ ప్రయోగించడంతో అంతరిక్ష రంగంలో కార్యక్రమాలకు బీజాలు పడ్డాయి. 1980 – 1990ల్లో ఎస్ఎల్వి, ఇన్సాట్ శ్రేణి సాటలైట్ లాంచింగ్ వెహికిల్స్ ప్రయోగించడంతో దేశ కమ్యూనికేషన్స్, వాతావరణ హెచ్చరికలు, నీటి వనరుల అన్వేషణలు లాంటి ప్రయోగ ఫలితాలతో దేశ వ్యవసాయం, నీటి వనరుల అభివృద్ధి, విపత్తు నివారణ లాంటి అంశాలకు మార్గం సుగమం అయ్యింది. 2017లో ఒకే పిఎస్ఎల్వి–సి37 ప్రయోగంలో 104 ఉపగ్రహాలను అంతరిక్ష కక్షలో విజయవంతంగా చేర్చి చరిత్ర సృష్టించింది మన ఇస్రో. 2008లో చంద్రయాన్–1తో చంద్రుడిపై నీటి ఉనికిని నిర్ధారించడం, 2014లో మంగళ్‌యాన్ ద్వారా "మార్స్"కు చేరడం, 2023లో చంద్రయాన్–3 ప్రయోగంతో చంద్రుడిపై ప్రయోగాలు చేయడం, 2024లో రెండు అంతరిక్ష ఉపగ్రహాలను అనుసంధానం లేదా "డాకింగ్"ను పూర్తి చేయడం జరిగింది. ఇటీవల భారత్‌కు చెందిన వ్యోమగామి శుభాంష్ శుక్లా 18 రోజులు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు చేసి సురక్షితంగా తిరిగి రావడం ఒక అద్భుత అంతరిక్ష ఘట్టంగా చరిత్రలో చెరగని ముద్రను వేసింది. రానున్న సంవత్సరాల్లో చంద్రమండలానికి భారతీయ వ్యోమగాములను పంపడం, భూమికి దగ్గరగా "భారతీయ అంతరిక్ష కేంద్రం"ను ఏర్పాటు చేయడంతో పాటు 250కి పైగా ప్రైవేట్ సంస్థల ద్వారా అంతరిక్ష సాంకేతిక ప్రయోగాలను కొనసాగించడానికి పటిష్ట ప్రణాళికలు వేయడంలో ఇస్రో దృష్టిని కేంద్రీకరించడం హర్షదాయకం.

**జాతీయ స్థాయిలో యువతకను అంతరిక్ష శాస్త్రం వైపు ఆకర్షించడం:**

నేటి భారతీయ యువశక్తిని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించాలనే ఏకైక లక్ష్యంతో ఈ వారోత్సవాల్లో పలు పోటీలను నిర్వహించి పెద్ద ఎత్తున బహుమతులు అందించడానికి వేసిన ప్రణాళికలను అమలు చేయడం జరుగుతోంది. నేటి పాఠశాల, కళాశాలల యువతను "ఎస్‌టిఈఎం" లేదా "స్టెమ్" రంగం వైపు ఆకర్షించి అంతరిక్ష రంగానికి మరింత ఊపును తేవాలని కలలు కంటున్నది మన అంతరిక్ష సంస్థ ఇస్రో. భారత అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా 1,000 కన్న ఎక్కువ విద్యా సంస్థల్లో వ్యాస రచన, వక్తృత్వం, పేయింటింగ్, డ్రాయింగ్, కలరింగ్, అంతరిక్ష డ్రెస్‌ల వేషధారణ, స్పేస్ సూట్ ఫ్యాషన్ షోలు, ఇస్రో వ్యవస్థాపక దినం, స్పేస్ టెక్నాలజీ లాంటి అంశాల్లో పలు పోటీలను నిర్వహిస్తున్నారు. వివిధ ఉన్నత విద్యా సంస్థల్లో అంతరిక్ష విద్యను ప్రారంభించడంతో పాటు యువతను ఆకర్షించి రేపటి అద్భుత అంతరిక్ష పరిశోధకులుగా తయారు చేయడం, పాలసీల రూపకల్పన, రేపటి తరానికి అంతరిక్ష చదువుల దారిని చూపడం నిరంతరం జరగాలని తెలపడానికి ఈ వారోత్సవాలను వేదికగా చేసుకోవడం గమనిస్తున్నాం. భారత అంతరిక్ష వారోత్సవాల సాక్షిగా రేపటి అంతరిక్ష పరిశోధనలకు భారత యువత ఊతం ఇవ్వాలని, యువశక్తి ఇంధనంతో అంతరిక్ష కక్షలోకి భారత ఉపగ్రహాలను పంపాలని, నేటి యువభారతం రేపటి అంతరిక్ష శాస్త్రవేత్తలుగా రూపాంతరం చెందాలని ఆశిద్దాం. రేపటి రోజున పలు గ్రహాలు, ఉపగ్రహాల ఉపరితలంపై భారతీయుల అడుగులు పడాలని కోరుకుందాం, నేటి బాలలను ఆ దిశగా నడిచి భరతమాత పేరును విశ్వవ్యాప్తం చేద్దాం, మరో అంతరిక్ష చరిత్రను రాద్దాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700038**

# నిజాంకు తల ఒగ్గని వీర వనిత ఆది లక్ష్మి దేవమ్మ

తమ ఆత్మగౌరవం నిలబెట్టు కోవడం కోసం, పరంపరానుగత హక్కు కోసం, జీవించే హక్కు కోసం ఎందరో సుదీర్ఘంగా సాగిన స్వాతంత్ర్య సమరంలో అసామాన్య రీతిలో పాలు పంచుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి ఎంతో మంది వీరవనితలు సైతం తామూ తక్కువేమీ కాదని నిరూపించారు. అలాగే నిజాం వ్యతిరేక పోరాటం లోనూ భాగస్వాములు అయిన వారిలో వీర వనిత లు కూడా ఉన్నారు. చరిత్ర పుటల్లో చోటు దక్కించు కున్నారు. అలాంటి వీర వనితలలో గద్వాల సంస్థానాధీశురాలు మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ అగ్ర భాగాన నిలిచింది. ముష్టిపల్లి ఇంటిపేరు కలిగిన గద్వాల సంస్థానా ధీశులు పాకనాటి రెడ్లు కాగా, వారి ప్రథమ రాజధాని రాజపత్రాల్లో కేశవనగరంగా పేర్కొన బడిన పూడూరు. వీరు గధ, వాలు అనే ఆయుధాలను ఉపయో గించి శత్రువులపై విజయం సాధించడం వలన వీరు నిర్మించిన నగరానికి గదవాలు అనే పేరు వచ్చింది. అనంతరం గద్వాలగా వ్యవహరించ బడుతున్నట్లు చరిత్ర కారుల భావన.. గద్వాల సంస్థానానికి ఆధ్యుడు పెద్ద సోమ భూపాల్ (సోమనాద్రి). గద్వాల సంస్థానాన్ని పరిపాలించిన చివరి పాలకురాలు మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ. వాస్తవానికి గద్వాల్ సంస్థాన పాలకులు హైదరాబాద్ నిజాంకు సామంతులు. సంస్థానం ఒకప్పుడు రాయ చూరు జిల్లాలో భాగంగా ఉండేది. తర్వాత అవిభక్త మహబూబ్ నగర్, ఇప్పుడు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల్ . జిల్లాలోని కోటల న్నిటి లోకి ప్రసిద్ధిచెందిన గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు అలియాస్ నల్ల సోమనాద్రి సా.శ.1662లో కృష్ణా నది తీరాన గద్వాల కోట నిర్మించి తుంగభద్రకు దక్షిణాన రాజ్యాన్ని బనగానపల్లె, ఆదోని, సిరివెళ్ల, నంద్యాల, సిద్ధాపురం, ఆత్మకూరు, అహోబిళం, కర్నూలు మొదలైన ప్రాంతాలకు విస్తరింప జేశాడు. ఈ సంస్థానం కింద 103 పెద్ద గ్రామాలు, 26 జాగీరులు ఉండేవి. ఇదే కోటలో చెన్నకేశవ స్వామి దేవాల యాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. సంస్థానపు వీర వనిత మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ విగ్రహాన్ని కూడా ఇటీవలి కాలంలో ఏర్పాటు చేశారు. కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత గద్వాల సంస్థానా ధీశులు బహుమనీ సామ్రాజ్యం సామంతులు అయ్యారు. వంశ చరిత్ర ప్రకారం గద్వాలను పెద్ద వీరారెడ్డి, పెద్దన్న భూపాలుడు, సర్గారెడ్డి, వీరారెడ్డి, కుమార వీరారెడ్డి తదితర ప్రముఖ సంస్థానా ధీశులు పరిపాలిం చారు.1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశుల ఆధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానాల రద్దు తరువాత ప్రభుత్వ పరమైంది. ఇక అసలు విషయానికి వస్తే...మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి. రాజా చిన సీతారామభూపాలుని భార్య. ఆయన అనంతరం 1946 నుండి 1949 వరకు పాలన కొనసాగించింది. ఆమె సంస్థానపు చివరి పాలకురాలు కూడా. నిజాం నవాబును ఎదురించిన వీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది. సీతారామ భూపాలునికి సంతానం లేక పోవడంచే నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలుపుకుంటే, రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకున్న వీరనారి. 1947లో నిజాం పాలనలో గద్వాల సంస్థానానికి ఆది లక్ష్మీ దేవమ్మ సామంత రాణి. ఆమె హైదరాబాద్ రాష్ట్రాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వం లోని దళాలకు సహాయం చేసి, ఆ దళాలు గద్వాల్ మీదుగా హైదరాబాద్ రాష్ట్రంలోకి ప్రవేశించేలా చేసింది. అలా1663లో రాజా పెద సోమభూపాలుడి పాలనతో ప్రారంభమైన గద్వాల సంస్థానపు పాలన 1949లో మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ పాలనతో ముగిసింది. గద్వాల సంస్థానాధీశులు సాహితీ ప్రియులు. కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానా ధీశులు బహుమతు లను కూడా అంద జేసేవారు. సుమారు నాలుగు శతాబ్దా లుగా గద్వాల సంస్థానా ధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి రాజు సీతారాం భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశ పెట్టాడు. ఆయన వారసులు నేటికికూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు. 1949 లో సంస్థానాల, జాగీర్దా రుల పాలనలు రద్దు కావటంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రాత్మక గద్వాల కోటను ప్రభుత్వ పరం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్ట మొదటి డిగ్రీ కళాశాలను ఈ కోటలోపల ఏర్పాటు చేసింది. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల. మహా రాణి ఆది లక్ష్మి దేవమ్మ 1953 ఆగస్టు 18న మరణించింది.

### స్నేహం, ప్రేమ, సహజీవనానికి ప్రతీక

# జంటల దినోత్సవం ప్రాముఖ్యత

ప్రతి సంవత్సరం ఆగస్టు 18న ప్రపంచ వ్యాప్తంగా జాతీయ జంటల దినోత్సవం (National Couples Day)ను జరుపు కుంటారు. ఇది ప్రభుత్వ అధికారిక పండుగ కాకపోయినా, అనుబంధం, ప్రేమ, పరస్పర సహకారం అనే విలువలకు అంకితమైన రోజు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, జీవిత భాగస్వాములు, ప్రేమికులు, నిశ్చితార్థితులు లేదా డేటింగ్‌లో ఉన్న జంటలు ఒకరినొకరు గుర్తు చేసుకుని కృతజ్ఞతలు తెలుపుకోవడం, బిజీగా మారిపోయిన రోజువారీ జీవితం లోనూ కొంత సమయం కేటాయించుకొని తమ బంధాన్ని బలపరచు కోవడం. ఆధునిక జీవన శైలిలో సంబంధాలు యంత్ర ప్రాయంగా మారిపోతున్న తరుణంలో, ఈ రోజు ఒకరికి ఒకరు సమయాన్ని, శ్రద్ధను అంకితం చేయాలని గుర్తుచేసే ఒక మధురమైన అవకాశమై నిలుస్తోంది. జాతీయ జంటల దినోత్సవం అనేది చరిత్ర పరంగా కొత్తగానే వెలుగులోకి వచ్చింది. 2010లలో అమెరికాలోని కొన్ని సంస్థలు తమ ఉత్పత్తులను ప్రచారం చేయడం కోసం ఈ రోజును ప్రవేశపెట్టినట్లు సమాచారం ఉంది. కానీ వాణిజ్య ఉద్దేశ్యంతో మొదలైన ఈ ఆచారం, క్రమంగా ప్రేమను, బంధాన్ని, సహజీవనాన్ని గౌరవించే ప్రత్యేకమైన పండుగగా మారిపోయింది. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో ఇది ఒక ప్రజా వేడుకగా స్థిరపడింది. నేడు అమెరికా సహా యూరప్, ఆసియా, భారతదేశం వంటి అనేక దేశాల్లో జంటలు ఈ రోజును ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఒక ఆన్‌లైన్ సర్వే ప్రకారం, అమెరికాలో వివాహితులలో దాదాపు 62 శాతం మంది ఆగస్టు 18న తమ జీవిత భాగస్వామితో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని, డేటింగ్‌లో ఉన్న యువ జంటలలో 70 శాతం మంది చిన్న చిన్న బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారని తేలింది. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ కింద లక్షలాది పోస్టులు ఆ రోజున వెలువడు తుంటాయి. ఈ గణాంకాలు ఈ రోజు ప్రాచుర్యం ఎలా విస్తరించిందో స్పష్టంగా తెలియ జేస్తాయి. ప్రతీ సంబంధం పరస్పర విశ్వాసం, గౌరవం, సహనం అనే మూలాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఆధునిక జీవన విధానం, వృత్తి ఒత్తిళ్లు, నగరీకరణ వేగం వల్ల జంటలు ఒకరితో ఒకరు నాణ్యమైన సమయం గడపలేక పోతున్నారు. ఫలితంగా సంబంధాలలో దూరం పెరగడం, అపార్థాలు రావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో జంటల దినోత్సవం ఒక ప్రత్యేకమైన విరామాన్ని కలిగిస్తూ, ప్రేమను మళ్లీ పునరుద్ధరించుకునే క్షణాన్ని అందిస్తుంది. ఒక ప్రత్యేక భోజనం, కలిసి సినిమా చూడడం, ఒక లేఖ రాయడం, చిన్న బహుమతి



ఇవ్వడం వంటి సాధారణ చర్యలే సంబంధాలను గాఢతరం చేస్తాయి. సోషల్ మీడియా వేదికలపై జంటలు తమ ఫోటోలు, జ్ఞాపకాలు, ప్రేమ సందేశాలను పంచుకోవడం ద్వారా ఈ రోజుకు ఒక ఆధునిక రూపు వచ్చింది. మానసిక, సామాజిక కోణాల్లో ఈ దినోత్సవం ప్రాముఖ్యత ఎంతో విశేషం. పరిశోధనలు చెబుతున్నట్లు సుస్థిరమైన ప్రేమ బంధంలో ఉన్నవారు ఒత్తిడి తక్కువగా అనుభవిస్తారు, ఆరోగ్య పరంగా మెరుగ్గా ఉంటారు. అమెరికాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రేమతో నిండిన స్థిరమైన బంధాలలో ఉన్న వ్యక్తులలో గుండె సంబంధ వ్యాధులు తక్కువగా వస్తాయని తేలింది. అలాగే సంతోషకరమైన దాంపత్యం పిల్లలపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. కుటుంబాలు సమాజానికి పునాది అని పరిగణిస్తే, జంటల మధ్య బంధం బలపడడం సమాజంలో స్థిరత్వం, ఐక్యత, మానవతా విలువలకు దోహదం చేస్తుంది. జాతీయ జంటల దినోత్సవం వివాహితులకు మాత్రమే పరిమితం కాదు. ప్రేమలో ఉన్న వారు, నిశ్చితార్థితులు, డేటింగ్‌లో ఉన్నవారు, ఒకరిని మరొకరు ఆప్యాయంగా భావించే ఏ ఇద్దరు వ్యక్తులైనా ఈ రోజును జరుపుకోవచ్చు. ఇది ఒక పండుగ మాత్రమే కాదు, ఒకరికి ఒకరు విలువనిచ్చే, గౌరవించే క్షణం. చిన్న చిన్న చర్యలు ఒక పూల బొకే, ఒక ఆప్యాయమైన ఆలింగనం, ఒక మధురమైన జ్ఞాపకం ఇవన్నీ బంధాన్ని మరింత అద్భుతంగా మార్చగలవు. ఆగస్టు 18, జాతీయ జంటల దినోత్సవం, ప్రేమను గౌరవించుకునే రోజు, అనుబంధాన్ని బలపరచుకునే రోజు, జీవితాన్ని మరింత సార్థకంగా మార్చుకునే రోజు. ఒకరికొకరు అంకితభావంతో ఉన్న జంటలు, తమ బంధాన్ని మరింత దృఢపరచు కోవాలని గుర్తుచేసే ఈ వేడుక, ఆధునిక సమాజంలో ప్రేమకు ప్రతీకగా నిలిచిపోయింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్..9440595494**

# విటమిన్-డి లోపం ప్రమాదకరం !

ముఖ్యమైన విటమిన్లలో విటమిన్–డి కూడా ఒకటి. విటమిన్–డికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఉదయం వేళల్లో మన శరీరంపై పడే సూర్యరశ్మి వల్ల మన దేహంలో విటమిన్–డి తయారు చేయబడుతుంది. అందువల్లనే విటమిన్–డిని "సూర్యరశ్మి విటమిన్ లేదా సన్‌షైన్ విటమిన్" అని కూడా పిలుస్తారు. మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాల్లో కూడా విటమిన్–డి ఉంటుంది. విటమిన్–డి మినహా ఇతర విటమిన్లు మాత్రం ఆహారం రూపంలోన శరీరానికి అందుతాయి. వివిధ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం 50 శాతానికి పైగా వ్యక్తుల్లో విటమిన్–డి లోపం ఉన్నట్లు గమనించారు. వానాకాలంలో ఎండలు అధికంగా పడకపోవడంతో పాటు పేదరికం వల్ల విటమిన్–డి కలిగిన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య పెరుగుతున్నట్లు గమనించారు. గ్రామీణ, చిన్న పట్టణాల్లో సహితం విటమిన్–డి లోపం కనిపిస్తున్నట్లు తేల్చారు. ఎండలో పని చేయకపోవడం లేదా బయటకు వెళ్లకపోవడంతో పాటు శరీరాన్ని పూర్తిగా బట్టలతో కప్పివేయడం వల్ల కూడా సూర్యరశ్మి చర్మం మీద పడని కారణంగా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

**వానాకాలంలో విటమిన్-డి లోపం అధికం:** వర్షాకాలంలో వానలు, ముసుర్లు, ఆకాశం మబ్బుపట్టడంతో సూర్యరశ్మి భూతలంపై పడని కారణంగా మన శరీరంలో అవసర విటమిన్–డి అందని కారణంగా పలు అనారోగ్యాలు కలుగుతాయి. సాధారణ ప్రజల్లో అవగాహనలోపం వల్ల కూడా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. విటమిన్–డి లోపం వల్ల అలసట, కండరాల బలహీనత, ఎముకల నొప్పి, ఆందోళన, ఇన్‌ఫెక్షన్స్ పెరగడం, వెన్ను నొప్పి, వ్యాధినిరోధకశక్తి తగ్గడం, కీళ్లు బిగుసుకు పోవడం, కాల్షియం శోషణం తగ్గడంతో ఎముకలు బలహీన పడడం, మానసిక చికాకు పెరగడం (మూడ్ స్వింగ్) లాంటి పలు అనారోగ్యాలు కలుగుతాయి. విటమిన్–డి లోపం తీవ్రం అయినపుడు స్థూలకాయం, ఫైబ్రోసిస్, కిడ్నీ సమస్యలు, కాలేయ సమస్యలు కూడా కలుగుతాయి. విటమిన్–డి లోపం దీర్ఘకాలం పాటు కొనసాగితే సులభంగా ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. విటమిన్–డి లోపం కలిగిన పిల్లల్లో సహితం రికెట్స్ (ఎముకలు మెత్తబడడం, వంకర కాళ్లు) వ్యాధి కనిపిస్తుంది.

**విటమిన్-డి పుష్కలంగా ఉన్న పోషకాహారం - జీవనశైలి మార్పులు:** విటమిన్–డి కలిగిన గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, పాలకూర, సంత్రాలు, మాంసం, టోఫూ, అరటి పండ్లు, సోయా పాలు లాంటి పోషకాహార పదార్థాలను రోజు తీసుకోవడం తప్పనిసరి అని గమనించాలి. 40 ఏండ్లు దాటిన పౌరులు, ముఖ్యంగా మహిళలు విధిగా విటమిన్–డి నిర్ధారణ పరీక్షలను ప్రతి ఏట ఒకసారి అయినా చేయించుకోవాలి. ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య కనీసం 15 నుంచి 30 నిమిషాలు ఎండ శరీరంపై పడే విధంగా జీవనశైలినా మార్చుకోవాలి. వానాకాలంలో ఎండ పడుతున్న వేళల్లో తప్పనిసరిగా ఎండలో గడపడాన్ని మరువరాదు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**






# కాఫీ, టీ తాగితే ఏ భాగం నల్లరంగు మారుతుందో తెలుసా?

నల్లటి చర్మాన్ని ఎవరు ఇష్టపడరుకానీ ఒత్తిడితో కూడిన జీవితం, బిజీ జీవనశైలి కారణంగా చర్మం క్షీణించడం ప్రారంభమవుతుంది. ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన మేకహారకు నల్లటి పెదవులు, పెదాలపై పగుళ్లు, పొడిబారడం వంటి చికిత్సల కోసం వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది.దీని గురించి చర్మవ్యాధి నిపుణులు మాట్లాడుతూ, ధూమపానం, వేడి పానీయాలు అధికంగా తీసుకోవడం ఈ సమస్యలకు ప్రధాన కారణాలుగా వివరించారు. టీ, కాఫీ వంటి వేడి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది. ఇది చర్మంపై, ముఖ్యంగా పెదవులపై ప్రభావం చూపుతుంది. దీని కారణంగా, పెదవులలో తేమ లేకపోవడం జరుగుతుంది. పెదవులు పగుళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.

క్రమంగా వాటిపై నల్లటి వర్ణద్రవ్యం ఏర్పడవచ్చునని వెల్లడించారు.సిగరెట్లలో ఉండే నికోటిన్ కూడా పెదవులు నల్లబడటానికి ఒక ప్రధాన కారణం అని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా ధూమపానం చేసేవారి పెదవులపై నల్లటి వర్ణద్రవ్యం స్పష్టంగా కనిపిస్తుంది. అలాంటి సందర్భాలలో రోగులు ముందుగా ధూమపానం మానేయాలని చెబుతున్నారు. ఇది పెదవుల రంగును ప్రభావితం చేయడమే కాకుండా, మొత్తం చర్మం, ఆరోగ్యానికి కూడా హానికరం. పెదవుల తేమను నిర్వహించడానికి బాధితులు క్రమం తప్పకుండా లిప్ బామ్, మాయిశ్చరైజర్‌ను ఉపయోగించాలని చెప్పారు.దీనితో పాటు, ఇంట్లో లభించే సహజ నివారణలు కూడా ఉపయోగించటం మంచిది. ఇందుకోసం కలబంద జెల్, దేశీ నెయ్యి, కొబ్బరి నూనె వంటి సహజ ఉత్పత్తులు పెదవులను మృదువుగా ఉంచడంలో, వాటి ముదురు రంగును తగ్గించడంలో సహాయపడతాయి. పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.అంతేకాదు.. అలాంటి వారు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే వాటిని ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు చర్మ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. నారింజ, జామ, టమోటాలు, క్యారెట్లు, పాలకూర వంటి ఆహారాలు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడమే కాకుండా, పెదవుల సహజ రంగును కాపాడుకోవడానికి కూడా సహాయపడతాయి.జీవనశైలిలో స్వల్ప మార్పులు చేసుకోవడం, ధూమపానం మానేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెదవులు నల్లబడే సమస్యను నివారించవచ్చని నిపుణులు సూచించారు. ఇప్పటికే ఈ సమస్యతో బాధపడుతున్న వ్యక్తులు వెంటనే స్పెషలిస్ట్ వైద్యుడిని సంప్రదించాలి. తద్వారా సరైన చికిత్స సకాలంలో అందించబడుతుంది.

## ఈ పండు ప్రయోజనాలు అస్సలు ఊహించలేరు..!



కివి పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయం, పేగులు శుభ్రంగా మారుతాయి. ఈ పండ్లను తింటే మన శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది.ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి ఉశపమనం అందిస్తుంది.కివి పండ్లలో యాక్టినైడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలో ఉండే ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయం చేస్తుంది. కివి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని కంట్రోల్ చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది.ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి గుండెను రక్షిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. కివి పండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది.అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు రోజూ ఒక కివి పండును తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. కివి పండ్లలో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తుంది.కివి పండ్లలో విటమిన్ ఇ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది చర్మాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. దీంతో చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. ఫలితంగా చర్మంపై వృద్ధాప్య ఛాయలు రావు. చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది.



## ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే...

నిమ్మరసం ఆరోగ్యానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందని చాలా మంది నమ్ముతారు. బరువు తగ్గించడం నుంచి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు చాలా లాభాలు ఉన్నా..దీన్ని సరైన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగడం శరీరానికి చెడు ఫలితాలు కలిగించే అవకాశం ఉంది.

డాక్టర్ల అభిప్రాయం ప్రకారం.. ఉదయం పొట్టలో ఏమీ లేకుండా నిమ్మరసం తాగితే అందులోని ఆమ్ల పదార్థాలు ఎముకలలోని ఖనిజాలపై ప్రభావం చూపుతాయి. దీని వల్ల ఏముకల బలం తగ్గి వయసు పెరిగే కొద్దీ ఎముక సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

నిమ్మరసంలోని ఆమ్లత దంతాలను కాపాడే ఎనామిల్‌ను నెమ్మదిగా దెబ్బతీస్తుంది. దీని ఫలితంగా పళ్లు సున్నితంగా మారి దంత క్షయానికి దారి తీస్తాయి. అందు వల్ల నిమ్మరసం తాగిన వెంటనే నోటిని నీటితో కడగడం అవసరం.




నిమ్మరసంలో ఉండే ఆస్కార్బిక్ ఆమ్లం మూత్ర విసర్జనను పెంచుతుంది. మీరు ఖాళీ కడుపుతో దీన్ని తరచుగా తీసుకుంటే శరీరంలో నీరు తగ్గి డీహైడ్రేషన్ సమస్య రావచ్చు. కాబట్టి కొద్ది మోతాదులో మాత్రమే తీసుకోవాలి.

## వీళ్లు బాదం పప్పు ఎట్టి పరిస్థితుల్లో కూడా తినకూడదు

### దూరంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది..!

హై బీపీ సమస్య ఉన్నవారికి బాదం పడదు. బాదం పప్పులో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. మెగ్నీషియం బీపీ లెవల్స్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాబట్టి అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతూ.. మందులు వాడుతున్న వారు బాదం పప్పు జోలికి పోకూడదంటున్నారు నిపుణులు.కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడేవారు బాదం పప్పు ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే బాదం పప్పులో ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఆక్సలేట్ స్థాయిలు పెరిగితే కిడ్నీలో లేదంటే పిత్తాశయంలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.అజీర్తి, కడుపు నొప్పి, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు కూడా



బాదం పప్పులు ఎక్కువగా తినకూడదు. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే, వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.బాదం పప్పులో కేలరీలు, సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి త్వరగా బర్న్ కావు. దీంతో.. వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు మరింత పెరిగే ప్రమాదముంది. అందుకే అధిక బరువు లేదా ఊబకాయ సమస్యతో బాధపడేవారు బాదం పప్పులు తినకూడదని అంటున్నారు.మైగ్రేన్ సమస్య ఉన్నవారికి తలనొప్పి ఎక్కువగా వస్తుంది. ఇలాంటి వారు బాదం పప్పుల్ని తినకూడదంటున్నారు నిపుణులు. అలాగే, చర్మంపై దురద, ఎర్రటి మచ్చలు, శ్వాస కోస సమస్యలతో బాధపడేవారు బాదం పప్పు ఎక్కువగా తినకూడదు. బాదం పప్పు తినడం వల్ల ఈ సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావచ్చు అంటున్నారు.




## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. కేవలం 45 పైసలకే రూ.10 లక్షల ఇన్సూరెన్స్!



భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు చాలా తక్కువ ఛార్జీలకు ప్రయాణాన్ని అందిస్తాయి. చౌక టిక్కెట్లు, సౌకర్యవంతమైన ప్రయాణం కారణంగా భారతదేశంలో రైళ్లు ఒక ప్రసిద్ధ రవాణా సాధనం.కానీ భారతీయ రైల్వేలు చౌక ప్రయాణాన్ని అందించడమే కాకుండా చౌకైన బీమాను కూడా అందిస్తాయని మీకు తెలుసా? మీరు కేవలం 45 పైసల ప్రీమియంతో రైల్వే ప్రయాణ బీమాను పొందవచ్చు. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు ఎదుర్కొన్న నష్టాన్ని రైల్వే ప్రయాణ బీమా భర్తీ చేస్తుంది. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు మరణించినట్లయితే రూ. 10 లక్షల బీమా మొత్తం అందిస్తుంది. దీనితో పాటు గాయం విషయంలో కూడా క్లెయిమ్ అందుబాటులో ఉంటుంది.భారతీయ రైల్వేలు అందించే ప్రయాణ బీమా పథకం ఒక ఐచ్ఛిక బీమా పథకం. ఇది యాప్ లేదా పోర్టల్ ద్వారా ఇ-టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. టికెట్ కౌంటర్ నుండి టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పుడు రైల్వే ప్రయాణ బీమా అందుబాటులో ఉండదు. అలాగే జనరల్ కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు ఈ సౌకర్యం లభించదు.

**ఇది కూడా :**

ఆన్‌లైన్ రైల్వే టికెట్ బుకింగ్ పూర్తయినప్పుడు వెబ్‌సైట్, యాప్‌లో రైల్వే ప్రయాణ బీమా ఎంపిక కనిపిస్తుంది. టికెట్ బుక్ చేసుకునేటప్పుడు బీమా ఎంపికను ఎంచుకోండి. మీకు బీమా కోసం 45 పైసలు మాత్రమే వసూలు చేస్తుంది రైల్వే. బీమా ఎంపికను ఎంచుకున్నప్పుడు మీ ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్‌కు లింక్ వస్తుంది. ఈ లింక్ బీమా కంపెనీకి చెందినది. ఈ లింక్‌కి వెళ్లడం ద్వారా అక్కడ నామినీ వివరాలను పూరించండి. బీమా పాలసీలో నామినీ ఉంటే బీమా క్లెయిమ్ పొందడం సులభం.

**రైల్వే ప్రయాణ బీమా దేనిని కవర్ చేస్తుంది?**

రైల్వే ప్రమాదంలో ప్రయాణికుడు మరణిస్తే బీమా మొత్తం రూ. 10 లక్షలు. ప్రమాదంలో ప్రయాణికుడు పూర్తిగా అంగవైకల్యానికి గురైతే కంపెనీ అతనికి రూ. 10 లక్షలు ఇస్తుంది. శాశ్వత వైకల్యం సంభవిస్తే బీమా మొత్తం రూ. 7.5 లక్షలు. గాయపడితే వైద్య ఖర్చుల కోసం రూ. 2 లక్షలు ఇస్తారు. మరణించిన వ్యక్తి మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లడానికి రూ. 10,000 వరకు ఇస్తారు. ప్రయాణం ప్రారంభం నుండి గమ్యస్థాన స్టేషన్ చేరుకునే వరకు కవరేజ్ చెల్లుతుంది. ఇందులో రైలు ఎక్కే, దిగే సమయం కూడా ఉంటుంది.

**రైల్వే ప్రయాణ బీమాను ఎవరు తీసుకోవచ్చు?**

ఈ పథకాన్ని భారత పౌరులు మాత్రమే ఉపయోగించుకోవచ్చు. ధృవీకరించిన లేదా టిక్కెట్లు కలిగి ఉన్నవారు మాత్రమే రైల్వే ప్రయాణ బీమాను పొందగలరు. జనరల్ కోచ్‌లలో ప్రయాణించేవారు కూడా అర్హులు కారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, విదేశీయులు రైల్వే బీమాను పొందలేరు.

**రైల్వే ప్రయాణ బీమా ఎప్పుడు లభిస్తుంది?**


రైలు ప్రమాదాలు (పట్టాలు తప్పడం, ఢీకొనడం వంటివి), రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 123, 124, 124 అవాంఛనీయ సంఘటనలు అంటే దోపిడీ, ఉగ్రవాద దాడి, అల్లర్లు లేదా రైలు నుండి పడిపోవడం మొదలైన సందర్భాల్లో రైల్వే ప్రయాణ బీమా ను క్లెయిమ్ చేయవచ్చు. ఇది వ్యక్తిగత ప్రమా దాలు (ఆత్మహత్య వంటివి) లేదా సామాను కోల్పోవడం వంటివి కవర్ చేయదు.

## రైల్వే నెట్‌వర్క్ లేని టాప్ 10 దేశాలు ఏవో తెలుసా? ఇక్కడ ట్రైన్స్ నడవవు!

రైల్వేలు ప్రపంచవ్యాప్తంగా అత్యంత అనుకూలమైన, ఆర్థిక రవాణా మార్గాలలో ఒకటిగా పరిగణిస్తారు. అయితే రైల్వే వ్యవస్థ పనిచేయని దేశాలు ఉన్నాయని మీకు తెలుసా?

ఈ దేశాలలో ఎక్కువ భాగం రోడ్డు, వాయు రవాణా, సముద్ర మార్గాలు వంటి ఇతర రవాణా మార్గాలపై ఆధారపడి ఉంటాయి. రైల్వే నెట్‌వర్క్ లేని దేశాల ఉనికికి కారణాలు భౌగోళిక, ఆర్థిక అంశాల నుండి రాజకీయ అంశాల వరకు మారవచ్చు. వరల్డ్ అట్లాస్ డేటా ప్రకారం 2025 నాటికి రైల్వే వ్యవస్థ లేని దేశాల జాబితా గురించి తెలుసుకుందాం.

1. అండోరా: అండోరా ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య ఉన్న పైరినీస్ పర్వత శ్రేణిలో ఉంది. ఈ దేశం ఒక చిన్న రాజ్యం. ఇక్కడ రైల్వే నెట్‌వర్క్ పనిచేయదు. దాని పర్వత భూభాగం, చిన్న పరిమాణం ఇక్కడ పెద్ద ఎత్తున రైల్వే అభివృద్ధిని అసాధ్యం చేశాయి. ఇక్కడి ప్రజలు ప్రధానంగా రోడ్డు రవాణా, సమీప దేశాలకు బస్సు లింక్‌లపై ఆధారపడతారు.
2. భూటాన్: భూటాన్ హిమాలయాలతో చుట్టిన భూపరివేష్టిత రాజ్యం, ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. దేశం భౌగోళిక స్థానం, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పరిమితం చేసే విధానం రైల్వేలను విస్మరించాయి. అయితే భవిష్యత్తులో భూటాన్‌ను రైలు ద్వారా భారతదేశానికి అనుసంధానించడానికి ప్రతిపాదనలు ఉన్నాయి.
3. సైప్రస్: 20వ శతాబ్దం ప్రారంభంలో సైప్రస్‌లో రైల్వే వ్యవస్థ ఉండేది. కానీ అది 1951లో మూసివేశారు. ఇప్పుడు దేశం రోడ్డు, వాయు రవాణాపై ఆధారపడుతుంది. దీని చిన్న పరిమాణం దేశీయ ప్రయాణానికి రోడ్డు రవాణాను సౌకర్యవంతంగా చేస్తుంది.



4. తూర్పు తైమూర్ (తైమూర్-లెస్తే): ఆగ్నేయాసియా దేశమైన తూర్పు తైమూర్ అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాగే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దాని మౌలిక సదుపాయాలు ఇప్పటికీ అభివృద్ధి దశలోనే ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులు, తక్కువ జనాభా ఉండటం. ఈ కారణాల వల్ల రైలు నెట్‌వర్క్ లేదని తెలుస్తోంది.
5. ఐస్లాండ్: తక్కువ జనాభా, సున్నితమైన అగ్నిపర్వత భూభాగం కారణంగా ఐస్లాండ్‌లో రైల్వే నెట్‌వర్క్ లేదు. ఈ ద్వీప దేశానికి రోడ్డు రవాణా, స్థానిక వాయు రవాణా అనుకూలంగా ఉంటాయి.
6. కువైట్: కువైట్‌లో కార్యాచరణ రైలు వ్యవస్థ లేదు. కానీ దీనిని %+జజ% రైల్వే ప్రాజెక్టుకు అనుసంధానించాలని చాలా కాలంగా ప్రణాళిక ఉంది. ప్రస్తుతం ప్రజలు రోడ్డు రవాణాను ఇష్టపడతారు.
7. లిబియా: లిబియా ఒకప్పుడు దేశీయ రైలు వ్యవస్థ కోసం ప్రతిష్టాత్మక ప్రణాళికలను కలిగి ఉంది. అంతర్యుద్ధం కారణంగా అది నిలిపివేయడానికి ముందే పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయ అస్థిరత కారణంగా దేశంలో ఇప్పటికీ రైల్వేలు లేవు.
8. మారిషస్: ఆఫ్రికాలోని చిన్న ద్వీప దేశం మారిషస్. 1960లలో రైల్వేలు తొలగించారు. కానీ 2020లో రాజధాని పోర్ట్ లూయిస్‌లో మెట్రో ఎక్స్‌ప్రెస్ అనే లైట్ రైలు ప్రారంభించారు. ఇది నగర రవాణా కోసం ఉపయోగపడుతుంది. అయినప్పటికీ జాతీయ స్థాయి రైల్వే నెట్‌వర్క్ మాత్రం లేదు.
9. శాన్ మారినో: అతి చిన్న దేశాలలో ఒకటైన శాన్ మారినో. రెండవ ప్రపంచ యుద్ధం నాశనం అయ్యే వరకు ఇటలీకి రైలు మార్గాన్ని కలిగి ఉంది. దానిని ఎప్పుడూ పునర్నిర్మించలేదు. నేడు రోడ్డు రవాణా పూర్తి సేవలను అందిస్తుంది.
10. సోమాలియా: ఒకప్పుడు వలస పాలనలో సోమాలియాలో రైల్వేలు పనిచేశాయి. కానీ గడిచిన దశాబ్దాలుగా యుద్ధాలు, రాజకీయ అస్థిరత కారణంగా రైల్వే నెట్‌వర్క్ పూర్తిగా నాశనం అయింది. ఇప్పుడు రోడ్లు, సముద్ర మార్గాలే ప్రధాన వనరులు.

## పీఎఫ్ ఖాతా నుంచి ఎన్నిసార్లు డబ్బులు తీసుకోవచ్చు? నియమాలు ఏంటి?

ఉద్యోగులకు తమ వేతనం నుంచి పీఎఫ్ కట్ అవుతుందన్న విషయం అందరికి తెలిసిందే. వివిధ రంగాల్లో పనిచేసే ఉద్యోగుల జీతం నుండి కొంత మొత్తాన్ని జమ చేస్తారు.ప్రతి నెలా ఉద్యోగి, అతను పనిచేసే సంస్థ, పెన్షన్ ఖాతాలో డబ్బు జమ చేస్తాయి. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ అనేది పని చేసే ఉద్యోగులకు ఒక ముఖ్యమైన పొదుపు పథకం. పదవీ విరమణ కోసం నిధులను జమ చేయడంతో పాటు అవసరం వచ్చినప్పుడు దాని నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. పీఎఫ్ ఖాతా నుండి డబ్బు ఉపసంహరించుకోవడం గురించి కొన్ని నియమాలు ఉన్నాయి. ఆ నియమాలను పాటించాలి. ఈ నియమాలు పీఎఫ్ ఖాతా నుండి ఉపసంహరించిన డబ్బు సంఖ్య, మొత్తానికి వర్తిస్తాయి. ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవడానికి రెండు మార్గాలు ఉన్నాయి. పాక్షిక ఉపసంహరణ లేదా ముందస్తు ఉపసంహరణ. ఉద్యోగి



ఉద్యోగంలో ఉన్నప్పుడు డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఉద్యోగి ఉద్యోగం నుండి నిష్క్రమించిన తర్వాత లేదా పదవీ విరమణ తర్వాత పీఎఫ్ ఖాతా నుండి మొత్తం మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.పాక్షిక ఉపసంహరణ లేదా ముందస్తు: డబ్బు ఉపసంహరించుకునేటప్పుడు ప్రతిసారి చెల్లుబాటు అయ్యే కారణాన్ని ఇవ్వాలి. ఉపసంహరణల సంఖ్య వివిధ కారణాల వల్ల మారుతూ ఉంటుంది.వివాహం లేదా పిల్లల విద్య: మీరు మీ వివాహం కోసం మీ పీఎఫ్ ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అయితే దీని కోసం 84 నెలలు లేదా 7 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి ఉండాలి . పిల్లల విద్య కోసం కూడా డబ్బును ఉపసంహరించుకోవచ్చు .

అయితే ఈ ప్రయోజనం కోసం డబ్బును మూడుసార్లు ఉపసంహరించుకోవచ్చు .ఇల్లు కొనడం నిర్మాణం లేదా మరమ్మత్తు: ఇల్లు కొనడానికి నిర్మాణం కోసం ఒకసారి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఇంటి మరమ్మత్తు కోసం కూడా డబ్బును ఉపసంహరించుకోవచ్చు.

## “హార్స్ పవర్” అనే పదం వాహనాల శక్తిని కొలవడానికి ఎలా వచ్చింది



ఆవిరి యంత్రాల అభివృద్ధి సమయంలో జేమ్స్ వాట్ అనే శాస్త్రవేత్త ఆవిరి యంత్రాల శక్తిని అప్పటికే వాడుకలో ఉన్న గుర్రాల శక్తితో పోల్చి చూశారు.ఆవిరి యంత్రాలు గుర్రాల కంటే ఎంత శక్తివంతమైనవో వివరించడానికి “హార్స్ పవర్” అనే పదాన్ని ఉపయోగించారు. జేమ్స్ వాట్ తన ఆవిరి యంత్రాల శక్తిని కొలవడానికి ఒక గుర్రం ఒక నిర్దిష్ట పనిని ఎంత వేగంగా చేయగలదో లెక్కించారు. అతనికి రెండు గుర్రాలు ఉండేవి. ఆ లెక్కల ఆధారంగా ఒక హార్స్ పవర్ అంటే ఒక గుర్రం ఒక నిమిషంలో 33,000 పౌండ్ల బరువును ఒక అడుగు ఎత్తుకు ఎత్తడానికి సరిపడా శక్తి అని నిర్ణయించారు. ఈ పద్ధతి అప్పటి ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండటం వలన హార్స్ పవర్ అనే పదం ప్రాచుర్యం పొందింది.అంటే ఒక వాహనం ఎంత శక్తివంతమైనదో చెప్పడానికి ఆ వాహనం ఎన్ని గుర్రాల శక్తికి సమానమైన శక్తిని ఉత్పత్తి చేస్తుందో సూచించడానికి “హార్స్ పవర్” అనే పదం ఉపయోగిస్తున్నారు. అతని కొత్తగా రూపొందించిన ఆవిరి యంత్రం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించింది. అయితే సాంప్రదాయ గుర్రపు బండిని దాటి వెళ్లే సమయంలో అతను హార్స్ పవర్ ప్రమాణాన్ని సెట్ చేశాడు.దీని కోసం జేమ్స్ ఒక ప్రయోగాన్ని నిర్వహించాడు. దీనిలో గుర్రాన్ని తాడుతో కట్టి ఆపై ఒక గిలక ద్వారా దానికి ఒక బరువును జోడించారు. గుర్రం 1 సెకనులో 1 అడుగు బరువును ఎత్తినప్పుడు ప్రమాణాన్ని సెట్ చేయడానికి ఒక మార్గం కనుగొన్నాడు. 1 హార్స్‌పవర్ అంటే ఒక సెకనులో ఒక అడుగు 550 పౌండ్ల బరువును ఎత్తగల సామర్థ్యాన్ని అతను లెక్కల ద్వారా నిర్ణయించాడు. సాధారణ భాషలో 1 నిమిషంలో 33 వేల పౌండ్లను అడుగు వరకు ఎత్తే సామర్థ్యాన్ని ఒక హార్స్‌పవర్ అంటారు.

**గుర్రానికి ఎంత హార్స్‌పవర్ ఉంటుంది?**

జేమ్స్ వాట్ ప్రకారం.. 1 హార్స్‌పవర్ అనేది గుర్రం చాలా కాలం పాటు నిర్వహించగల శక్తి. ఈ లెక్కన 1 గుర్రానికి 14.9 హార్స్ పవర్ ఉన్నట్టు చెబుతున్నారు. వాహనాల్లో హార్స్ పవర్ అంటే ఇంజిన్ ఎంత శక్తిని ఉత్పత్తి చేస్తుందోనని. చిన్న కార్లు 120 హార్స్‌పవర్‌లను ఉత్పత్తి చేయగలవు. అయితే పెద్ద కార్లు లేదా ట్రక్కులు 200 హార్స్‌పవర్ లేదా అంతకంటే ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేయగలవు.

## ఈ ఐదు తప్పులు మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీస్తాయి.. అవేంటో తెలుసా?

జీవితంలోని హడావిడిలో మనం కొన్నిసార్లు చిన్న చిన్న విషయాలను పట్టించుకోము. మన క్రెడిట్ కార్డ్ బిల్లులను సకాలంలో చెల్లిం చకపోవడం, ఆలోచించకుండా మరొక రుణం కోసం దరఖాస్తు చేసుకోవడం వంటివి.ఈ విషయాలు ఆ సమయంలో చిన్నవిగా అనిపించవచ్చు. కానీ కాలక్రమేణా అవి మన ఆర్థిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఐదు తప్పులు మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీస్తాయి.మీ ఆదాయం బాగుండవచ్చు. మీ ఖర్చులు అదుపులో ఉండవచ్చు. కానీ మీ క్రెడిట్ స్కోరు మీరు ఊహించిన దానికంటే తక్కువగా ఉన్నప్పుడు నిరాశ చెందడం సహజం. నిజానికి సమస్య మీ డబ్బులో కాదు కొన్ని చిన్న అలవాట్లలో ఉంటుంది. ఇవి మీ క్రెడిట్ స్కోర్‌ను క్రమంగా దెబ్బతీస్తాయి. కొన్ని అలవాట్లను మెరుగుపర్చుకుంటే మీ క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉంటుంది.

**1) నెలవారీ బకాయిలు మొత్తం**

మీరు ప్రతి నెలా మీ క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ను పూర్తిగా చెల్లించకపోతే, దానిలో కొంత భాగాన్ని పెండింగ్‌లో ఉంచితే మిగిలిన బ్యాలెన్స్‌పై వడ్డీ వసూలు చేయడం ప్రారంభమవుతుంది. దీనితో పాటు మీరు మీకు అవసరమైన దానికంటే ఎక్కువ అప్పు తీసుకోవడంపై ఆధారపడుతున్నట్లు కనిపిస్తోంది.

## అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**నాచారం, ఆగస్టు 17 (నినాదం) :** కుషాయిగూడ కోర్టు వద్ద జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్, కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన హప్సాజ కేఫ్ అండ్ రెస్టారెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిర్వాహకులు హర్ష, ప్రణీత్, సాయి, నితిన్, జస్వంత్ లను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంత్ శ్రీనివాస్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, రాము యాదవ్, డోలి రమేష్, వెంకటేష్ యాదవ్, అరుణ్, జావిద్, మల్లేష్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** అల్వాల్ డివిజన్ లో హైలాండ్ కంటి హాస్పిటల్ సహాయ సహకారాలతో వెంకటాపురం కొత్త బస్తీలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానికులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి హాజరై బస్తీ వాసులకు అండగా ఉండాలని తగిన సహాయం అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, అరుణ్, స్థానిక పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. అల్వాల్ పట్టణ పరిధిలోని టెంపుల్ అల్వాల్లో వెలిసిన శ్రీకృష్ణుడు ఆలయంలో పాటు వివిధ ప్రాంతాలలో వెలిసిన దేవాలయాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాలలో చేరుకొని కన్నయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల విద్యార్థి లల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు. రాధా. సుభద్ర వేషధారణ ఆదరించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి విశిష్టతను తెలియజేస్తూ చిన్నారులచే విభిన్న తరహా ప్రదర్శనలు చేపట్టారు.

# నిరంతర విద్యతో అపారజ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చు

**ప్రపంచం సాంకేతికతతో కొత్తపుంతలు తొక్కుతుంది**

**స్నాతకోత్సవ పట్టాలు అందుకున్న వృత్తి విద్యా నిపుణులు**

**డాక్టర్ శివకుమార్ సీఈవో**

**అనుసంధాన్ నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్**





**జవహర్‌నగర్, ఆగస్టు 17 (నినాదం ):** నిరంతర విద్యతో నిర్విరామ జ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చని సాంకేతికరణతో ప్రపంచం కొత్త పుంతలు తొక్కుతుందని నైపుణ్యతతోనే విజయాలు సొంతం చేసుకోవాలని వృత్తి విద్యలో పట్టాల అందుకున్న గ్రాడ్యుయేట్స్ కు డాక్టర్ శివకుమార్ కళ్యాణా రామన్ సీఈవో అనుసంధాన్ నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిట్స్ పిలాని క్యాంపస్ లో విల్స్ మెటావర్స్ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని వృత్తి విద్యా శిక్షణను పూర్తి చేసుకున్న పట్టాదారులకు ఆదివారం గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శివకుమార్ కళ్యాణ రామన్ హాజరై మాట్లాడుతూ కృత్రిమ మేధా వంటి యంత్రీకరణ ప్రపంచంలో జ్ఞానానికి తోడు నైపుణ్యతను జోడిస్తే సాధించలేనిది ఏది లేదంటూ ఉండదని వృత్తిపరమైన అభివృద్ధిలో పురోగతి సాధించడానికి విల్స్ ఎంతో దోహద పడుతుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్ కు వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా సన్నద్ధం అవ్వాలని వీల్స్ లో విద్యనిభ్యసించిన వారు ప్రపంచంలోని బహుళ కంపెనీలలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు.... మీ రోజు విజయమని గ్రాడ్యుయేట్స్ నిత్య పరిశోధకులుగా పనిచేయాలని బిట్స్ పిలాని వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ రాంగోపాల్రావు అన్నారు. ప్రపంచంలోనే భారతీయ విద్యార్థులు మెరుగైన సాధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని భారతీయ నైపుణ్యత ప్రపంచానికే ఆదర్శమని వృత్తి విద్యలో భారతీయ విద్యార్థులు ఎనలేని విజయాలను సొంతం చేసుకుంటున్నారని విసి తెలిపారు. వృత్తి విద్యా నిపుణులు 1050 మంది ప్రత్యక్షంగా 7400 మంది మెటావర్స్ టెక్నాలజీ సహాయంతో వర్చువల్ గా విద్యను అభ్యసించారు. 24 దేశాలకు చెందిన గ్రాడ్యుయేట్స్ వృత్తి విద్యను నేర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్ కు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిట్స్ పిలానీ డైరెక్టర్ సుందర్, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పిదంబరం ,బిట్స్ పిలాని సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ



**మహేశ్వరం, ఆగస్టు 17 (నినాదం) :** కల్వకుర్తి మున్సిపాలిటీ భగత్ సింగ్ తండా తీజ్ పండుగ ఉత్సవాలకు హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ మాట్లాడుతూ... తీజ్ పండుగ మన సాంప్రదాయ సంస్కృతి ప్రతీక అని,మహిళ ప్రత్యేకతను తెలియజేస్తూ,వారికి గౌరవాన్ని ఇస్తూ ఇలాంటి పండుగలు జరుపుకోవడం ఎంతో ముఖ్యమని,ఈ ఉత్సవాలకు హాజరవ్వడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజు నాయక్,డీలర్ రాములు నాయక్, బావోజి భీమ్లా నాయక్ బొడునాయక్, గోపాల్‌నాయక్, బాలునాయక్,రాము నాయక్, లక్ష్మణ్ నాయక్.దేవేందర్, రెబల్ నరేందర్ నాయక్,మణిపాల్,నరేందర్, రాజేందర్, రవినాయక్ లతో పాటు స్థానిక తండా వాసులు,మహిళకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 128 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

**విలువ రూ.64 లక్షలు, స్విఫ్ట్ డిజైర్, బొలెరో వాహనాలు, ఐదు మొబైల్లు స్వాధీనం**

**నలుగురు అంతరాష్ట్ర అక్రమ రవాణాదారుల అరెస్టు**



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 17 (నినాదం):** పటాన్ చెరు మండలం బీడీఎల్ భానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ వద్ద పోలీసులు రూ.64లక్షల విలువైన 128 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన స్విఫ్ట్ డిజైర్ కారుతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన బొలేరో వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళ్తే... పటాన్ చెరు పరిధిలోని పాటి ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం ఉదయం 11గంటల ప్రాంతంలో జిల్లా ఎస్పీ పరితోశ్ పంకజ్ ఆదేశాల మేరకు బీడీఎల్-భానూర్ ఇన్స్ పెక్టర్ విజయకృష్ణ, సంగారెడ్డి జిల్లా ఎస్ - న్యాబ్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాగా నమ్మదగిన సమాచారం మేరకు హైదరాబాద్ వైపు నుంచి ముత్తంగి వైపు సర్వీస్ రోడ్డుపై వస్తున్న ఎంహెచ్ 02 సీఎల్ 4145 నంబరు గల స్విట్ డిజైర్ వాహనం, ఓఆర్ 02 ఏఎమ్ 5025 నంబర్ గల మహీంద్రా బొలేరో వాహనాలను ఆపి తనిఖీ చేయగా వాటిలో 128 కిలోలు ఉన్న 55 ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించారు. దాని విలువ సుమారు రూ.64 లక్షలు ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. నిందితులు మహారాష్ట్రకు చెందిన ఫిరోజ్ అహ్మద్ కలీమ్ అహ్మద్, మెహబూబ్ అబ్దుల్ అహద్, మహ్మద్ ఇర్ఫాన్ మహ్మద్ అక్రమ్, ఒడిశా రాష్ట్రానికి చెందిన సగర్ నాయక్ లను అదుపులోకి తీసుకొని విచారించగా ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాలో గంజాయి సరఫరాదారుడు రాజ్ కుమార్ అనే వ్యక్తి నుంచి గంజాయిని తెచ్చి మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు తెలిపారని పోలీసులు చెప్పారు. వీరిపై బీడీఎల్-భానూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని, నిందితులను న్యాయస్థానం ఎదుట ప్రవేశపెడుతామని తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల సాగు, సరఫరా చేస్తే జిల్లా ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కేసును ఛేదనలో కీలకంగా వ్యవహరించిన బీడీఎల్-భానూర్ సీఐ విజయ కృష్ణ, ఎస్ఐ వెంకటేశం, సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ సీఐ నాగేశ్వర్ రావు, సిబ్బంది, క్లూస్ టీంను ఎస్పీ అభినందించారు.ద

# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి





**చేవెళ్ల ఆగస్టు 17(నినాదం):** మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మర్పల్లి మాలతి అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వర్ణిక బ్యూటీ పార్లర్ (మేకప్ స్టూడియో)ను కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవర సమత, మాజీ జడ్పిటిసి సభ్యురాలు మర్పల్లి మాలతి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయంగా వ్యాపార రంగంలోకి రావడం హర్షణీయమని, సమాజ ఆర్థికాభివృద్ధికి మహిళల పాత్ర మరింత బలపడుతోందని అన్నారు. మహిళలు అందం, ఆరోగ్యం పరంగా మరింత శ్రద్ధ చూపుతూ ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్న తరుణంలో ఇలాంటి పార్లర్లు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. యువతికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళా సాధికారతకు దోహదపడే కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, మాజీ ఉపసర్పంచి టేకులపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచి అనురాధ, బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు లాస్య, మరియు కుటుంబ సభ్యులు స్థానిక మహిళా నాయకులు, యువతులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్లాపూర్‌లో నెమలి అనిల్‌కుమార్ పర్యటన



**నాచారం, ఆగస్టు 17 (నినాదం) :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లోని గాంధీ బొమ్మ వీధి, ఎస్సీ బస్తీ, బీసీ బస్తీ మరియు ఎన్ ఎఫ్ సి కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది. బస్తీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. పరమేశన్న సహకారం తో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అరుంధతి సంఘం అధ్యక్షులు ఎడల గణేష్, నర్సింహా, సుదర్శన్ గౌడ్, శ్యామ్, మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ అడ్వైసర్ సలహాదారు పీజీ.సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్, మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, కమంపల్లి శివ, మల్లాపూర్ ఎస్టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్, అశోక్ గౌడ్, మల్లాపూర్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు, శ్రీనివాస్, దాసరి సాయి, రఘు గౌడ్, హరి, యాసీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి

**కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ చిత్తరమ్మ దేవస్థానం వద్ద నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, సాంకేతిక రంగంలో,పారిశ్రామిక రంగంలో, విద్య, ఉపాధి రంగాలు అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను అందరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమానికి ఈ ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శనీయుడు

**కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్,దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దోరల అరాచకాలను, మొగులాయి దౌర్జన్యలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని కొనియాడారు. రాజకీయ, సామాజిక సమానత్వం, కుల, మతాల వివక్ష లేకుండా సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తి తో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం మాధన్ గౌడ్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం అధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గారితో పాటు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత కెఎం.పాండు అడుగుజాడల్లో నడుద్దాం

**కేం పాండు జయంతి వేడుకల్లో పలువురు అభిమానులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు 81వ జయంతిని వేడుకలు కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పెద్ద సంఖ్యలో స్థానికులు, అభిమానులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు పాల్గొని కెఎం.పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎం పాండు రాజకీయ దురదరుడని ఆయన పాలనను ఆదర్శవంతంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుద్దాం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ గ్రామ అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, విద్యతోనే పేదరికాన్ని పోగొట్టవచ్చని నమ్మి విద్యాభివృద్ధికై కృషిచేసిన మహోన్నత నాయకులు, రాజకీయాలకతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న నాయకుడు కెఎం.పాండు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఠాకూర్ రాజేందర్ సింగ్, బల్వంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, ఎన్.నాగేష్, డాక్టర్ గోపాల కృష్ణ, ఎం.మురళీధర్, నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, చిన్నా, అనిల్, బాల మల్లేష్, ఇందిరా రెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

**• సిపిఎం నేత రాజయ్య డిమాండ్**



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 17 (నినాదం):** సిపిఎం ఆధ్వర్యంలో లింగంపల్లి నుండి అమీన్ పూర్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గుంతలను పూడ్చాలని , రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బంధం కొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ.... రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలని , విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తమని ఆయన హెచ్చరిక చేశారు, లింగంపల్లి నుండి అమీన్పూర్ వెళ్లే దారిలో 150 పైన కాలనీలు ఉన్నాయని, బంధన్ కొమ్ము, అమీన్పూర్ తో పాటు బాచుపల్లి పోయే రహదారి ఇది అని ఆయన అన్నారు, 5 లక్షల మంది ప్రజలు ఉన్నారని, ఇంత తీవ్రమైన సమస్య ఉన్నప్పుడు ప్రభుత్వం ఎందుకు నిద్రపోతుందని, ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు, వర్షాలు పడడం ద్వారా గుంతలు మరింత పెద్దగా అయినాయని గుంతలను పట్టించుకునే నాధుడే లేదని, మరమ్మత్తులు ఎందుకు చేయట్లేదని ఆయన అన్నారు, మున్సిపల్ అధికారులు నిద్రలో పోతున్నారని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ రోడ్డు కుండా ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిజి అనేకమంది రోజు గాయపడుతున్నారని, హాస్పిటల్ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, కాలు, చేతులు విరుగోతున్నా యన్నారు. ప్రాణాలు సైతం పోయే పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు, ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఎందుకు చలనం లేదని, స్పందించలేదని ఆయన అన్నారు. బంధన్ కొమ్ము, అమీన్పూర్, బాచుపల్లి కి వెళ్లే ఈ రోడ్డు లో వేలాది వాహనాలు ,టూ వీలర్స్ ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్నాయని అన్నారు, గుంతలు పూడ్చడం కూడా ఈ ప్రభుత్వానికి చేత కావడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు, గుంతలను వెంటనే పూడ్చాలని, గతంలో ప్రభుత్వము రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నమని ప్రకటించిన ఎందుకు విస్తరణ ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. రోడ్డు గుంతలను పూడ్చాలని, విస్తరణ పనులు ప్రారంభించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, శ్రీధర్, పెంటయ్య, ధనరాజు, వెంకటేశ్వరరావు, నాగులు భాషా ,నరేందర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైరవిహారం



**కొడంగల్, ఆగస్టు 17 (నినాదం):** విశ్వాసానికి మారుపేరుగా చెప్పుకునే శునకాలు మనుషులపై దాడికి పాల్పడుతున్నాయి. కొడంగల్ పట్టణంలో ఆదివారం వీధికుక్కలు పలువురి పై దాడి చేశాయి. పసిపిల్లల పై, పెద్ద వారిపై తేడా లేకుండా ఎటుపడితే అటు గాయాలు చేశాయి. దీంతో పట్టణవాసులు బెంబేలెత్తుతున్నారు. వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన మున్సిపల్ కార్మికుడు జోగు అనంతయ్య ను కొడంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి, హైదరాబాద్ లోని ఫివర్ ఆసుపత్రికి తరలించారు. వీధికుక్కల దాడిని తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ ఆర్.మధుసూధన్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని వీధి కుక్కల బెడదనుంచి ప్రజలను కాపాడాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**దుర్గా మల్టీ స్పెషాలిటీలో ఫుల్ టైం పల్మనాలజిస్ట్ సేవలు**

**దుర్గ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్**





**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు విశేష స్పందన లభించినట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఈ క్యాంపు కు సుమారు 100 మంది రోగులు హాజరుకాగా ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ విజేత రెడ్డి వారిని పరీక్షించి మందులు అందించారని తెలిపారు. అంతే కాకుండా 2100 రూపాయల విలువగల పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని అవసరమైన వారికి ఎక్స్ రే సి బి పి ఈసీజీ పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో 24 గంటల పాటు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడానికి చాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ విజేత రెడ్డి అందుబాటులో ఉంటారని హనుమకొండ వరంగల్ కరీంనగర్ లాంటి పట్టణాల్లో అందించే సేవలను అతి తక్కువ ఖర్చుతో జమ్మికుంట దుర్గ ఆసుపత్రిలో అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ఆసుపత్రి లక్ష్యమని ఈ అవకాశాన్ని జమ్మికుంట పట్టణ మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో కూడా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించి ఎంతో మందికి ఉచిత వైద్యం అందించడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలాంటి క్యాంపులు నిర్వహించి పేద ప్రజలకు సేవలను అందిస్తా మని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో పట్టణ నడిబొడ్డున కొండూరి కాంప్లెక్స్లో దుర్గ ఆసుపత్రి నిర్వహిస్తున్నామని మా వద్ద అంబులెన్స్ సౌకర్యం ఉన్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ విజేత రెడ్డి ఆసుపత్రి సిబ్బంది తిప్పని హేమంత్ గౌడ్ వినీత్ సంపత్ రావు మధుకర్ పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నలువాల తిరుపతి



**జగిత్యాల,ఆగస్టు17(నినాదం) :** క్రమశిక్షణ కలిగిన కార్య కర్తగా నాయకునిగా, బిజెపి బలోపే తానికి చేసిన కృషికి రూరల్ మండలం నర్సింగా పూర్ కు చెం దిన నలువాల తిరుపతి ని పార్టీ అధిష్టానం బిజెపి పార్టీజగిత్యాల జిల్లా ప్రధాన కార్య దర్శి గా నియ మించింది. గత 25 ఏండ్లు గా బిజెపి లో క్రమ శిక్షణ కలిగిన వ్యక్తి గా గుర్తిం పుతో మండల యువమోర్చ, కరీంనగర్ జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులు గా, బిజెపి మండల అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి గా సమర్థవంతంగా భాధ్యతలను తిరుపతి నిర్వహించడం జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే తిరుపతి ని బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తనపై ఎంతో నమ్మకంతో తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్విం ద్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతోపాటు నా శ్రేయోభిలాషిలాషులందరికి శ్రీ నలువాల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం) :** బిసి కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో మల్కాజ్‌గిరి పార్ల మెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజ పడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో కరీంనగర్ లోని ఆర్అండ్ బి అధిది గృహం లో కలవడం జరిగింది. కలిసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా పార్లమెంట్ స్థాయిలో కృషి చెయ్యాలని తెలంగాణలో గతంలో కన్నా ఇప్పుడు బిసి ఉద్యమం బలోపేతం అవుతుందని అన్ని బిసి సంఘాలు అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు బిసిల కోసం అలోచన చేసే అనివార్యత ఎర్పాటు అయ్యిందని పార్లమెంట్ లో బిసి పార్లమెంట్ సభ్యుడుగా మీరు కేంద్రంతో మాట్లాడి బిసి, బిల్లు అమోదం తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలని బిసి కుల సంఘాలు కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, బిసిల రాజ్యాధికారం కోసం నా ప్రయత్నం ఉంటుందని బిసి సమాజం అంతా ఎకమై ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేస్తే బిసిలకు రావలసిన అన్ని డిమాండ్ ల పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐల్యవేదిక నాయకులు కలర్ సత్తన్న, కర్రె శ్రీనివాస్, సిద్ది సంపత్ కనకయ్య ప్రజాపతి, ఎకుల రమేష్, రంగరవేణి లక్షణ్ తదితరులు ఉన్నారు.

## విస్‌డం కళాశాల్లో.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని విస్ డం జూనియర్ కళాశాలలో 2001-2003 సంవత్సరంలో కళాశాలలో సి ఈ సి గ్రూపు చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక విస్ డం జూనియర్ కళాశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 సంవత్సరాల కు గెట్ టు గెదర్ ఏర్పాటు చేసుకున్నందుకు చాలా సంతోషం ఉందని విద్యార్థులు తెలిపారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్టేజి మీదికి ఆహ్వానించి సన్మానం అనంతరం వారు మాట్లాడుతూ, నాడు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు పొందుతున్నామని అలాంటి సంస్కారవంతమైన విద్యను అందించిన గురువులకు పాదాభివందనాలు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు లో మళ్లీ అందరం కలవాలని అందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దబ్బెట రవీందర్ , కళాశాల వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ , కరస్పాండెంట్ మల్లాడి మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ కే విజయేందర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ కాంతాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు మార్వాడీలు క్షమాపణ చెప్పాలి

**మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి**

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు పలుకుతుంది**

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్**




**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం):** మార్వాడి, గుజరాతి, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బడా వ్యాపారులు, తెలంగాణ రాష్ట్ర పౌరులను, దళిత యువకులను కొడుతే ఊరు కోవాలా తెలంగాణ ప్రజలను పౌరు లను కించపరుస్తూ, మాట్లాడు తున్న సంఘటనను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండి యా రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మొండ మార్కెట్లో ఒక దళిత యువకుడ్ని కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొడుతే మార్వాడీలకు బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,, బిజెపి వాళ్లు మార్వాడీలకు మద్దతు ఇవ్వడం ఏమిటి అని కుతాడు శివరాజ్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను కించపరుస్తూ, తెలంగాణ యువకులను కొడుతుంటే మార్వాడీలకు వంతస్తు పలకడం పై మండిపడ్డారు. మార్వాడీలు మన రాష్ట్రంలో జీరో వ్యాపారం చేస్తూ. తెలంగాణ కల్చర్ ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో. ఇలాంటి సంఘటనాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మండిపడ్డారు ఇక్కడే వ్యాపారం చేసుకుంటూ, ఇక్కడి సంపాదన సంపాదించు కుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై యువకులపై దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వాలు జీరో దందని చేస్తున్న మార్వాడి, గుజరాత్, రాజస్థాన్, రాష్ట్రాల నుండి వచ్చిన వారిని జీరో వ్యాపారాన్ని అరికట్టాల్సింది పోయి. కళాకారులను. ఉద్యమకారులను అరెస్ట్ చేస్తారా మార్వాడిలా అవినీతిని ప్రభుత్వం అరికట్టకపోవడం వల్లనే లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి రాయల్టీ చెల్లింపు చేయకుండా ఇక్కడ కోట్ల రూపాయలు సంపాదించి, తెలంగాణ ప్రజలను. యువకులను కొడుతుంటే ప్రభుత్వం వారికే మద్దతు పలకడం అనేది కరెక్ట్ కాదని ఆయన అన్నారు. మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు పలుకుతుందని తెలంగాణ రాష్ట్రంలో దళిత యువకులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన. కేంద్ర సహాయక హోం మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్. మార్వాడీలకే మద్దతు పలకడం అనేది కరెక్ట్ కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి, మార్వాడీలు హిందువులు, బిజెపి వాదులు అని అనడం కరెక్ట్ కాదు, తెలంగాణ రాష్ట్రం ప్రజలు అసలైన హిందువులు, రజా కార్లను. తెలంగాణ పెద్దత్తారులను. ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి రజా కారులను ఉరికించి. ఉరికించి రాజ్యం తీసుకువచ్చిన తెలంగాణ ప్రజలను అవమాన పంచ కూడదని ఇలాంటి దిగజారుడు మాటలను ఇప్పటికైనా మానుకోవాలని మార్వాడి, గుజరాత్, రాజస్థాన్ మద్దతుదారులకు హెచ్చరిస్తున్నాం. తెలంగాణ కళాకారులను టార్గెట్ చేసి వారిని అరెస్ట్ చేస్తే మాత్రం ఊరుకునేది లేదని ఇప్పటికైనా మార్వాడీలు, గుజరాతి, రాజస్థాన్ వ్యాపా రులు, తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం జరుగు తుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్. గందే కొమురయ్య ముదిరాజ్. ముంజ అశోక్ రెడ్డి. పెద్దెల్లి చంద్రకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ శారదా పీఠాధిపతిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం) :** హైదరాబాద్ చందా నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖ శారద పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు సరోజినీ దేవి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వరూపానంద స్వామి వారితో పాటు వేద పండితులు వేద పఠనంతో కెప్టెన్ దంపతులను ఆశీర్వదించారు. స్వామివారి చాతర్మాస్య దీక్ష సందర్భంగా వారిని దర్శించుకోవడం, ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉందని మాజీ ఎంపీ కెప్టెన్ తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం) :** వివిధ అనారోగ్య కార ణాల తో ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారిని సిఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపా యల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా దుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిర మ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు. నగర కాం గ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేం దర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన, గాలిపల్లి అనూష, మంతెన విజయ, పథకాల శోభారాణి, మూల పుత్రమ్మ, రేష్మా తబసుమ్, బిషాన్ సింగ్ సర్దార్, మాచర్ల రాము, నందికొండ మణిదీప్, కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, మూల రవీందర్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, నదీమ్, మాసుం ఖాన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం) :** హుజురాబాద్ పట్టణం లో మరో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని కిందివాడకు చెందిన పోలీస్ హోంగార్డు బొడిగ తిరుపతి కుమారుడు బుడిగ సందీప్ (25) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. సమాచారం ప్రకారం, ఆదివా రం రోజు ఉదయం బతుకమ్మ సౌలల్ల వద్ద సందీప్ ప్రమాదానికి గురైన ట్లు తెలుస్తోంది. ఉదయమే తన స్నేహితులు, పరిచయస్తులను కలిసిన సందీప్ అలా జరిగిపోవడం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహి తుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే ఇది ప్రమాదమా లేక మరే దైనా కారణమా అనేది పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రోడ్డుపై నాట్లు వేసి కాలనీ వాసుల నిరసన

**రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం లేదు..?**

**హంగు ఆర్భాటాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు**

**అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి**





**హుస్నాబాద్ ఆగస్టు 17 (నినాదం) :** హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని రెడ్డి కాలనీ లో రోడ్లు సక్రమంగా లేక గుంతలమయంగా మారి వర్షం వస్తే వరుద బూరుద తో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ వాసులతో కలిసి రోడ్లపై వరి నాట్లు వేస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. మరో పక్క ఆ కాలనీ నుండి రోడ్ లో వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పట్టణం లోని ప్రతి వార్డు లల్లో సి సి రోడ్ లకు మురికి కాలవల కోసం 50 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించి పనుల కోసం స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఏడు నెలలు క్రితం శంకుస్థాపన చేసిన పనులు మాత్రం ఎక్కడ ప్రారంభం కాలేదని అన్నారు. పట్టణం లోని 2,14 వార్డు లో కాలనీ రోడ్లు అన్ని గుంతలు పడి కనీసం ప్రజలు నడవలేని పరిస్థితి లేదు టూ వీలర్స్ లాంటి వాహనాలు పోవడం పోవడం అంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని, హుస్నాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని గొప్పలు చేస్తాం చెప్పడం తప్ప ఆచరణ లో మాత్రం చూపడం లేదని ఆయన అన్నారు. శంకుస్థాపన చేసిన పనులు ఎందుకు ప్రారంభంచడం లేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో తిరుగుతూ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**ఉట్టి కొట్టి బహుమతి పొందిన భారత్ యూత్ అసోసియేషన్**

**బహుమతి ప్రధానం చేసిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**




**జమ్మికుంట, ఆగస్టు17 (నినాదం) :** జమ్మికుంటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం రాత్రి అట్టహాసంగా అబ్బం వేన రాజు యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేయగా భారీ ఎత్తున ప్రజల తరలివచ్చి వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమానికి పదివేల రూపాయలను పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు సురక్ష ఆస్పత్రి యజమాని తిరుపతి యాదవ్ బహుమతి ప్రకటించారు. వేలాది మంది జనం హాజరైన ఈ కార్యక్రమం లో ఉట్టి కొట్టడానికి ఎంతోమంది ప్రయత్నం చేసే విఫలం కాగా పట్టణానికి చెందిన భారత్ యూత్ అసోసియేషన్ వడ్డెర సంఘం నాయకులు విజయవంతంగా ఉట్టి ని కొట్టి బహుమతిని కైవసం చేసుకున్నారు. వీరు గెలుపొందిన బహుమతిని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ నిర్వాహకులు న్యాయవాది రాజు యాదవ్ చేతుల మీదుగా వారికి అందించారు. విజేతలకు సీఐ రామకృష్ణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పల్లపు పృథ్వీరాజ్ పల్లపు పోశెట్టి పల్లపు మహేష్ పల్లపు కుమారు చల్లా శ్రీకాంత్ కుమార్ సాంబశివ తేజ ఈశ్వర్ అజయ్ పవన్ రాజేందర్ చక్రధర్ జగదీష్ శ్రీధర్ మహేష్ లక్కీ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ బాగున్నావా..

**చిరు వ్యాపారిని ఆప్యాయంగా పలకరించిన ప్రణవ్**

**కూరగాయల వ్యాపారం ఎలా ఉంది**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా?**

**అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ప్రణవ్**



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం) :** హుజురాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారిపై అయ్యప్ప స్వామి ఆలయ పరిసరాల్లో కూరగాయలు అమ్ముకుం టున్న ఓ అవ్వను చూసి ఆప్యాయం గా పలకరించారు ప్రణవ్. శనివారం రాత్రి జమ్మి కుంటకు వస్తున్న క్రమంలో అవ్వను చూసి కార్ ఆపి ముచ్చటించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు.. కూరగాయల వ్యాపారంలో ఆదాయం, రాబడి ఎంత ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు. అనంతరం కూరగాయలు కొనుగోలు చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఏదైనా సమస్య ఉంటే తెలియజేస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు



**వెల్గటూర్,ఆగస్టు17(నినాదం):** మండల కేంద్రంలోని కోటి లింగాల కమాన్ సమీపంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ ఉమాసాగర్ తన సిబ్బంది తో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర రహదారి పై వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా సరైన వాహన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. అలాగే వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, వాహన ధ్రువపత్రాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా విధించడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమా సాగర్ హెచ్చరించారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది అశోక్, నరేష్, వెంకటేష్, మల్లేష్, హోంగార్డు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ ఛాంపియన్స్ ట్రోఫీలో చౌటపల్లి కబడ్డీ క్రీడాకారుడు



**హుస్నాబాద్ ఆగస్టు17 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం నిర్వహి స్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో చౌటపల్లి కబడ్డీ జాతీయస్థాయి క్రీడకారుడు పులి కాశి వంశీకృష్ణ "శాతవాహన సైనికస్" జట్టుకు ఎన్నికైనట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు చౌటపల్లి తాజ మాజీ సర్పంచ్ గద్దల రమేష్ తెలిపినారు, ఇంక ఇటువంటి నైపుణ్యమ్ కలిగిన క్రీడాకారులను తయారు చేయుటకు చౌటపల్లి గ్రామ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు ఎల్లవేళలా కృషి చేయుటకు సిద్ధంగా ఉన్నారు అని తెలియజేయుటకు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

# బంజారా భూములు కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

**బడా రాజకీయ నాయకుల నుండి బంజారా భూమి రక్షించాలని గ్రామస్తుల వినతి**



**హుస్నాబాద్/అక్కన్నపేట, ఆగస్టు17 (నినాదం) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్ద తండా ఏర్పాటయి దాదాపుగా 200 నుంచి 300 సంవత్సరాలు పూర్తయినది అప్పటి పెద్దలు నాయకులు కలిసి మెలసి ఒక విచారణ చేపట్టి అప్పటినుండి నేటి రోజు వరకు మన కుల దేవతలైన సీత్ల భవాని మన ఆరాధ దైవం మనకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు వచ్చిన పశువులకు వచ్చిన చిన్న పిల్లలకు వచ్చిన ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా మన కులదైవమైన మన తల్లి సీత్ల భవాని ని తలుచుకుంటూ జీవించుకుంటూ ముందుకెళ్లాం ఇది మన యొక్క బంజారాల సంస్కృతి ఇట్టి సీత్ల భవానిని ఏర్పాటు చేసుకున్న స్థలాన్ని మన పెద్దలందరూ పూర్వం నుంచి ఎవరు కూడా స్వాధీన పరచకుండా ఎవరికి ఎలాంటి హక్కులు లేకుండా కాపాడుతూ వచ్చి మనకు అప్పగించడం జరిగింది ఇట్టి స్థలాన్ని కాపాడుకోవాల్సిన మనమే ఈరోజు దున్నుకొని అందులో విత్తనాలు వేసుకోవడం జరుగుతోంది ఇట్టి విషయాన్ని మనం అందరం విచారించి రేపు రేపటి తరాన్ని ఇట్టి స్థలాన్ని కాపాడి వారి చేతిలో పెట్టవలసిన బాధ్యత మన అందరికి ఉన్నది దయచేసి తండ నాయకులు, ఉద్యోగస్తులు, వివిధ పార్టీ నాయకులు, సమాజ సేవకులు, నేటి బాలలు రేపటి పౌరులు, ప్రతి మహిళ, ప్రతి యువ నాయకులు మిత్రులందరికీ మనవి గమనించి పరిశీలించగలరని మన తండా సంస్కృతి ఎటువైపు వెళుతుంది ఒక పెగ్గు మందు కే బానిసలైదామా తండ గురించి మాట్లాడే నాధుడే లేడా మన తండాను కాపాడే బాధ్యత మన పైన లేదా మనం ఎవరి కోసం రాజకీయం చేస్తున్నాము ఇంత చదువులు చదివి ఎవరిని అభివృద్ధి చేస్తున్నాం ఇది కాదు మన బంజారా సంస్కృతి ఒకరికి సహాయం చేయడం స్థలం లేని చోట స్థలం ఏర్పాటు చేయడం దేవుళ్లను పూజించడం ఆపదలోన వారిని ఆదరించడం ఆదరించడం మన సంస్కృతిని మనం కాపాడుకోవాలి అయితే ఎన్నో సంవత్సరాల నుంచి బంజారా సాంప్రదాయంలో ఉన్న భూమి కొంతమంది స్వార్థ రాజకీయ ప్రతిపక్ష నాయకులు ఆ భూమిని కబ్జా చేశారని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారులు మరియు గ్రామంలో అందరూ కలిసి బంజారా భూములు కబ్జా కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు అయితే గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా కొనసాగుతున్న దేవతల యొక్క భూమిని కబ్జాకు గురికావడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు రాజకీయ నాయకులు బంజారాల భూమిపట్ల చొరవ చూపి సంస్కృతి సాంప్రదాయం రక్షించి ఆ భూమిని కబ్జాకు గురికాకుండా కాపాడాలని మోత్కుపల్లి పెద్ద తండ ప్రజలు కోరుకుంటున్నారు అయితే ఇలాంటి భూములు కబ్జా చేయడం వలన రేపటి మన తరం ఎటువైపు ప్రయాణం అవుతుందో అని సంస్కృతి సాంప్రదాయాలను రేపటి తరం మర్చిపోతారు అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి ఈ సమస్య పరిష్కారం దిశగా పయనించాలని కోరుతున్నారు.

# కార్పొరేట్ మతోన్మాద శక్తుల కోసం బిజెపి మోసం

**సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్**



**హుజూర్ నగర్ ఆగష్టు 17 ( నినాదం ):** గరిడేపల్లిలో ఇటుకల తయారీ కార్మికుల సమావేశం సతీష్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాదుల ప్రయోజనాల కోసం దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని మోసగిస్తుందని కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తూ లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చి కార్మిక వర్గం.యొక్క సూత్రాలను పెడచెవిన పెడుతుందని ప్రతిపక్షాలు లేని సమయంలో దొంగ చాటుగా అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు కేవలం కులం మతం ప్రాంతీయం జాతి లింగ పేర్లతో ప్రజలను చీల్చి గందరగోళం సృష్టించే ప్రయత్నంలో బిజెపి నడుస్తుందని అన్నారు రాబోవు రోజుల్లో బిజెపి అనుసరించే విధానాల వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కపుడి వీరస్వామి శీను బాలు శివ పార్వతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్ ఆగష్టు 17 ( నినాదం ):** వ్యవసాయ కళాశాల నిర్మాణానికి పాలకీడు మండలం, గుండ్లపహాడ్ పరిధిలోని ప్రభుత్వ భూమి, హుజూర్నగర్ మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నంబర్ 1041 ప్రభుత్వ భూములు అనువుగా ఉంటాయని రాష్ట్రనీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గం లో ప్రభుత్వ వ్యవసాయ కళశాల నిర్మాణాని కై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులతో కలిసి పాలకీడు మండలం గుండ్లపహాడ్ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములని, హుజూర్నగర్ రెవిన్యూ పరిధిలోని 1041 ప్రభుత్వ భూములని పరిశీలించారు.ఈ భూములకి రోడ్డు కనెక్టివిటీ ఉందని,సాగు చేయుటకి భూములు అనువుగా ఉన్నాయని , నాగార్జున సాగర్ ఎడుమకాల్వ ద్వారా సాగు నీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జానయ్య, డీన్ ఝాన్సీ రాణి, డి ఎస్ ఎ వేణు గోపాల్ రెడ్డి,లింగయ్య,జిల్లా ఎస్పి కె నరసింహ,ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్లు కమలాకర్,నాగార్జున రెడ్డి, ఎ ఓ కళ్యాణ చక్రవర్తి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**డోర్నకల్/మరిపెడ ఆగష్టు 17 (నినాదం న్యూస్):** గత రెండు రోజుల నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధి లో ఎడ్జెర్ల చెరువు మరియు పురుషోత్తమ గూడెం బ్రిడ్జి ని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ సందర్శిం చారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మాట్లాడుతూ జిల్లా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు,చెరువు లు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అనవసర ప్రయా ణాలు చేయవద్దు అని సూచిం చారు.అత్యవసరి సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసుల కు, సమాచారం అందిచాలని సూ చించారు.వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చ రికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించడం జరిగిందని సూచించామని తెలిపారు.అలాగే రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ,ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళ్ళు,గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు..ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ ,వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం,వరద పరిస్థితుల్లోఈ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయ కూడదు అన్నారు.వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్కు కాల్ చేయవచ్చు అన్నారు.ఈ సందర్భనలో ఎస్పీ వెంట సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ సతీష్,సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రధాని మోదీ మాటల గారడిని తిప్పి కొట్టాలి

**ప్రజలను మోసం చేస్తున్న బిజెపి బండారాన్ని ఎండగడతాం**

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జే.రమేష్**



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16 (నినాదం)** ప్రధాన మోడీ మాటల గారడీని తిప్పికొట్టాలని, మతం పేరుతో, దేవుళ్ళ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి బండారాన్ని ఎండగడతామని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి జే.రమేష్ అన్నారు.శనివారం పెబ్బేర్ లో సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో ఆగస్ట్ 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ చర్చిస్తుందని, పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులను బలోపేతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తామని, బిజెపి అధికారంలోకి వచ్చి11 ఏళ్లు గడిచిన సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని, సంపన్నుల ఆదాయం మాత్రం పెరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు నలుమూలల నుంచి ప్రతినిధులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీరామ్, పెబ్బేరు మండల సహాయ కార్యదర్శులు పెద్ద మొగులయ్య, గాంధీ, నాయకులు శాంతమూర్తి, పెద్ద మన్యం, రిక్షారాములు, గంధం శివ, ఎస్.చంద్రయ్య, జి.లక్ష్మన్న, గొర్ల వెంకటన్న, గంధం కృష్ణయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణ భగవానుడి

# ప్రతిమ ఊరేగింపు



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16 (నినాదం) :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక పెబ్బేరు కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కర్నూల్ రోడ్ లో ఆర్కే హోమ్ నీడ్స్ దగ్గర శ్రీ కృష్ణ భగవానుడి ప్రతిమను ప్రతిష్టించారు. శనివారం పూజా కార్యక్రమాల అనంతరం ఊరేగింపు నిర్వహించారు. హోమ్ నీడ్స్ నుండి కొల్లాపూర్ చౌరస్తా మీదుగా వనపర్తి రోడ్ సుభాష్ చౌరస్తా వరకు ఊరేగింపుగా వెళ్ళి తిరిగి అదే మార్గంలో శ్రీ కృష్ణ కొలువు వేదిక వద్దకు అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ ప్రతిమ ఊరేగింపు నిర్వహించారు. జయ కృష్ణ నినాదాలతో, భగవద్గీత శ్లోక ఉచ్చారణ లతో భక్తులు పరవశించి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక పెబ్బేరు కమిటీ అధ్యక్షుడు జి.శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, హుజూర్, రంగస్వామి, సమత, విజయలక్ష్మి, వరలక్ష్మి, జయలక్ష్మి, కొత్తకోట భాస్కర్ రెడ్డి, వనపర్తి వెంకట్రాములు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


## మహా గర్జన సభను

# జయప్రదం చేయండి



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16 (నినాదం) :** దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే మహా గర్జన సభను జయప్రదం చేయాలని వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మాకం శ్రీనివాసులు, కొమ్ము కేశవులు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారుల మహాసభ హైదరాబాదులో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి వీహెచ్పీఎస్, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని వారు తెలిపారు. దివ్యాంగులకు రూ.6000 పెంచాలని, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, ఇతర పెన్షన్లు రూ.4000 లకు పెంచాలని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, గంధం లక్ష్మయ్య మాదిగ, గంధం కృష్ణయ్య మాదిగ, పి.శ్రీనివాసులు, ఉష కుమార్, బాజా శేఖర్, కృష్ణవేణి, తిరుపతి మాదిగ, పరశురాముడు, రమేష్ మాదిగ, శాంతి కుమార్, వెంకటరాముడు, రేవల్లి శ్రీను, నాగరాజు మాదిగ, బాలరాజు, వడ్డేమాన్ రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**భూపాలపల్లి ఆగష్టు 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమలాపూర్ సమీపంలోని బొగ్గులవాగు దగ్గర ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గడ్డిగానిపల్లికి చెందిన కొండగుర్ల రాజేందర్ (30) అనే వ్యక్తి మృతి చెందినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. రాజేందర్ తన మిత్రులతో కలిసి నాగారంలో పొలం పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా భూపాలపల్లి నుంచి కాటారం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టిందని తెలిపారు.ఈ ప్రమాదంలో రాజేందర్ అక్కడికక్కడే మృతి చెందగా సల్లూరి జలందర్, గజ్జ వెంకటేష్లకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడ్డ వారిని వైద్యం కోసం హన్మకొండ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బస్సులు ఆపాలని

# ప్రయాణికులు ఆందోళన



**కోదాడ,ఆగష్టు 17(నినాదం):** సురక్షిత గమ్యాలను చేర్చేందుకు ప్రభుత్వం ప్రజల కోసం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది. ప్రయాణికుల దేవులుగా భావిం చేట టువంటి ఆర్టీసీ ఇప్పుడు అదే ప్రయాణికులను ఇబ్బం దులకు గురిచేస్తుందనీ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.కోదాడ పట్టణం లోని హుజూర్నగర్ రోడ్డులో ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు నిలుచున్న ఆపకుండా వెళుతుండడంతో మహిళా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసి బస్సుకు అడ్డంగా నిలుచుని బస్సు ఎందుకు ఆపరంటూ తమ నిరసన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లాలసి ఉండగా ఒకటి కాదు రెండు కాదు ఐదు బస్సులు పోయిన బస్సు ఎందుకు ఆపరని మేము ఎలా ఇండ్లకు చేరాలంటూ వారు ప్రశ్నించారు. ఎక్స్ప్రెస్లు ఆపట్లేదు కనీసం పల్లె వెలుగు బస్సులు కూడా ఆపరా! ప్రయాణికులు అంటే ఆర్టీసీకి అంత చులకనగా ఉందా అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్పెషల్ బస్సులు అంటూ చార్జీల మోత మోగిస్తున్నారంటూ వారు ఆరోపణ చేశారు.

## విలియం కేరి

# జయంతి వేడుకలు




**సూర్యాపేట ప్రతినిధి ఆగష్టు 17 (నినాదం) :** సూర్యాపేట పట్టణం కేంద్రంలోని భేతస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో విలియం కేరి 264 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రేవాడ జలగం జేమ్స్, పట్టణ అధ్యక్షుడు గాబ్రియల్, చార్లెస్ హోం వ్యవస్థాపకులు జాటోతు డేవిడ్ రాజు, పాల్గొని ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ఈ కార్యక్రమంలో కోర్నేలీ పాల్, అపోలో ,రూబెన్ ,ప్రేమ్ సాగర్ హోసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయంలో

# కాంగ్రెస్ నాయకుల పూజలు



**నర్సంపేట, ఆగష్టు 17(నినాదం):** నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి మెంబర్ పెండెం రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, కార్యదర్శులు గిరిగాని రమేష్, మోటల్లో రవి,పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి,నాంపెల్లి వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలువుల మధుకర్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్,రామగోని సుధాకర్, వార్డ్ అధ్యక్షులు రామగోని శ్రీనివాస్,న్యాడెలో నగేష్, మహిళ కమిటీ అధ్యక్షురాలు ధోని కీర్తన, కాంగ్రెస్ నాయకురాళ్లు ఆడెపు రమ, నూనె పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుగుల మాధవరెడ్డి, అప్పల శ్రీకాంత్,దుసరి కర్ణాకర్,శంకర భక్తుల శివప్రసాద్, మెరుగు కిరణ్,కిషోర్,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



**భూపాలపల్లి ఆగష్టు 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన పెద్ద లక్ష్మి (50) అనే మహిళ పాము కాటుతో మృతి చెందినట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు. పెద్ద లక్ష్మి ఇంట్లో బోజనం చేస్తున్న క్రమంలో కాలుకు పాము కాటు వేసిందని, ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు విజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**మహాదేవపూర్ ఆగష్టు 17, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఆదివారం సూరారం అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించగా కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారని, వారు తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిలో ఏడుగురు దొరకగా వారి వద్ద నుండి 4,430 రూపాయలు, పేక ముక్కలు దొరికాయని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## యువకుడు గొంతు కోసిన గుర్తుతెలియని వ్యక్తులు




**మిర్యాలగూడ ఆగష్టు 17 (నినాదం) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీలోని గుర్తు తెలియని దుండగులు యువకుడి గొంతు కోసిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. బాధితుడు ఈశ్వర్ అని స్థానికులు గుర్తించారు. ఈశ్వర్ ది హత్యానా లేక ఆత్మహత్య అని తెలియాల్సి ఉంది. ప్రేమ కారణంగానే జరుగుండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. మొత్తిరాం చేరుకొని విచారణ చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా రమావత్ రాజా



**నల్లగొండ ప్రతినిధి ఆగష్టు17( నినాదం):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన రామావత్ రాజా తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం జిల్లా కేంద్రంలో టీజీఎంఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మీసేవ ఫెడరేషన్ సభ్యుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ కమిటీ సభ్యులు జిల్ల ఉపాధ్యక్షుడిగా ఎన్ను కున్నారు అనంతరం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా టీజీఎమ్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ రాజా మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ మీసేవ కేంద్రాల నిర్వహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నిత్యం అందుబాటులో ఉంటూ మీసేవ కేంద్రాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు అదేవిధంగా టీజీఎంఎఫ్ యూనియన్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మోహిత్ బాలరాజు ముఖేష్ వినోద్ జిల్లా అధ్యక్షుడు క్రాంతి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు రహీం మీడియా కోఆర్డినేటర్ రమేష్ హోమ్ ప్రసాద్ వెంకటేశ్వర్లు అంజి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఆగష్టు 17(నినాదం):** మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం పద్మ, జంగయ్య ల కూతురు లౌక్య , వంశీ ల వివాహం మండలంలోని జె పి. ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ జడ్పీటీసి హరి లాల్ ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 32 పశువుల పట్టివేత

**కోదాడ,ఆగష్టు 17(నినాదం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 32 పశువులను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రాజమండ్రి సమీపంలో గల జగ్గంపూడి పశువుల సంత నుండి 32 గేదెలను డీసీఎం లో ఎక్కించుకొని హైదరాబాద్ కబేలాకు తరలిస్తుండగా ఆదివారం ఉదయం రెండు గంటల సమయంలో రామాపురం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నట్లుగా తెలిపారు. పట్టుకున్న పశువులను నకిరేకల్ గోషాలకు తరలించినట్లుగా ఎస్సై తెలిపారు. డిసిఎం డ్రైవర్ ఎర్రశెట్టి సాయి హేమంత్ రాజకుమార్ ,హెల్పర్ ఎలమంచిలి రాంబాబు, పశువుల కొనుగోలు దారుడైన శ్రీను, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

# ఘనంగా గోకుల అష్టమి వేడుకలు



**చింతపల్లి, ఆగష్టు 17(నినాదం):** మండలంలోని వివిధ గ్రామాల్లో గోకుల అష్టమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజారి శ్రీ ఆదిత్యుని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో యాదవ బాలలు ఉట్లు కొట్టే వేడుకల్లో పాల్గొన్నారు. ప్రశాంతపురి తండాలో గిరిజన బాలబాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.

# వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం



**చింతపల్లి, ఆగష్టు 17 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా మెడికల్ కాలేజ్ 2005 బ్యాచ్ కి చెందిన వైద్య విద్యార్థులు 2010 లో వైద్య గర్జన తో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన జ్ఞాపకాలను గుర్తు చేస్తూ 2005 బ్యాచ్ రీ యూనియన్ సందర్భంగా డాక్టర్ దుర్గా కిరణ్ ఆధ్వర్యం లో ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బొంగు రమేష్ 2005 బ్యాచ్ వైద్య గర్జన ఉద్యమ నాయకులైన డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ వంశీకృష్ణ లను ఘనంగా సన్మానించారు.2005 బ్యాచ్ వైద్య విద్యార్థులు డాక్టర్ మంచాల సందీప్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నక్క శ్రీకాంత్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



**మహాముత్తారం ఆగష్టు 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని బంజారా కాలనీలో శనివారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘ నంగా జరుపుకున్నారు. రాత్రి ఉట్టి కార్యక్రమాన్ని యువకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా చిన్నారులు శ్రీ కృష్ణు డు, గోపిక వేశా ధారణలు అందరిని ఆకట్టుకున్నారు. వేషధారణ ప్రదర్శన కాలనీ వాసులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులందరూ కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎంజాయ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో యువతి, యువకులతో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువతీ, యువకులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## పిఎస్‌హెచ్ఎంఏ
# రాష్ట్ర ఎన్నికల అధికారిగా నూతి మల్లన్న



**ధర్మారం ఆగస్టు 17( నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక పాఠ శాలల హెడమాస్టర్స్ అసోషియేషన్ ఎన్నికల అధికారిగా మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యుడు నూతి మల్లన్నను నియ మించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బి. మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించుటకు గాను ఈ నియామకం చేయటం జరిగిందన్నారు. తనను రాష్ట్ర ఎన్నికల అధికారిగా నియమించటం పట్ల నూతి మల్లన్న సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కార్యావర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను నూతి మల్లన్న విజయవంతంగా నిర్వహించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు బి.మురళీధర్,రచ్చ మురళీ తో పాటు ఎన్నికల అధికారి నూతి మల్లన్నను కూడా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులతో బాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

**ధర్మారం ఆగస్టు 17 (నినాదం):**



నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మహిళ జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చల్లా రాజమ్మ, గత కొన్ని సంవత్సరాలుగా బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు అదే క్రమంలో ఆమె ఇట్టి వ్యాధి కారణంగా మనసికంగా కృంగిపోయి తన జీవితం పై విరక్తి చెంది, శనివారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఆమె తన ఇంటికి సమీపంలో ఉన్న ఒక చేద బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని ఆమె కొడుకు అయిన చల్లా గంగయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

## ప్రజలు కార్గో సేవలు
# సద్వి నియోగం చేసుకోవాలి
### -స్థానిక బస్టాండ్ లో కార్గో సేవలు ప్రారంభం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 17(నినాదం):**
ప్రజలు కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని రాజు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో కార్గో సేవలను ఆ యన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు. సాదుల సుగుణాకర్,లచ్చన్న, కం ట్రోలర్ రమేష్, దూడం ప్రకాష్, చంద్రమౌళి, జ క్కుల శంకర్, లక్ష్మీనారాయణ తదితరులు పా ల్గొన్నారు.

# ప్రజలకు దంత సేవలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

### టిడిఎస్ఎ చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్

### వయసులో చిన్న సామాజిక సేవలో పెద్ద

### పల్లెల నుంచి పట్నం వరకు ఉచిత దంత వైద్య సేవలు

### 8వేల మంది యువతకు దంత వైద్యంపై అవగాహన





**సుల్తానాబాద్, ఆగస్ట్ 16(నినాదం):**
ప్రజలకు దంత సేవలపై అవగాహన కల్పించడమే తన లక్ష్యమని తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అ సోసియేషన్ చైర్మన్ బాలసాని మణిదిప్ గౌడ్ స్ప ష్టం చేశారు. రెండు పదుల వయసులో తెలం గాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ స్థాపించి, దంత విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపుతున్నా డు. తెలంగాణ డెంటల్ హెరాల్డ్ పేరుతో దంత వైద్య విద్యా ర్థుల గొంతుకుగా వార్త పత్రిక ని ప్రా రంభించి, ప్రతి ఆదివా రం ప్రచురణ చేస్తున్నారు. అలాగే దంత వైద్య విద్యా ర్థులకు అందుబాటు లోకి తన తల్లి పేరు మీద సూపర్ డెంట్ శృతి సీరి స్ని తీసుకువచ్చారు.2027 కల్ల సూపర్ డెంట్ శృ తి సీరిస్ ను అన్ని కాలేజీలో అందుబాటులోకి తే నున్నారు. దంత వైద్య విద్యార్థులు వారి కుటుంబ సభ్యుల కోసం డెంటికోస్ బ్లడ్ బ్యాంక్ ని ఏర్పాటు చేశారు. ఆపదలో ఉన్న రక్తం అత్య వసరం ఉన్న దంత వైద్య విద్యార్థులకు వారి కుటుంబ సభ్యుల కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, టిడిఎస్ఏ బుక్ డో నేషన్ డ్రైవ్ నుండి ఏర్పాటు చేశారు. దింట్లో గ్రా డ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల నుంచి బుక్స్ తీసుకుని విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నారు, అంతే కాకుండా త్వరలో టిడిఎస్ఏ లైబ్రరీ ప్రారం భించనున్నారు. అటు విద్యార్థుల కోసం కాకుం డా ఇటు ప్రజలకు ఉచితంగా దంత పరిక్షలతో అ వగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. గ్రామీ ణ ప్రాంతా ప్రజల కోసం పల్లె దంత సేవ కార్యక్ర మాన్ని గత ఏడాది 2024 , డిసెంబర్ 14న సిద్ది పేట జిల్లాలోని గొట్లమిట్ట గ్రామంలో ప్రారంభించి, ఇప్పటి వరకు సుమారు 14 గ్రామల ప్రజలకు ఈ కార్య క్రమం ద్వారా సేవలను అందించారు. పట్ట ణ, బస్తీ ప్రజల కోసం బస్తీ డెంటల్ చెక్ అప్ కార్య క్రమన్ని ఈ సంవ త్సరం జనవరి 17న పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో ఈ కా ర్యక్రమన్ని ప్రారంభించారు. సుమారు ఇప్పటి వ రకు 800 పైగా ప్రజలకు ఉచితంగా పరిక్షలు నిర్వ హించి, మందు లు అందజేశారు. అదే విధంగా కా లానికి అనుగు ణంగా డిజిటల్ పద్ధతిలో ప్రజలకు సులభంగా ఉండాలి అని టిడిఎస్ఏ డిజిటల్ డెం టల్ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రామాన్ని ప్రారంభించారు. ఈ సేవ ద్వారా మొబైల్ లో తమ పంటి సమస్య లను టిడిఎస్ఏ వాట్స్ అప్ లో ఏర్పాటు చేసిన ఛానల్ లో ఫామ్ లో సమస్య పంపిస్తే, 6 గంటలో గా వాలింటర్ కాల్ చేసి సమస్య తెలుసుకొని ప రిష్కారం చెబుతారు. మళ్ళీ ప్రతి 24 గంటలకు కాల్ చేసి పంటి నోప్పి ఎలా ఉందని తెలుసుకుం టారు ,48 గంటల్లో తగ్గకపోతే 5-12 కి మీ దూరం లో ఉన్న డెంటల్ క్లినిక్ కి రిఫర్ చేస్తారు అంతే కాకుండా 60 శాతం రాయితీ తో పాటు మొదటి సారి ఉచితంగా మందులు ఇస్తారు.ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు దంత వైద్యం పై అవగాహన తో పాటు సులభం చేస్తున్నారు. అంతే కాకుండా యువత కి దంత వైద్యం ఎంతో ముఖ్యం అని రా ష్ట్రంలో ఉన్న స్కూల్ మరియు కాలేజీ విద్యార్థు ల కోసం టిడిఎస్ఏ ఫ్రీ డెంటల్ క్యాంపు తో పాటు టిడిఎస్ఏ డిజిటల్ డెంటల్ అవేర్నెస్ కార్యక్రమ న్ని చేస్తున్నారు. టీడీఎస్ఏ ఫ్రీ డెంటల్ క్యాంపు లో భాగంగా ఇప్పటి వరకు7500 పైగా ఉచితంగా దం త పరిక్షలు నిర్వహించి మందులు అందజేశారు, ఈ టిడిఎస్ఏ ఫ్రీ డెంటల్ క్యాంపుని మొదటి సారి పెద్దపల్లి జిల్లాలోని సుల్తా నాబాద్ లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి గా సిర్పూర్ కాగాజ్ నగర్ శా సనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు ప్రారంభిం చారు మార్చి 27,2024 లో ప్రారంభించిన ఈ కా ర్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గత సంవత్సరం శ్రీవాణి డిగ్రి, పీజి కాలేజీలో ప్రారంభిం చిన టిడిఎస్ఏ డిజిటల్ డెంటల్ అవేర్నెస్ కార్య క్రమన్ని ఇప్పటివరకు సుమారు 8వేల కు పైగా యువతకి దంత వైద్యం పై అవగాహన కల్పిస్తు న్నారు. ఈ కార్యక్రమంలతో పాటు గా పర్యావర ణం కోసం హరిత చిరునవ్వు కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి డెంటల్ స్టుడెంట్ ఒక్క మొక్క నుంచి నాటలి అని పిలు పునిచ్చారు.ఇలా విద్యార్థుల కోసం వ్యాస , పోస్ట ర్ , సెమినార్ తో పాటు పలు కాంపొటిషన్స్ నిర్వ హిస్తూ, దంత వైద్య విద్యార్థుల నుంచి ప్రోత్సాహి స్తునారు . మహిళా దంత వైద్య విద్యార్థుల కోసం టిడిఎస్ఏ మహిళా శక్తి విభాగాన్ని ఏర్పాటు చేశా రు. అన్ని దంత వైద్య కాలేజీల్లో ఆంటి ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేశారు. అటు విద్యార్థుల స మస్యలను తక్షణమే పరిష్కరిస్తునారు . తెలంగా ణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ లో చైర్మన్ బాలుసాని మణిదిప్ తో పాటుగా వైస్ చైర్మన్లు, 14 మంది సెక్రటరీ లు , 14 కాలేజ్ ప్రెసిడెంట్ లు , 33 మంది జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు ని రంతరం అటు విద్యార్థుల సమస్యలను దంత వైద్య పై అవగాహన కార్యక్రమాలతో ముందు కు సాగుతున్నారు, అంతే కాకుండా రా బోయే రోజు ల్లో తాండా, గూడెం ప్రజల కోసం దంత వైద్యం అం దుబాటులో తీసుకుం టారాన్నారు .2027 కల్ల హైదరాబాద్ , వరంగల్ కేంద్రంగా రెండు టిడి ఎస్ఏ కార్యాలయలను ఏర్పాటు చేయనున్నారు.

# మహిళల నిరసన

**మంథని ఆగస్టు 17 (నినాదం):**
చినుకురాలితే చిత్తడవుతున్న రోడ్లపై నడవాలంటే నరకం కన్పిస్తుందంటూ మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం పోచమ్మవాడ వాటర్ ట్యాంక్ సమీపంలోని వాడలోని బురదరోడ్డుపై వరినాట్లు వేశారు. మంత్రి నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో మహిళలు నిరసన చేపట్టడం చర్చనీయాంశమైంది. మంత్రి శ్రీధర్‌బాబు సామాన్య ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మంథనిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లామని గొప్పలు చెప్తున్న మంత్రి కనీసం మట్టి రోడ్లు లేకుండా చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు కురిసి రోడ్లన్ని బురదమయమై నడవలేని పరిస్థితులు నెలకొన్నాయని



వారు వాపోయారు. మా కష్టాలను పట్టించుకుని వెంటనే సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు
# జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని



**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం):**
సుల్తానాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశా ల విద్యార్థిని ఎస్ సాత్విక 15 సంవత్సరాల విభా గంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ట్లు పాఠశాల పిడి వెంకటేష్ తెలిపారు. శనివారం రామగుండం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి సోమవారం హైదరాబాదులో జరిగే రా ష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వివరించా రు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. దివాకర్,ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు అభినందించారు.

# చిన్నకల్వలలో క్రీడాకారిణి పీ.వీ. సింధు సందర్శన



సుల్తానాబాద్, ఆగస్ట్ 17 (నినాదం): సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఆదివారం ప్రముఖ భారతీయ బ్యాడ్మింటన్ క్రీడా కారిణి పీ.వీ సింధు దంపతులు సందర్శించారు. ఒలింపిక్ పోటీల్లో రజక పథకం సాధించిన తొలి భార తీయ మహిళగా రికార్డు సృష్టించిన పీ.వీ సింధు దంపతులు గ్రామంలోని సంకట విమోచన రామభక్త వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం పీ.వీ సింధు కుటుంబ సభ్యులైన ఆ లయ నిర్వాహకులు వంగపెల్లి అనసూయ దేవి - సుగుణాకర్ రావు దంపతుల నివాసం లో కలిసి మాట్లాడి, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలు సుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులందరి తో కలిసి సెల్ఫీ దిగారు. వారి వెంట తిరుమల్ రా వు, గౌరవెల్లి కృష్ణారావు, కుశయ్యరావు తదితరు లున్నారు.

## కౌన్సెలింగ్ పేరుతో పిలిపించి
# చితకబాదిన ఎస్సై సురేష్ సస్పెండ్



**చెన్నూరు ఆగస్టు 17(నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా నీల్వా యి పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్‌పై సస్పెన్షన్ వేటు పడింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదంలో జోక్యం చేసుకున్న ఆయ న, బాధితుడిని లంచం కోరినట్లు ఆరోపణలు వచ్చాయి లంచం ఇవ్వలేదనే కార ణంతో బాధితుడిని చితకబాదినట్టు తెలుస్తోందిబాధితుడు అల్లాను కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు దర్యాప్తు జరిపి, సదరు ఎస్ ఐ పై ఉన్న ఆరోపణలు నిజమని నిర్ధారించడంతో ఎస్సై సురేష్‌ను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు నెలరోజుల క్రితమే నీల్వాయి పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయిన ఎస్సై సురేష్, వివిధ అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడంతో పాటు పలువురిని చితకబాదినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు....

# దోమల నివారణకు చర్యలేవి

### పత్తా లేని ఫాగింగ్

### ప్రజా ఆరోగ్యం పై పట్టింపేది

### ఆరు బయట నిలబడడానికి జంకుతున్న ప్రజలు

### పెరుగుతున్న జ్వర బాధితులు





**సుల్తానాబాద్, ఆగస్ట్17(నినాదం):**
దోమల నివారణకు చర్యలు చేపట్టడం లేదంటే మున్సిపల్ అధి కారుల నిర్లక్ష్యం, వారి పనితీరు స్పష్టంగా కనిపిస్తుంది.ఇటీవల వరుస గా వర్షాలు కురడంతో దోమలు పెరిగిపట్టణ ప్రజలు ఇబ్బందు లకుగురి చేస్తున్నాయి. రాత్రనక పగలనక దోమ లు దడ పుట్టిస్తూ, ఆరు బయట నిలబడితే చాలు దోమలు ముఖంపై కండ్ల ముందు తిరుగుతూ ప్రజ లను కుడుతున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు పా డిన దోమ కాటు నుండి తప్పించుకోలేక పోతున్నా రు. దీంతో ప్రజలు చికెన్ గున్యా, టైఫాయిడ్, డెం గ్యూ వ్యాధుల బారిన పడతామని భయంతో వ ణికిపోతున్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ మండ లం లో డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, మున్సిపల్ కేంద్రంలో కూడా టైఫాయిడ్, దగ్గు తో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇంత జ రుగుతున్న పాలకవర్గం లేక, దోమల నివారణ పై మాట్లాడే వారు కరువయ్యారు. ప్రతి వార్డు ఇన్చా ర్జి దినదినం వార్డుల్లో పర్యటిస్తూ వార్డు సమస్య లు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి,కానీ వార్డ్ ఇన్చార్జిలు వార్డు పర్యటనకు రావడంలేదని ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఫాగింగ్ చేసేవారని, ఇప్పుడు ఎందుకు చేయడం లేదని, బల్దియా అధికారుల పనితీరు రోడ్డు మీద సున్నం లాగానే ఉందని అంటున్నారు. ఇకనైనా బల్దియా అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి, దోమల నివారణ కు చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరారు.

**దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలి....**
బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుమార్ దోమల నియంత్రణకు చర్య లు చేపట్టాలి అని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కందునూరి కు మార్ డిమాండ్ చేశారు. గతంలో పలు వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్, నివారణ మందులు పిచి కారి చేసేవారని, నెలలు గడుస్తున్న ఫాగింగ్ పత్త లేదని అన్నారు.పూర్తి స్థాయిలో యంత్రాలు ఉన్న, ఫాగింగ్ ఎందుకు చేయడం లేదని, ప్రజల ఆరోగ్యంపై పట్టింపు లేదా అని అధికారులను ప్ర

## కొత్త గోల్ తండాలో
## ఘనంగా ముత్యాలమ్మ జాతర



**కోదాడ,ఆగస్టు 17(నినాదం న్యూస్):**
ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేణు తెలిపారు. అనంతగిరి మండలం కొత్త గోల్ తండ గ్రామంలోని ఆదివారం ముత్యాలమ్మకు మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామమంతా అభివృద్ధి చెందాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పూజించినట్లు వారు తెలిపారు .ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గణపతి నవరాత్రులు
# ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి
### - ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm% లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ వెబ్సైట్ లో వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ లో వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. భద్రత,బందోబస్తు కొరకే ఈ ఆన్లైన్ నమోదు విధానం తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలిపారు.

## కాగజ్ నగర్ అటవీ
# కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే పిలుపు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17(నినాదం):**
జీవో నెంబర్ 49 పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ఈనెల 18 న సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ అటవీ శాఖ కార్యాలయం ముట్టడికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ జారీ చేసిన జీవో నెం.49 ని పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం విరమించేది లేదని అన్నారు. నియోజకవర్గంలోని దిందా పోడు రైతులతో పాటు వివిధ మండలాలలోని పోడు రైతులకు సంఘీభావంగా 18న సోమవారం ఉదయం 9 గంటలకు కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయాన్ని వేలాది మంది పోడు రైతులు మరియు ఫారెస్ట్ అధికారుల బాధితుల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం వలన సమస్య జటిలమైందే తప్పించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరిద్దాం అనే ఆలోచనే ఫారెస్ట్ అధికారులకు లేకపోవడం దారుణమన్నారు.కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీ దండే విఠల్ ఫారెస్ట్ అధికార్లకు వత్తాసు పలుకుతూ బీసీలకు పోడు భూములపై హక్కు లేదనడం అన్యాయం అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీకి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. దిందా పోడు రైతులు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే వారిని దారుణంగా హింసించి తిరిగి దిందాలో వదిలిపెట్టారని అన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన నిర్బంధకాండ కన్నా ఎక్కువగా నిర్బంధం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతుందని విమర్శించారు. కాగజ్నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడికి పోడు రైతులు, ఆదివాసి సంఘాలు, అఖిల పక్షాల నాయకులు, ఫారెస్ట్ బాధితులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల యజమానులకు
## పోలీస్ నోటీసులు



**మహాదేవపూర్ ఆగస్టు 17, ( నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పశువుల యజమానులకు పోలీస్ లు నోటీసులు జారీ చేశారు. రోడ్లపై పశువులను వదిలితే కఠిన చర్యలు తప్పవని, పశువులను రోడ్లపై వదలకుండా జాగ్రత్తలు యజమానులే తీసుకోవాలని వారు తెలిపారు. రోడ్లపై పశువులు ఉండటం వల్ల బారి వాహనాల రాకపోకలతో అవి మృతి చెందితే నష్టం వాటిల్లుతుందని, ద్విచక్ర వాహనదారులు యాక్సిడెంట్ కు గురవుతున్నారని పశువుల యజమానులే తమ పశువులను కాపాడుకోవాలని వారు కోరారు. ఒకవేళ రోడ్లపై వదిలితే గ్రామపంచాయతీ పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా వేయడమే కాకుండా పశువులను గోశాలకు తరలిస్తామని వారు నోటీసులలో హెచ్చరించారు.

# నిస్వార్థ సేవకు సలామ్

**రఫీ హెల్త్ ఫౌండేషన్ పేదలకు వరం**
**ఆపత్కాలంలో ఉచిత వైద్య సేవలు**
**ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ మహ్మద్ రఫీ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నేటి సమాజంలో పైసా ఆశించకుండా నిస్వార్థంగా సేవలు చేసేవారు అరుదుగా కన్పి స్తారు. ప్రస్తుత కాలంలో ధనార్జనే ధ్యేయంగా కొందరు వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు. ఇందుకు బిన్నంగా ఆపత్కాలంలో పేద వర్గాలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నా డు డాక్టర్ మహ్మద్ రఫీ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాగారం గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన రఫీ తన కష్టాలు, బాధలను గుర్తించి తోటి వారికి తనవంతు సేవలు అందిస్తున్నాడు. రఫీ ఫౌండేషన్ ద్వారా





చేస్తున్న సేవలకు ఉన్నతాధికారులు, ప్రజలు ఆయనను అభినందించి సత్కరిస్తున్నారు.

**1998లో రఫీ హెల్త్ ఫౌండేషన్ స్థాపన..**

మానవత్వంతో ఆలోచన చేసే రఫీ తన సేవలను మరింత విస్తృతం చేయాలనే గొప్ప ఆలోచనతో రఫీ హెల్త్ ఫౌండేషన్‌ను 1998లో స్థాపించాడు. ఇక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అనేక గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రారంభించాడు. తన సొంత ఖర్చులతో వందలాంది రోగులకు అత్యవసర చికిత్సలు చేయడంతో పాటు మందులు కూడా అందజేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

**కరోనా విపత్కర పరిస్థితుల్లో..**

కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం రఫీ తనవంతు సేవలు అందించారు. కరోనా మహామ్మారి విజృంబించిన నేపథ్యంలో ప్రభుత్వాలు లాక్ డౌన్ విధించాయి. ఈ క్రమంలో అనేక మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి కష్టాలను గుర్తించిన రఫీ పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం, ఆర్థికసాయం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. ఇలా లాక్‌డౌన్ సమయంలో



సైతం తన సేవలను కొనసాగించి అందరి మన్ననలు పొందారు.

**గొత్తికోయ గిరిజనులకు సేవలు..**

చత్తీస్ గడ్ నుంచి వలస వచ్చి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం అటవీ ప్రాంతంలో నివాస ముంటున్న గొత్తికోయ గిరిజనులకు రఫీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రత్యేక గిరిజన గూడెంలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గిరిజనులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు.

**మేడారం జాతర సమయంలో..**

మేడారం సమ్మక్క సారలమ్మ జాత రలో సమయంలో సైతం రఫీ తన వైద్య సేవలను ఉచితంగానే అం దించారు. జాతరలో కలుషిత వాతావరణం కారణంగా రాంపూ ర్, సందిగాను. నాగారం అజంన గర్, మినాజీపేట, కిష్టాపూర్, నర్సింగాపూర్, పెగడపల్లి, నిమ్మగూడెం యమన్ పల్లి, కోసంపేట, కొత్తపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది డయేరియా బారిన పడ్డారు. ఈ క్రమంలో వారికి తన సొంత ఖర్చులతో అవసరమైన మందులు, ఇతరత్రా వస్తువులు అందజేసి తన మానవత్వం చాటుకున్నారు.

**వ్యాధుల పట్ల అవగాహన..**

అటవీ గ్రామాల్లోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. రఫీ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాముత్తారం, భూపాలపల్లి, మహదేవ్‌పూర్, కాటారం, పలిమెల మండలాల్లోని అటవీ గ్రామాల ప్రజలకు తనవంతు సేవలు అందిస్తూనే ఉన్నారు. ఒకవైపు వైద్య వృత్తి ద్వారా సేవలు అందిస్తూనే మరోవైపు సామాజిక సేవలు అందిస్తున్నారు.










## కాంగ్రెస్ పాలనలో ఆలయాల అభివృద్ధి




**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆల యా ల అభివృద్ధి జరిగిందని ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలన లో దేవాలయాల అభివృద్ధి మరుగున పడిందని విమర్శించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పాలనలో దేవాలయానికి 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, వాసు శెనగాని రాంబాబు గౌడ్ ,రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి , సాయి కృష్ణ ,ఆలేటి మాణిక్యం పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తం

**మోరీలు శుభ్రం చేస్తలేరు..**
**గడ్డి తొలగిస్తలేరు..?**
**గోవర్ధనగిరి గ్రామంలో గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం**





**హుస్నాబాద్, ఆగస్టు 17 (నినాదం) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో గ్రామ పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చెత్త తొలగించరు..? వర్షాకాలంలో రోడ్లపై మొలచిన గడ్డిని తీసివేయరు. మోరీలను శుభ్రం చేయరు. ఇలాంటి పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో పరిపాలన వ్యవస్థ నడుస్తుంది. దీనిపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శులు వీధి వీధి తిరుగుతూ సమస్యలను పట్టించుకోరని గ్రామ పంచాయతీలకే పరిమితమై పనులు చూసుకొని పోతారే తప్ప గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తలేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సంఘట అక్కన్న పేట మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో రోడ్లపై ఎపుగా పెరిగిన చెట్ల కొమ్మలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందని మోరీలలో నీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగిపోయి జ్వరాల బారిన గ్రామస్తులు పడుతున్నారని వీధులలో ఉన్నటువంటి రోడ్లపై గడ్డి ఎక్కువగా పెరగడంతో నడవడానికి కష్టంగా మారిందని ఇలాంటి ఎన్నో సమస్యలు గ్రామంలో



ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం తోటే ఇదంతా జరుగుతుందని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పరిపాలన వ్యవస్థ పై సమీక్షలు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# NINADAM CINEMA

## మెగా డాటర్ నిహారిక స్పెషల్ పోస్ట్




మెగా డాటర్ నిహారిక ప్రస్తుతం నిర్మాతగా వ్యవహరిస్తోంది. మొదట్లో నటిగా రాణించింది. నాగ శౌర్య సరసన ఒక మనసు సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ మూవీ బాక్సాఫీసు వద్ద అంతగా ఆడలేదు. కానీ నిహారిక యాక్టింగ్‌కు మాత్రం మంచి మార్కులే పడ్డాయని చెప్పుకోవచ్చు. తర్వాత నాన్న నాగబాబు తో కలిసి నాన్నకూచి వెబ్ సిరీస్‌లో కూడా నటించి.. ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. అవకాయ్, డెడ్ పిక్సెల్స్ వెబ్ సిరీస్‌ల్లో కూడా తన అద్భుతమైన నటనను కనబర్చింది. అంతే కాకుండా.. సూర్యాకాంతం, హ్యాపీ వెడ్డింగ్ వంటి సినిమాల్లో కూడా అవకాశం కొట్టేసి.. నెటిజన్లను ఆకట్టుకుంది. ప్రస్తుతం నిర్మాతగా తన టాలెంట్ చూపిస్తోంది. నిర్మాతగా మొదటి మూవీగా కమిటీ కుర్రాళ్లు చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ మూవీ ప్రేక్షకుల అంచనాలకు రీచ్ అవ్వడంతో నిహారిక నిర్మాతగా మంచి పేరు సంపాదించుకుంది. విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు సంపాదించుకుంది. మెగా డాటర్ తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఏదో ఒక పోస్టుతో తరచూ అభిమానుల్ని అలరిస్తుంటుంది. తాజాగా నిహారిక నెట్టింట ఓ పోస్ట్ పెట్టింది. ఫ్రెండ్స్‌తో వెకేషన్ వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా అక్కడ తన స్నేహితురాల్ని వెనకనుంచి హగ్ చేసుకుంటోన్న ఫొటో పంచుకుంది.

## సీనియర్ నటి కాజల్ లేటెస్ట్ లుక్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'లక్ష్మీ కళ్యాణం' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. అలాగే తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే బిజినెస్ మ్యాన్ అయినటువంటి గౌతమ్ కిచ్లూను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అలాగే ఓ బాబుకు జన్మ కూడా నిచ్చింది. దీంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఈ భామ 'సత్యభామ' మూవీతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది. 'సికిందర్' కన్నప్ప సినిమాలతో మన ముందుకు వచ్చింది. బాలీవుడ్‌లో కూడా నటించి ఈ అమ్మడు ప్రేక్షకుల్ని అలరించింది. ఈ నటి సినిమాల్లో తక్కువగా కనిపిస్తు న్నప్పటికీ.. నిత్యం సోషల్ మీడియా మాత్రం యాక్టీవ్‌గా ఉంటుంది. ఈ బ్యూటీ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. కుర్ర లుక్‌ను తలపించేలా అదిరిపోయే ఫొటో షూట్ చేసింది. ఈ పిక్స్ వీక్షించిన నెటిజన్లు కుర్ర హీరోయిన్లకు గట్టి పోటీ ఇచ్చేందుకు రంగంలోకి దిగనుందా? చెమటలు పుట్టిస్తుందిగా అంటూ కామెంట్ల మోత మోగిస్తున్నారు.

## కూలీ'లో సౌబిన్ పాత్రను వదులుకున్న టాలీవుడ్ విలన్



సూపర్ స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ గా నటించిన సినిమా కూలీ. ఈ సినిమా మొన్న ఆగస్టు 14వ తేదీన రిలీజ్ అయి.. అద్భుతమైన కలెక్షన్స్ తో దుమ్ము లేపుతోంది. పాన్ ఇండియా స్టార్ నటులం దరూ.. ఇందులో కనిపించి మెప్పించారు. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా చేయగా... నాగార్జున, అమీర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ అలాగే పూజా హెగ్డే నటించి... ఫుల్ మీల్స్ అందించారు. ఈ సినిమా మూడు రోజుల్లోనే 335 కోట్లు వసూలు చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో 1000 కోట్లు కూడా వసూలు చేసే ఛాన్సులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అయితే ఈ సినిమాలో సౌబిన్ షాహిర్ పాత్ర చాలా కీలకమన్న సంగతి తెలిసిందే. కథ ఇతని చుట్టే నడుస్తుంది. రజినీకాంత్ ను కూడా ఒకానొక సమయంలో డామినేట్ చేశాడు సౌబిన్ షాహిర్. అయితే అలాంటి సౌబిన్ షాహిర్ పాత్రను టాలీవుడ్ విలన్ మిస్ చేసుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మొదట కూలీ దర్శకుడు లోకేష్... ఈ దయాల్ పాత్ర కోసం పుష్ప విలన్ ఫహాద్ ఫాజిల్ ను అనుకున్నారట. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల అతడు తప్పుకున్నారని తెలుస్తోంది. దీంతో సౌబిన్ షాహిర్ కు ఈ పాత్ర వెళ్ళినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. ఈ సినిమా కోసం సౌబిన్ షాహిర్ కు కోటి రూపాయలు రెమ్యూనరేషన్ దక్కిందని సమాచారం.

**హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత**

## హీరోయిన్స్‌కు ఇవ్వరు..

**అనుపమ సెన్సేషనల్ కామెంట్స్**



టాలీవుడ్ యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ 'పరదా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 22న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో అనుపమ ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీ అయిపోయింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సెన్సేషనల్ కామెంట్స్ చేసింది. "సినీ ఇండస్ట్రీలో హీరోయిన్స్‌గా కొనసాగడం అంత సులభం కాదు. చిన్న చిన్న విషయాలకే అటిట్యూడ్ చూపిస్తున్నారని అంటారు. మేము ఎంత తొందరగా సెట్‌కి వెళ్లినా లేట్‌గా పని మొదలుపెడతారు. అదే హీరోలు లేట్‌గా వచ్చినా అది తప్పు కాదు. కానీ నేను ప్రశ్నిస్తే పొగరు అంటారు. అలా అనడంతో గతంలో చాలా బాధపడ్డాను. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను. అదే విషయాన్ని దర్శకనిర్మాతలకు చెప్పినా సరైన సమాధానం చెప్పరు. గంటన్నరలోనే చాలా మాట్లాడుకోవచ్చు కానీ ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అదే విషయాన్ని హీరోయిన్స్ అడిగితే నా డబ్బులే కదా నీకెందుకు అంటారు. అదే హీరోలు ప్రశ్నిస్తే వారిని ఏమనరు. మహిళలతో కొందరు బయట ఎలా ప్రవర్తిస్తారో సినీ ఇండస్ట్రీలోనూ అలాగే చేస్తారు. ఏది చేసినా తప్పుగా చూస్తారు. ఇండస్ట్రీలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత హీరోయిన్స్‌కు ఇవ్వరు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 'అలా మారాలని ప్లాన్ చేసుకోకండి'..

**అంటూ హాట్ బ్యూటీ ఘాటు పోస్ట్**



హాట్ యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ బుల్లితెరపై యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి.. వెండితెరపై అవకాశాలు దక్కించుకుంటోంది. ఏకంగా అగ్ర హీరోల సరసన అవకాశాలు కొట్టేసి భారీ క్రేజ్ సొంతం చేసుకుంటోంది. సుకుమార్ దర్శకత్వం వహించిన పుష్ప రెండు భాగాల్లో కీలక పాత్రలో నటించి అనసూయ తన ప్రతిభ చాటింది. సునీల్‌కు భార్య పాత్రలో నటించి ప్రేక్షకుల్ని మెప్పించింది. గ్లోబల్ స్టార్ నటించిన రంగస్థలం సినిమాలో చరణ్‌కు అత్తగా నటించింది. ఈ మూవీతోనే అనసూయ గ్రాఫ్ ఒక్కసారిగా ఛేంజ్ అయ్యిందని చెప్పుకోవచ్చు. దీంతో హాట్ బ్యూటీగా వరుస అవకాశాలు లభించాయి. ప్రస్తుతం రంగమత్తకు అన్నీ కీలక రోల్లోనే అవకాశాలు వస్తున్నాయి. ఇకపోతే ఈ అమ్మడు తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఈమె వెకేషన్స్‌కు వెళ్లినా ఫొటోలు, వీడియోలు కానీ.. అభిమానులతో పంచుకుంటుంది. అప్పుడప్పుడు భర్త, పిల్లలతో సరదాగా గడుపుతోన్న పిక్స్ కూడా షేర్ చేస్తుంటుంది. ఒక సమయంలో హాట్ హాట్ ఫోజులతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటుంది. ఒక సమయంలో సంప్రదాయ బుక్ లో దర్శనమిచ్చి.. నెటిజన్ల చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తుంటుంది. తాజాగా అనసూయ 'మూడ్‌గా మారాలని ప్లాన్ చేసుకోకండి' అంటూ నడుము అందాలు ప్రదర్శిస్తూ కాస్త ఘాటు ఫొటోలు పంచుకుంది. రెడ్ కలర్ చీరలో అద్భుతమైన పిక్స్ పంచుకుంది. మత్తెక్కిస్తోన్న కాటుక కళ్లు, చిలిపి నవ్వులతో హాట్ బ్యూటీ కుర్రాళ్లకు హీట్ పుట్టిస్తోంది. ఈ పిక్స్ వీక్షించిన నెటిజన్లు.. "యువరాణి మీ కీర్తి ప్రపంచమంతటా వ్యాపించింది.



**జీవితంలో ముందుకు సాగాలంటే**

## అలా చేయాల్సిందే..

యంగ్ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ 'ఆర్ఎక్స్-100' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుం టుంది. ముఖ్యంగా 'మంగళవారం' మూవీతో మంచి విజయం తన ఖాతాలో వేసుకుంది. తర్వాత 'వెంకట లచ్చిమి' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటించి మరోపక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. లేటెస్ట్, బోల్డ్ ఫొటో షూట్లతో పాటు వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఫాలోవర్స్‌తో లచ్‌లో ఉంటుంది. ఈ బ్యూటీ ఎక్కువగా హాట్ ఫొటోలకు ఫోజులిచ్చి.. కుర్రాళ్లకు చెమటలు పట్టిస్తుంటుంది. ఈ అమ్మడు తక్కువగా సంప్రదాయ లుక్‌లో కనిపిస్తుంటుంది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. తనకు సంబంధించిన పలు ఫొటోలను పంచుకుని ఓ క్యాప్షన్ రాసుకొచ్చింది. "జీవితంలో ముందుకు సాగడం అంటే జరిగిన దానిని అంగీకరించడం.. మిమ్మల్ని మీరు క్షమించుకోవడం" అని జతచేసింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787